ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


శుక్రవారము, మార్చి 9, 2007

12 వ శా. స._ IX స. వాల్యూం -- III నంబరు --5

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 18

**FRIDAY, THE 9th MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- III No. - 5**

**18 - Phalgun, 1928 - S.E.**


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : పదిహేడవ రోజు )
శుక్రవారము, మార్చి **9, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. ప్రభుత్వ తీర్మానము

తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-1)

5. స్వల్పవ్యవధి ప్రశ్నలు

5. 74వ నియమము క్రింద ప్రభుత్వం దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము

" సుప్రీం కోర్టు మార్గదర్శక సూత్రాల ప్రకారం రాష్ట్రంలోని దేవస్థాన అర్చకులు, ఇతర సిబ్బంది సంక్షేమం కొరకు డబ్బును వెచ్చించకపోవడం గురించి"

6. 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

1. అభ్యర్థన నెం. **XXXIII (33)-** పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల
2. అభ్యర్థన నెం. **XXXIV (34)-** చిన్నతరహా నీటిపారుదల
3. అభ్యర్థన నెం. **XXXV (35) -** ఇంధనం
4. అభ్యర్థన నెం.**XI(11)-** రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు

(ప్రతిపాదించబడినవి)

7. జీరో అవర్

8. అనధికార తీర్మానములు

1. శ్రీ సున్నం రాజయ్య

" రాష్ట్రంలోని కొంత ప్రాంతాలలోను, మైదాన ప్రాంతాలలోను నివసిస్తున్న గిరిజనుల ఏకీకృత అభివృద్ధికి స్వయంప్రతిపత్తి కలిగిన గిరిజనాభివృద్ధి మండలులను ఏర్పాటు చేసి, గిరిజన ఉప-ప్రణాళిక నిధులను ఇతర ప్రయోజనాలకు మళ్లించకుండా వాటిని సమర్థవంతంగా వినియోగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

2. శ్రీ చాడా వెంకటరెడ్డిః

"తెల్ల రేషన్ కార్డుల జారీకి వార్షిక ఆదాయ పరిమితిని ముప్పై ఆరు వేల రూపాయలకు పెంచాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. "

3. శ్రీ నోముల నర్సింహయ్యః

"ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న సరళీకృత విధానాల వల్ల దారుణంగా దెబ్బతింటూ, ఆకలి చావులను ఎదుర్కొంటున్న రాష్ట్రంలోని గ్రామీణ చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు వారికోసం రూపొందించిన పథకాలను సమర్థవరంతంగా అమలు చేసేందుకు తగినన్ని నిధులను కేటాయించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది. "

4. శ్రీ జి. కిషన్ రెడ్డిః

"సమాజంలోని అణగారిన వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకూ, పరిపాలనాపరమైన, వ్యవస్థాపరమైన సౌలభ్యానికి చిన్న రాష్ట్రాలే తగినవన్న ఆదర్శం పట్ల దృడ నిబద్ధతతో తెలంగాణా ప్రాంతపు వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్న కృతనిశ్చయంతో తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలుగా విభజించేందుకు రాజ్యాంగపరంగా అన్ని చర్యలనూ చేపట్టాలని భారత ప్రభుత్వానికి సిఫారసు చేస్తు ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానిస్తున్నది. "

5. డా.జి.విజయరామారావుః

" రాష్ట్రంలోని ముస్లింల సామాజిక, సాంస్కృతిక, విద్యా, ఆర్థిక హోదాను మెరుగుపరిచేందుకు జస్టిస్ రాజేంద్రకుమార్ సచార్ కమిటీ నివేదికను అమలు పరచమని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తు న్నది.

(ప్రతిపాదించబడినవి)

9. **2007-2008** సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై – చర్చ (కొనసాగింపు)

10. **2007-2008** సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

1. అభ్యర్థన నెం. **XXIV (24)-** అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
2. అభ్యర్థన నెం. **XVIII (18)-** గృహ నిర్మాణం
3. అభ్యర్థన నెం. **XXV (25) -** మహిళ, శిశు, వికలాంగుల సంకేషమం
4. అభ్యర్థన నెం. **XXI (21) -** సాంఘిక సంక్షేమం
5. అభ్యర్థన నెం. **XXII (22) -** గిరిజన సంక్షేమం
6. అభ్యర్థన నెం. **XXIII (23)-** వెనుకబడిన తరగతుల సంక్షేమం

(ఆమోదించబడినవి)

* * * *

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

Mr. SPEAKER : Let me first read out the notices given for various Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Sri Kala Venkata Rao Garu and others regarding the " Alleged forcible Acquisition of Government and Private lands in Hyderabad, Ranga Reddy, West Godavari and Kadapa Districts.

2) An Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the " Alleged decision of the Government to discontinue Paddy Cultivation in Telangana and construction of water tubes under Lift Irrigation Projects."

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and other regarding the " Exploitation of Turmeric Farmers and need to fix up remunerative price for Turmeric."

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the " Need to release funds to Markfed immediately for the purchase of Agricultural Produce."

5) An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu and others regarding the " Non-reopening of Toddy Shops in Hyderabad City and the problems of Toddy Tappers in the State.

6) An Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the "Need to organize Rajiv Nagara Bata and Rajiv Palle Bata in Metpalli Constituency."

All the Adjournment Motions have been disallowed.

( గౌ. ప్రతిపక్ష సభ్యులు తెలుగు దేశం, సి.పి.ఐ , టి.ఆర్.ఎస్, బి.జె.పి సభ్యులు నిలబడి

"ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, బంధువుల భూ కబ్జాలపై న్యాయ విచారణ జరగాలి."

"వై.ఎస్. ఆటవిక రాజ్యమా? "

"వై.ఎస్. ప్రైవేటు సైన్యమా? "

"వరి మీకు ఉరి మాకా ? తెలంగాణాపై ఎన్నాళ్లీ వివక్ష ? "

అనే ప్ల కార్డులను ప్రదర్శించారు)

MR. SPEAKER : You kindly give me notice under a different rule. Then it will certainly be taken up.

( అంతరాయం )

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, రైతులకు సంబంధించిన విషయం . మద్దతు ధరకు సంబంధించిన విషయం . వారికి చాలా అన్యాయం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్ : స్టేట్‌మెంట్ రూపంలో అందించడం జరిగింది. I have already disallowed the Adjournment motion. డిఫెరెంట్ రూల్ క్రింద నోటీసు ఇవ్వండి. కళా వెంకట రావు గిరూ మీరు ఇచ్చిన అడ్జర్నుమెంటు మోషన్ డిసలవ్ చేయడం జరిగింది. జరిగింది. అండర్ డిఫెరెంట్ ఫార్మ్ మీరు నోటీసు ఇవ్వండి. Kindly avail different opinions. కిషన్ రెడ్డి గారూ మీరు ఇచ్చిన అడ్జర్నుమెంటు మోషన్ డిసలవ్ చేయడం జరిగింది. రిప్లై మాత్రమే ఉంది. మీకు మాట్లాడేందుకు అవకాశం ఉంది. మాట్లాడవచ్చు. కళా వెంకట రావు గారూ మీకు నేను మళ్లీ చెబుతున్నాను. అడ్జర్నుమెంటు మోషన్ డిసలవ్ చేయడం జరిగింది. మీరు చెప్పదలచుకున్నది నాతో చెప్పండి. Meet me in my Chamber. మీతో మాట్లాడి ఏ రూల్‌పై చేయాలో చెబుతాను. Then you can give the notice. నోటీసు ఇవ్వండి. తర్వాత చూస్తాము.

(అంతరాయం )

విజయ రామారావు గారూ మీరు ఇచ్చిన అడ్జర్నుమెంటు మోషన్ డిజెలవ్ చేయడం జరిగింది.

డా. జి. విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో వరి పంట , బిందు సేద్యం గురించి . జి.వో. 34 ద్వారా తుంపర సేద్యం, కాల్వల కింద సేద్యం .....

మిస్టర్ స్పీకర్ : You give me notice under a different rule. నోటీసు ఇవ్వండి. నేను చూస్తాను. I will find a way out. But this is Question Hour. Kindly co-opeate.

(అంతరాయం )

మనకు ఎజెండా ఉంది. మీరు ఇచ్చిన అడ్జర్నుమెంటు మోషన్ డిసలవ్ చేయడం జరిగింది. మీరు చెప్పదలచుకున్నది నా వద్దకు వచ్చి చెబితే , ఆ విషయంలో మీరు ఏ విధంగా చేయాలో నేను చెప్పడం జరుగుతుంది. ఆ విధంగా మీరు రండి. Kala Ventaka Rao garu and Vijajaya Rama Rao garu, both of you kindly meet me in my Chamber. We can sort out these things.

(అంతరాయం )

హౌస్‌కు కొన్ని రూల్స్ రెగ్యులేషన్సు, సంప్రదాయాలూ ఉన్నాయి. ఏ చర్చ అయినా ఒక పద్ధతిలో జరుగుతుంది.

(అంతరాయం )

ఉ.8.40

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): రైతులను బెదిరిస్తున్నారు. రైతుల పొలాలు ఆక్రమించుకుంటున్నారు. శాసనసభద్వారా రాజ్యాంగాన్ని కాపాడాలి. రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ఈ సభపైన ఉన్నది. రాజ్యాంగం మనకు ఆస్తి హక్కు కల్పించింది. ప్రభుత్వంలోని పెద్దలు రైతుల ఆస్తులపై దురాక్రమణ జరుపుతుంటే ఈ సభ చూస్తూ కూర్చోవాలా?

MR. SPEAKER: I am again appealing to you. Kindly meet me in my Chamber. We can discuss other options. I will certainly find a way out. Under Rule-304 we can take it up at the earliest possible time.

శ్రీ డి. నరేంద్రకుమార్: రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడాలి సర్. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను పెద్దలు హరిస్తున్నారు.

(అంతరాయం)

MR. SPEAKER: Venkata Rao Garu, again I am appealing to you. Yesterday also I told you. Now, I am repeating that appeal again. You kindly give notice under different form. I will certainly take it up for discussion.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం 'అవునండీ'..................(అంతరాయం)

MR. SPEAKER: This will not help to run the House. First hour is the Question Hour. Adjournment Motions have been disallowed. You avail other opportunities.

("సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలి" అని ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యులు నినదించారు)

MR. SPEAKER: We can take it up under Short Discussion or under Statement or in some other form. You kindly avail that opportunity.

("రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడండి"అని ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యులు నినదించారు)

I am not stopping you from discussing the subject. But avail other opportunities. Let the Question Hour be completed. We have got the agenda now. We have our own rules and regulations. Kindly avail other opportunities.

(Interruptions continued)

What more do you expect me to do. Now, the House is adjourned for 15 minutes.

**(Then the House adjourned at 8.44 AM for 15 minutes)**

**(స్వల్ప విరామానంతరం ఉదయం 8.56గంటలకు సభ తిరిగి సమావేశమయ్యింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

**( ఈ దశలో "సామాన్య ప్రజల ఆస్తులను కాపాడండి సార్" అంటూతెలుగుదేశం గౌరవ సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిలబడి కోరసాగారు)**

( అంతరాయం......)

మిస్టర్ స్పీకర్ః నౌ ఉయ్ విల్ గో టు క్వశ్చనవర్........ క్వశ్చన్ నెంబర్ 7013 మినిస్టర్ ఫార్ స్కూల్ ఎడ్యుకేషన్......

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు సమాధానం 'అవునండీ'..................

**(తెలుగుదేశం సభ్యులు చర్చకు అనుమతించాలని పట్టుపట్టసాగారు.....)**

మిస్టర్ స్పీకర్ః ఉయ్ విల్ కంప్లీట్ ది క్వశ్చనవర్. After the Question Hour, we will take up the discussion. నేను నిన్న చెప్పాను...... ఈరోజూ చెబుతున్నాను. మీరు నోటీస్ ఇవ్వండి. I will certainly allow it. ఎప్పుడు, ఏ రోజు వస్తుందనేది మీతో చర్చించిన తరువాత ఫైనలైజ్ చేద్దాం. Kindly co-operate with the Chair.

(అంతరాయం)

**( తెలుగుదేశం గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి "ప్రైవేట్ సైన్యం బారి నుండి సామాన్య ప్రజల ఆస్తులను కాపాడాలి"....... "ప్రైవేట్ సైన్యం బారి నుండి సామాన్య ప్రజల ఆస్తులను కాపాడాలి"....... అంటూ నినాదాలు చేయసాగారు)**

MR. SPEAKER : I have already appealed to you. First hour is the Question Hour. If you want to discuss the subject, kindly come in other form. I will certainly find a way out. We have certain rules and regulations. We have to necessarily follow them. Under Short Discussion, under Statement or in some form or the other, the subject raised by you will be taken up. You kindly avail such facilities. I am not stopping you from discussing the subject. But we have an agenda before us. We have to complete it first.

(Repeated Interruptions)

I am once again appealing to you. Kindly give notice under different rule. I will certainly allow it. Tell me what more do you want?

(Interruptions continued)

If this is the case, I have no other option left with, except to name you. Kindly resume your seats and allow the Question Hour to be completed.

(Interruptions)

Once again, I am appealing to you. This will not serve any purpose. Meet me in my chamber. I will find a way out. You can give notice under different rule. We can certainly take it up.

## ప్రభుత్వ తీర్మానము

### తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ కె.రోశయ్యః సార్, చాలా ఆవేదనతో ఈ రోజు కూడా మరల తీర్మానాన్ని ప్రతిపాదించవలసివచ్చింది. Sir, with your permision, I beg to move :

" That under Sub-Rule 2 of Rule-300 of Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly, the following Member as named by the Speaker be suspended from the Service of House for One Day."

Sri P.Ranganayakulu
Sri D.Narendra Kumar
Sri K. Sri Venkateswara Rao
Sri G.Sayanna
Smt. A.Uma Madhava Reddy
Sri K.Kala Venkatarao
Sri V.Narender Reddy
Sri Ch.Ayyanna Patrudu
Sri D.Ramesh
Smt. P.Aruna
Smt. P.Suneethamma

**(స్పీకర్ పోడియం వద్దనున్న తెలుగుదేశం గౌరవ సభ్యులు "ప్రైవేట్ సైన్యం బారి నుండి సామాన్య ప్రజల ఆస్తులను కాపాడాలి"....... అంటూ నినాదాలు కొనసాటిస్తూనే ఉన్నారు)**

MR. SPEAKER : Motion moved.

Now, the question is :

" That the following Members named by the Chair be suspended from the Service of the House for One day."

Sri P.Ranganayakulu
Sri D.Narendra Kumar
Sri K. Sri Venkateswara Rao
Sri G.Sayanna
Smt. A.Uma Madhava Reddy
Sri K.Kala Venkatarao
Sri V.Narender Reddy
Sri Ch.Ayyanna Patrudu
Sri D.Ramesh
Smt. P.Aruna
Smt. P.Suneethamma

**(స్పీకర్ పోడియం వద్దనున్న తెలుగుదేశంగౌ. సభ్యులు "ప్రైవేట్ సైన్యం బారి నుండి సామాన్య ప్రజల ఆస్తులను కాపాడాలి"....... అంటూ తమ నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు)**

MR. SPKEAR : I request the suspended Members to kindly leave the House.

(For some time, the suspended Members were persistent with their stand of not leaving the House. Later, they left the House, assisted by Marshals)

ఉ. 9.00

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జవహర్ బాల భవన్ల నిర్వహణ

ప్రశ్న నెం .131 (7013)

సర్వశ్రీ/శ్రీమతి కె.విష్ణువర్ధన్ రెడ్డి (అల్లూరు), ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), ఆదాల ప్రభాకర్ రెడ్డి (సర్వేపల్లి), మాగుంట పార్వతమ్మ (కావలి), ఎమ్. చంద్రశేఖర్ రెడ్డి(ఉదయగిరి), ఎన్. సుబ్రహ్మణ్యం(సూళ్లూరుపేట), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. రాష్ట్రంలోని జవహర్ బాలభవన్ల నిర్వహణ సక్రమంగా లేని విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ. అయితే నెల్లూరు జిల్లాలోని బాలభవన్ల పనితీరును మెరుగుపరిచేందుకు తీసుకున్న చర్యలేమిటి?

**పాఠశాల విద్యాశాఖామాత్యులు(శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి)ః**

అ. అవునండీ.

ఆ. నెల్లూరు జిల్లాలో ఒకే ఒక బాలభవన్ ఉంది. వాస్తవానికి, నెల్లూరులో బాల కేంద్రాన్ని 1986 మార్చిలో స్థాపించడమయింది. దరిమిలా, దానిని 17.12.2004వ తేదిన బాలభవన్‌గా అప్‌గ్రేడ్ చేయడమయింది. నెల్లూరు బాలభవన్‌లో 470 మంది పిల్లలతో పూర్తి కాలిక సంస్థగా పనిచేస్తున్నది. వివిధ సాంస్కృతిక కార్యక్రలాపాలను పిల్లలకు తెలియచెప్పడంలో ఇది సమర్థవంతంగా పని చేస్తున్నది. నెల్లూరు జిల్లాలోనే గాక, ఇతర జిల్లాలలో కూడా బాలభవన్ల నిర్వహణ మెరుగుపరిచేందుకుగాను, ప్రస్తుత బాలభవన్లను సర్వశిక్ష అభయాన్‌తో టై అప్ చేసుకునే విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. రాష్ట్రంలో మొత్తం ఎన్ని బాలభవన్‌లు ఉన్నాయి? అవి కూడా నెల్లూరులో ఉన్న బాలభవన్‌ల మాదిరిగానే పని చేస్తున్నాయా? నెల్లూరు బాలభవన్‌లో ఇన్‌స్ట్రక్టర్స్, ఉపాధ్యాయులు ఎంతమంది పని చేస్తున్నారు? వారి యొక్క జీతభత్యాలు ఎంత? బాలభవన్ పనిచేసే వేళల్లో ఏమైనా మార్పు ఉందా?

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః రాష్ట్రంలో మొత్తం 15 బాలభవన్‌లు ఉన్నాయి. 31 బాల కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో సౌకర్యాలు తక్కువగా ఉన్నాయి వాస్తవమే. గత ఏడాది కంటే బడ్జెట్‌లో సుమారు కోటి రూపాయలు అదనంగా పెంచడం జరిగింది. ఈ మొత్తం సరిపోక సర్వశిక్ష అభయాన్ ద్వారా బాలభవన్‌లకు, బాల కేంద్రాలకు అదనంగా నిధులు మంజూరు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. బాలబాలికలలో అంతర్గతంగా దాగి ఉన్నసృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. నెల్లూరులోని

బాలభవన్‌లో 8 మంది పర్మినెంట్ సిబ్బంది పనిచేస్తున్నారు, 470 మంది బాలబాలికలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వారికి చిత్రలేఖనం, నృత్యం, సంగీతం, టైలరింగు, వాయిద్యం మొదలైన వాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పిల్లల వద్ద నుండి సంవత్సరానికి కేవలం రు.50 మాత్రమే ఫీజు వసూలు చేస్తున్నాము. నెల్లూరులో ప్రభుత్వ స్కేల్స్ ప్రకారం ప్రతి సంవత్సరం రు.3 లక్షలు జీతభత్యాల క్రింద చెల్లిస్తున్నాము.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం : నెల్లూరు జిల్లాలో 470 మంది విద్యార్థులున్నారని అన్నారు. వారిలో ఎస్‌సి, ఎస్‌టిలు ఎంతమంది ఉన్నారు? వాటిని జిల్లాలకే పరిమితం చేస్తారా? డివిజన్ స్థాయిలో కూడా వాటిని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా? బాలభవన్ విద్యార్థుల యొక్క యాక్టివిటీస్ సంక్షేమం గురించి జిల్లాస్థాయి అధికారులు ప్రతి నెలా రెవ్యూ చేయడం ఉంటుందా?

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: నేను అక్కడ చూసిన విషయాలను, ఇక్కడ విన్న విషయాలను చూస్తే ఇది కలా, నిజమా? వైష్ణవ మాయా అనేది ఆలోచించాలి. విన్నది నిజమనుకుంటే అక్కడ చూసినది అంతా అబద్ధమా? .........

శ్రీ జి. కిషన్ రెడ్డి: ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అవును ఎందుకంటే మసిపూసి మారేడుకాయ చేయదు మా ప్రభుత్వం . ఉన్న వాస్తవాలను నిక్కచ్చిగా మాట్లాడుకుంటాము. సరైన సలహాలతో, సరైన సంప్రదింపులతో ఈ కార్యక్రమాలన్నింటిని జయప్రదం చేసుకుంటాము. నేను 29.12.2006 తేదీన స్కూలుకు సర్‌ప్రైజ్ విజిట్ చేశాను. అక్కడ ఒక్క పిల్లవాడు కూడా లేడు. రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, కమ్మ , ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాలకు చెందినవారు ఎవరూ లేరు. నిల్. రాష్ట్రంలో ఉండే బాల కళాకారులకు ఇచ్చే బాల రత్న అవార్డు రావాలంటే అది బాలభవన్ ద్వారా మాత్రమే రావాలి. ఒక పిల్లవాడికి బాలరత్న అవార్డు వచ్చింది. ఆ పిల్లవాడు బాలభవన్‌లో రిజిస్టర్ చేసుకున్నాడు. విద్యుత్ కూడా లేదు. 11 గంటల నుండి 6 గంటల వరకు పిల్లలు స్కూలులో చదువుకునే సమయం . ఇన్‌స్ట్రక్టర్సు ఆ సమయంలో ఎలా పనిచేస్తున్నారు? వాయిలిన్ వాయించడానికి వీలు లేని పరిస్థితి. అక్కడున్న కుట్టు మిషన్సు తుప్పు పట్టి ఉన్నాయి.
ఉ. 910

మరలా సర్వశిక్షా అభియాన్ ద్వారా ఎప్పటినుండి వీటన్నింటిని కొనుగోలు చేసి అక్కడి విద్యార్థులను ఆకర్షిస్తారు? అది పిల్లలకు శిక్షణ యిచ్చే కేంద్రం . ఆ కేంద్రంలో పిల్లలు చదువుకునే సమయంలో సంగీత పాఠాలను కూడా నిర్వహించడం వీలు కాదు. సాయంకాలం 4 గంటల నుండి 6 గంటల దాకానో, లేదా 9 గంటల దాకానో సంగీతం క్లాసుల నిర్వహణ పెట్టుకుంటే బాగుంటుంది. అంటే ఈవెనింగ్ టైమింగ్స్ వుండాలి. రాష్ట్రంలో బాలభవన్స్ వుండే స్కూల్స్‌కు పవర్ కనెక్షన్ యిప్పించండి. అలా యిస్తేనే ఇవన్నీ జరుగుతాయి. అక్కడ పని చేసే యిన్‌స్ట్రక్టర్స్, నెల్లూరులో పనిచేసే 8 మంది యిన్‌స్ట్రక్టర్స్, టీచర్స్ వేరే స్కూల్స్‌లో పనిచేస్తున్నారా, లేదా?

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, రాష్ట్రంలో బాలభవన్స్ నిర్వహణ సక్రమంగా లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని ప్రశ్న అడుగుతే ' ఔను ' అని వాస్తవం ఒప్పుకున్నాను. నేను సమాధానం చెప్పిన తరువాత సంతృప్తిపడకపోతే అప్పుడు అడగమనండి. బాలభవన్ అనేది రెగ్యులర్ స్కూల్ కాదు. మొట్టమొదట సభ్యులందరూ యిది అర్థం చేసుకోవాలి. పిల్లలకు వివిధ కళలలో నైపుణ్యం కల్పించడం కోసం అనుబంధంగా ఏర్పాటు చేసిన పాఠశాల యిది. దీనికి టైమింగ్స్ ఏమీ వుండవు. పిల్లల రేషియో బట్టి లేదా కులాల వారీగా చేర్చుకోవడం అనేది నిజం కాదు. కళలలో ప్రావీణ్యం కావాలనుకున్నవారు సభ్యత్వం తీసుకోవచ్చు. ఆ విధంగా నెల్లూరులోని బాలభవన్‌లో 450 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగింది. కేవలం రు.50 ఫీజ్, సంవత్సరానికి ఒక్క విద్యార్థికి. సెలవల్లో వచ్చేవారు, సాయంత్రం వచ్చేవారు, వారి వారి టైమింగ్స్ బట్టి వచ్చే వారు వుంటారు. అక్కడ యిన్‌స్ట్రక్టర్స్ వుంటారు. పిల్లలు ఏ టైమింగ్స్‌లో వచ్చినా వారికి వివిధ కళలలో ప్రావీణ్యం కల్పించే ప్రయత్నం వీరు చేస్తారు. మామూలు రోజుల్లో కేవలం, ఒకరు యిద్దరు వచ్చినా, సాధారణంగా సెలవుల్లో యివి ఎక్కువగా పనిచేస్తాయి. హైదరాబాదులోని బాలభవన్ కూడా వేసవి సెలవల్లో సక్రమంగా పనిచేస్తుంది. జిల్లాలవారీగా బాలభవన్‌లు, బాల కేంద్రాలు వున్నాయి. రాష్ట్రంలో మొత్తం 15 బాలభవన్స్ వుంటే 31 బాల కేంద్రాలు పనిచేస్తున్నాయి. యస్‌సి, యస్‌టి, బిసి, బ్రాహ్మిన్స్, రెడ్డీస్ అంటూ అక్కడ కులాలు చూడరు. కులమతాలకు అతీతంగా సభ్యత్వం కావలసిన వారిని తీసుకుంటారు. అట్లాగే ఉపాధ్యాయులు పనిచేయడం లేదు, లేరు అని అన్నారు. నెల్లూరులో ఎనిమిది మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. సిబ్బంది నియామకం మీద ఆంక్షలు వున్నాయనేది వారికి తెలుసు. రాష్ట్రంలో కొన్ని చోట్ల సిబ్బంది కొరత ఏర్పడిన మాట వాస్తవం . కానీ పిల్లలకు అసౌకర్యం వుండకూడదనే ఆలోచనతో పాఠశాల విద్యాశాఖ నుండి అర్హులైన వారిని డెప్యుటేషన్ మీద ఈ కేంద్రాలకు పంపించడం జరుగుతోంది. మీ అనుమతితో నెల్లూరులో వుండే సెంటర్ గురించి కొంచెం చెప్పాలి . నెల్లూరు జిల్లాలో మూడు బాలభవన్స్ పనిచేస్తున్నాయి. నెల్లూరు పట్టణంలోని తడికల బజారులో వున్న బాలభవన్ రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో వుంది. నెల్లూరు పట్టణంలోని టెక్కెమిట్ , శ్రీహరికోట లోని బాలభవన్స్ జాతీయ బాలభవన్, న్యూఢిల్లీ వారికి అనుబంధంగా పనిచేస్తున్నాయి. అవి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రావు. ప్రభుత్వేతర సంస్థలు ఈ రెండింటిని నిర్వహిస్తున్నాయి. జాతీయ బాలభవన్ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఈ రెండు పనిచేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీ, పర్యవేక్షణ వుండదు. తడికల బజారు లోని బాలభవన్ ఏర్పాటు కోసం నెల్లూరు మునిసిపాలిటీ వారు ఉచిత భవనం కేటాయించారు. 1986 నుండి యిదే భవనంలో బాల కేంద్రం పనిచేస్తోంది. ఆరోజు ప్రారంభించినప్పుడు పూర్తి స్థాయి బాలభవన్ ఏర్పాటు చేయలేదు. అప్పుడు తాత్కాలికంగా స్కూల్‌లో ఒక రూం యివ్వడం జరిగింది. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పిల్లలందరికీ హైదరాబాదు బాలభవన్‌లో వుండే సౌకర్యాలు జిల్లా బాలభవన్ కేంద్రాలలో కూడా కల్పించాలనే వుద్దేశంతో నెల్లూరు పట్టణంలో పూర్తి స్థాయి బాలభవన్ ఏర్పాటుచేయాలనే వుద్దేశంతో 2004 డిసెంబర్‌లో బాల కేంద్రాన్ని బాలభవన్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం వున్న మునిసిపల్ భవనం పూర్తి స్థాయి కార్యక్రమాల నిర్వహణకు అనువుగా లేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అంతే కాకుండా ఇప్పుడున్న బాలభవన్ ప్రదేశం రద్దీగా వున్న దృష్ట్యా, స్థలం తగినంతగా లేనందున ఇతర ప్రాంతానికి మార్చి పూర్తి వసతులు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సందర్భంగా బాలభవన్ కోసం విశాలమైన స్థలం కేటాయించవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను నేను చాలా కాలం క్రితం కోరడం జరిగింది. ఆమేరకు జిల్లా కలెక్టర్ స్థల సేకరణ విషయం పరిశీలిస్తున్నారు. కలెక్టర్ స్థలం మంజూరు చేసిన తరువాత అన్ని సౌకర్యాలతో బాలభవన్ నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం

బాలభవన్ వున్న భవనం సరిగా లేని మాట వాస్తవం అని ముందే ఒప్పుకున్నాను. గత దశాబ్ద కాలంలో భవన నిర్మాణం కోసం నిధులు తగినంతగా కేటాయించలేదు. 2005-06లో కేవలం రు. 4500 మాత్రమే నిర్వహణకోసం కేటాయిస్తే అది నామమాత్రంగా వున్నందువల్ల ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 25 వేలు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం బాలభవన్‌లో నేను చెప్పినట్లు ఎనిమిది మంది పనిచేస్తున్నారు. 470 మందిని ఎన్‌రోల్ చేసుకున్నారు. గౌరవశాసనసభ్యులు చిత్రలేఖనం, నృత్యానికి సంబంధించిన పరికరాలు, వాద్య పరికరాలు పనిచేయడం లేదని మా దృష్టికి తీసుకువచ్చారు. అధ్యక్షా, తప్పకుండా పరిశీలిస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ బాల కేంద్రంలో శిక్షణ పొందిన శశాంక్ అనే విద్యార్థికి ' బాల రత్న ' అవార్డ్‌ను ప్రదానం చేసి గౌరవసభ్యులే సన్మానం కూడా చేశారు. నెల్లూరు పట్టణంలో వున్న బాలభవన్ కానీయండి, రాష్ట్రంలో వుండేటటువంటి బాలభవన్ కేంద్రాలు కానీయండి , వీటన్నింటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, బాల బాలికలకు అనుకూలంగా , సక్రమంగా తీర్చిదిద్దే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని తమ ద్వారా గౌరవసభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నెం . 132 (7543) ని సభ్యుని అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను

## కర్నూలులో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు

ప్రశ్న నం . 133 (7592) శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి,
ఎమ్.ఎల్.ఏ.

గౌరవనీయులైన ఆర్థిక, చిన్నమొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కర్నూలు లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితోపాటు కర్నూలు జిల్లాలో 100 పడకలకు పైగా సామర్థ్యం కలిగి వున్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల వివరాలు ఏమిటి?

ఆ) ఆ ప్రభుత్వ ఆసుపత్రులు, వాటి పరిసర ప్రాంతాలలోని 100 కి పైగా గ్రామాలకు వైద్య సేవలు కల్పిస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ) దీర్ఘకాలం నుండి ఆ ఆసుపత్రులలోని వివిధ శాఖలలో డాక్టర్ల కొరత వున్న విషయం వాస్తవమేనా?

ఈ) ఆ ఆసుపత్రులలో తగినంతగా మందులు, అవసరమైన పరికరాలు లభ్యంగా లేని విషయం కూడా వాస్తమేనా?

ఉ) ప్రాధాన్యత ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించడానిక్తి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలు ఏమిటి?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య):** అధ్యక్షా,

అ) ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ క్రింద కర్నూలు జిల్లాలోని జిల్లా ఆసుపత్రి, నంద్యాల ఒక్కటి మాత్రమే 100 పడకలకు పైగా సామర్థ్యం కలిగి వుంది.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ, వివిధ శాఖలలో డాక్టర్ల కొరత వుంది.

ఈ) లేదండీ

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మొదటి ప్రశ్న ' కర్నూలు జిల్లాలో 100 పడకలకు మించిన హాస్పిటల్ వున్నదా' అని అడుగుతే ఒకటి వున్నది అని చెప్పారు. ఇట్ ఈజ్ ఓకె. తరువాత, రెండవ ప్రశ్నకు అనేక వందల గ్రామాల నుండి పేషెంట్స్ వస్తున్నట్లుగా యాక్సెప్ట్ చేశారు. మూడవ ప్రశ్నకు వైద్యుల కొరత వుందని చెప్పారు. 4వ ప్రశ్నకు ' లేదండీ' అని సమాధానం వచ్చింది. నాలుగవ ప్రశ్న వైద్య పరికరాలు, మందుల గురించి అడిగాను. 5వ ప్రశ్నకు గౌరవ మంత్రిగారు యిచ్చిన సమాధానంతో ఏకీభవించలేకపోతున్నాను. Does not arise అన్నారు. వైద్యుల కొరత వుంది అన్నారు. మరి does not arise అనేది దేనికి కన్క్టెడో అర్థం కావడం లేదు. స్పీకర్ గారిని నేను హంబుల్‌గా రిక్వెస్ట్ చేస్తున్నాను.రెండు హాస్పిటల్స్ గురించి మాట్లాడడానికి ఎటూ టైమ్ యివ్వరు. అందువల్ల నంద్యాల హాస్పిటల్‌ను వొదిలివేస్తాను. కర్నూలు జనరల్ హాస్పిటల్ ఆరు జిల్లాలకు రిఫరల్ హాస్పిటల్. రాయలసీమ లోని నాలుగు జిల్లాలు మరియు మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలకు యిది రిఫరల్ హాస్పిటల్. కర్నాటక లోని బళ్లారిని కూడా చెప్పుకోవచ్చు. ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నందున వారి దృష్టికి కూడా తీసుకువస్తున్నాను. ఇది ఎవరి తప్పు కాదు. గతంలో ఒక దశాబ్ద కాలం ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన వారు సేద్యపు నీటిరంగాన్ని, వైద్యరంగాన్ని వెంటిలేటర్స్ అమర్చే పరిస్థితి దాకా తీసుకుపోయారు. అందువల్ల ఎంత చేసినా కొంత టైమ్ తీసుకుంటుంది. సభ దృష్టికి తీసుకురావాలి కాబట్టి తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ.9.20

2006వ సంవత్సరములో వెయ్యి పడకలు కలిగిన కర్నూలు జనరల్ హాస్పిటల్, to say precisely, 990 బెడ్డెడ్ హాస్పిటల్ సార్ ఇది. ఇది 150 సంవత్సరముల చరిత్ర కలిగిన హాస్పిటల్. మొన్ననే భారత రాష్ట్రపతి కూడా వచ్చి వెళ్లారు. దీనిలో 2006వ సంవత్సరములో నాలుగు లక్షల ఇరవై అయిదు వేల అవుట్ పేషెంట్స్ రికార్డు అయింది. అదే విధంగా 2006వ సంవత్సరములో నలభై తొమ్మిది వేల ఇన్-పేషెంట్స్ అడ్మిట్ అయ్యారు. ఇటువంటి గణనీయమైన హాస్పిటల్‌లో ''Does not arise'' అని కొశ్చన్‌కి సంబంధించి అన్నారు. ఆయన చాలా చక్కని సమాధానం ఇచ్చే సమర్థుడైనటువంటి మంత్రిగారు. పైపెచ్చు ఆయన నాకు గురువు లాంటి వారు. కేవలం సమస్యను తమరి దృష్టికి తెస్తాను, వేరే ఏమీ మాట్లాడను. దయుంచి అవి నిజమని గౌరవ మంత్రిగారు భావిస్తే దానికి పరిష్కారం ఎప్పుడు? ఎందుకంటే ఈ సమస్యలు ఇప్పుడు కాదు, కొన్ని సంవత్సరాల నుండి వున్నాయి. మీకు డీడైల్డ్‌గా సమస్యలు మాత్రమే చెబుతాను. వేరే దానికి డీవియేట్ కాను.

ప్రొఫెసర్స్ పోస్టులు 64 శాంక్షన్ అయితే, అందులో 30 ఖాళీగా వున్నాయి. ఇది నిజమో, కాదో మినిష్టరు గారికి తెలిసే వుంటుంది. అట్లాగే డిప్యూటీ సివిల్ సర్జన్, i.e., అసోసియేట్ ప్రొఫెసర్స్ 44 శాంక్షన్ అయితే, ఇంచుమించుగా కొన్ని ఖాళీగా వున్నప్పటికీ కూడా అవి పెద్దగా కౌంట్ కావు. ఆ హాస్పిటల్‌లో 157 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు శాంక్షన్ అయితే, సంఖ్యకు 150 మంది వున్నారు. కాని ఆ 150 సంఖ్య మిస్‌మ్యాచ్ సార్ అది. పి.జి. డాక్టర్స్ పనిచేయవలసిన వార్డులో డిగ్రీ చేసిన డాక్టర్స్ వున్నారు. అందులో కూడా సగం మంది, అంటే 150లో సగం 75 మంది వున్నారు. ఇది కూడా సమస్య అని తమరి దృష్టికి తెస్తున్నాను.

MR. SPEAKER : Speed up. తొందర, తొందరగా అడగండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : సార్, స్టాఫ్ నర్సులకు సంబంధించి పదిహేను సంవత్సరాల నుండి ఈనాటి వరకు 200 మాత్రమే శాంక్షన్ అయినవి. పేషెంట్స్ సంఖ్య పదిహేను సంవత్సరాల క్రిందటికీ, ఇప్పటికీ చాలా పెరిగింది. ఇప్పటి వరకూ 4,26,000 మంది అవుట్ పేషెంట్స్ వుంటే, 49,000 మంది ఇన్-పేషెంట్స్ వున్నారని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. పదిహేను సంవత్సరాల క్రింద వున్న స్టాఫ్ నర్సులు ఇప్పటికీ కూడా కంటిన్యూ అవుతున్నారు. వార్డులు కూడా పెరిగాయి. నైట్ డ్యూటీలో కూడా ఒక్కొక్క స్టాఫ్ నర్సు మూడు వార్డులు చూస్తున్నారు. ఆ వార్డులు అట్లా వుంటే, జనరల్ మెడికల్ వార్డులలో కూడా డ్యూటీలు చేయాలి. తరువాత ఆర్థోకి వెళ్లిపోవాలి. తరువాత న్యూరో సర్జన్‌కు వెళ్లాలి. ఎక్కడ న్యూరో సర్జరీ, ఎక్కడి ఆర్థో, ఎక్కడి జనరల్ మెడికల్? ఇట్లా డ్యూటీలు చేస్తున్నారు. ఒక స్టాఫ్ నర్సు నైట్ డ్యూటీలో మూడు వార్డులు చేస్తున్నారు. ఇది కూడా సమస్య కాదా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే గతంలో ఈ డాక్టర్స్ కొరత ఎలా వుందంటే, గతంలో మెడికల్ వార్డులు నాలుగు వుంటే ఇప్పుడు ఆరు వార్డులు అయినాయి. అలాగే సర్జికల్ వార్డులు నాలుగు వుంటే, అవి ఇప్పుడు ఆరు అయినాయి. అలాగే పీడియాట్రిక్స్ రెండు వుంటే, ఇప్పుడవి మూడు అయ్యాయి. అట్లాగే అర్థోపెడిక్స్ రెండు వుంటే, ఇప్పుడవి మూడు అయ్యాయి. మరలా ఇప్పుడు కొత్తగా న్యూరాలజీ, ఎండ్రోక్రానాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ, ట్రామా కేస్ సెంటర్ వచ్చింది. అయినా అదే స్టాఫ్‌తో మెయింటెయిన్ చేస్తున్నారు. నేను అంటున్నది ఈ సమస్య ఈ గవర్నమెంటు తెచ్చింది అని కాదు. దశాబ్దాల తరబడి అది నడుస్తుంది. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు పరిష్కారానికి ఒక ఆద్యుడు. కాబట్టి ఏదైనా సరే, సేద్యపు రంగం, వైద్య రంగం మెయిన్ సార్. మనుషులకు ఆరోగ్యం బాగాలేకపోతే ఎన్ని పంటలు పండినా తినేది ఎవరు సార్ ఇంకా? అందువలన నేను అడిగేది ఈ రిపోర్టు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆ యొక్క కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో ....

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారు ఇప్పుడు చెబుతారు.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : సార్ అయిపోయింది, రెండు నిమిషాలు. మరలా క్వొశ్చన్ అడగను. మినిస్టరు గారు సమాధానం ఇచ్చిన తరువాత ఏదైనా వుంటే మిమ్ములను రిక్వెస్ట్ చేస్తాను. క్వొశ్చన్ కూడా అడిగేది వుండదు సార్.

కర్నూలు జనరల్ హాస్పిటల్‌ను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా టీం విజిట్ చేసింది. మెడికల్ కాలేజీని కూడా విజిట్ చేశారు. వాళ్లు విజిట్ చేసినప్పుడు, రిపోర్టు ఏమిచ్చారంటే ఇక్కడ డాక్టర్స్‌కు తీవ్రమైన కొరత వుందని రిపోర్టు ఇచ్చారు. రెండవ రిపోర్టులో పేషెంట్స్‌కు అకామిడేషన్ చాలక ఇబ్బందులకు గురవుతున్నారని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రిపోర్టు ఇచ్చింది. వాళ్లు హాస్పిటల్‌ను విజిట్ చేసినప్పుడు పీడియాట్రిక్‌కు సంబంధించి మూడు వార్డులు వుంటే అందులో 90 బెడ్‌లు వుండి, పేషెంట్స్ 150 మంది వున్నారు. అలాగే అర్థోపెడిక్‌లో మూడు వార్డులు వుండి, 90 బెడ్స్ వుంటే అక్కడ పేషెంట్స్ 120 మంది వున్నారు. ఇది డబుల్ స్ట్రెంత్. అలాగే న్యూరోసర్జరీ వార్డు సార్, ఇది ఎగ్జాంపుల్ మాత్రమే కాని ఇంక ఏమీ లేదు. అలాగే న్యూరో సర్జరీ వార్డు ఒక యూనిట్ వుంటే, అందులో 30 బెడ్స్ వుంటే, 90 మంది పేషెంట్స్ వున్నారు. అంటే త్రిబుల్ స్ట్రెంత్. ఈ విధంగా ఇది సమస్యే కదా. ఇవన్నీ నేను చెప్పేవి కాదు. కొంచెం దయవుంచండి. ఈ 150

సంవత్సరాలలో అక్కడ మెటర్నిటీ అండ్ ఛైల్డ్ కేర్ సెంటర్ అనేవి ఇంతవరకూ ఏవీ లేవు. ఆ హాస్పిటల్‌లో జరిగిన డెత్స్‌లలో, పేషెంట్స్ చనిపోయిన వాళ్లలో 1/3 వంతు మంది చిల్డ్రన్స్ వున్నారు. నేను అనేది ఏమిటంటే మీరు ఒకసారి దయార్ద్ర హృదయంతో ఆలోచన చేయండి. ఒక చిన్న పిల్లవాడిని మనం బ్రతికించగలిగితే 70 సంవత్సరాల జీవితం వాళ్లకు ఇచ్చిన వాళ్లమవుతాం.

MR. SPEAKER ; Please complete. That is enough now. మైక్రో వివరణ ప్రతి దానికీ అంటే ఎట్లా? మినిష్టరు గారు చెప్పారు. That is enough now. Now, Minister for Health.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, చల్లా రామకృష్ణా రెడ్డి గారు చాలా డీటైల్డ్‌గా, ఆయన రీసెర్చ్ చేసి రోశయ్య గారిని క్వొశ్చన్‌లు అడిగారు. కాని రోశయ్య గారు సమాధానం చెప్పి పీక్కుందామంటే కూడా వారి నెత్తి మీద జుట్టు లేదు. ఇప్పుడు రోశయ్య గారు ఏమి చేస్తారో చూడాలి సార్.

MR. SPEAKER: That is because of his age and not because of any illness.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు రామకృష్ణా రెడ్డి గారు చాలా డీప్‌గా స్టడీ చేసి, కేవలం కర్నూలు పట్టణమే కాకుండా పరిసర జిల్లాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, బాగా డీప్‌గా పరిశీలన చేసి చాలా ప్రశ్నలు వేశారు. ప్రశ్నలోనే కొన్ని సలహాలు కూడా వున్నాయి. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

( అంతరాయం )

వారు మాట్లాడిన తరువాత రిప్లయ్ రెండు నిమిషాల్లో అంటే ఎలా? సార్, యాక్చువల్లీ ప్రొఫెసర్స్ కొరత తీర్చడం కోసం ఇటీవల ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తాను. For vacancies existing in Super Speciality Departments, even though Notification was issued for 178 posts of Assistant Professors all over the State, only 28 candidates have joined. అధ్యక్షా, 178 పోస్టులకు మేము అడ్వర్టయిజ్ చేసి, అభ్యర్థులను ఆహ్వానిస్తే కేవలం 28 మంది మాత్రమే జాయిన్ అయ్యారు. ఆ పరిస్థితిని మార్చడం కోసం ఏమి చేయాలి? దానికని ఆలోచించి గవర్నమెంట్ ఇటీవల ప్రతిపక్ష పార్టీల వారిని కూడా సంప్రదించిన తరువాత ముఖ్యమంత్రి గారు అనేకసార్లు అధికారులతో మాట్లాడి, కొన్ని విధానపరమైన నిర్ణయాలు, ఏ రాష్ట్రములో కూడా మొదలు పెట్టని రీతిలో ఈ రంగాన్ని క్షాళన చేయాలనే ఉద్దేశ్యముతో కొన్ని చర్యలు తీసుకున్నాము.

ఉ.9.30

అధ్యక్షా, యు.జి.సి. స్కేల్స్ ఇవ్వక ముందు పరిస్థితి ఏమిటంటే మన గవర్నమెంట్ సర్వీసులో వున్నటువంటి వారు చాలామంది రిజైన్ చేసి ప్రయివేటు హాస్పిటల్స్‌కు వెళుతున్నారు. యుజిసి., స్కేల్స్ ఇవ్వడం ప్రారంభించిన తరువాత ట్రెండ్ కొంచెం రివర్స్ అయింది. ప్రయివేటు మేనేజ్‌మెంట్ నిర్వహిస్తున్నటువంటి ఒక మెడికల్ కాలేజీ హెడ్ మాకు ఏమి చెప్పాడంటే ఇదివరలో మాకు మీ దగ్గర నుండి ఆరుగురు వచ్చారు. ఆరుగురిలో యుజిసి., స్కేల్స్ కొత్తగా పెట్టినందు వలన ఆరుగురిలో మరలా నలుగురు మీ దగ్గరకు వచ్చారు. మనం ప్రయత్నం చేయడంతో యుజిసి., స్కేల్స్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా సాలీనా అదనపు భారం 24 కోట్ల రూపాయలు అయినా కూడా, వీళ్ల కావాలి, లేకపోతే స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్

ఇవ్వలేకపోతున్నామనే భావనతోనే, కర్నూలు ఒక్కటే కాదు, హాస్పిటల్స్ ఎన్నయితే వున్నాయో, మెడికల్ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు వాటన్నింటిలో పొజిషన్‌ను ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రెండవది Government have issued orders to recruit retired Professors. సార్, 58 సంవత్సరములు రాగానే ప్రొఫెసర్ రిటైర్ అవుతాడు. కాని యంసిఐ., రూల్స్ ప్రకారంగా 65 సంవత్సరముల వరకూ అతని సర్వీసు తీసుకోడానికి అవకాశం వుంది. కనుక ఆ నిబంధనలను దృష్టిలో పెట్టుకొని రిటైర్ అయినటువంటి ఇండివిడ్యువల్స్‌తో మనం నెగోషియేట్ చేసి, ఆ స్పెషాలిటీలో వారి అవసరం వుందని భావిస్తే వారికి నచ్చచెప్పి, మీ పేషెంట్స్‌ను మీరు తీసుకోండి, అదనంగా నెలకు నలభై వేల రూపాయలు ఇస్తాము, కొంతకాలం పనిచేసి యంగ్‌స్టర్స్‌ను రిక్రూట్ చేసుకుంటున్నాము, వారికి పీజీ.,లో అడ్మిషన్ పెంచాము, వారు వచ్చేదాకా వుండండని చెప్పి కేస్ బై కేస్ ప్రయత్నం చేస్తున్నాము. రెండవది మామూలుగా ఇన్-సర్వీసుకు ఇదివరకు ముప్పయి శాతం వుండేది. మనకు ఓవర్‌నైట్‌లో ప్రొఫెసర్స్ దొరకడం లేదు. అసోసియేట్ ప్రొఫెసర్స్ దొరకరు. అడ్వర్టయిజ్ చేసినా కూడా అడ్వర్టయిజ్‌మెంట్ ఖర్చు కూడా సరిపోవడం లేదు. కనుక ముప్పయి శాతం వున్న దానిని యాభై శాతం చేశాము. ఉద్దేశ్యం ఏమిటంటే పిజి., కోర్సు చదువుకున్న వారు ఇక్కడ వుండాలి. నెంబరు తక్కువగా వుంది. ఈ రోజు ప్రయివేటు కాలేజీలు వచ్చినా ప్రభుత్వ రంగములో కూడా కాలేజీలు వున్నాయి. వాటని మనం విస్తరించుకుంటూ వున్నా కూడా వున్నటువంటి వారిని పంచుకుంటాము తప్ప, లేని వారిని తయారు చేయడం లేదు. లేనివారు కావాలి కాబట్టి రెండు, మూడు సంవత్సరములు పట్టినా కూడా ఫరవాలేదు అని ఒక కొత్త డెసిషన్‌ని తీసుకున్నాము. ఈ రకంగా స్టాఫ్ ప్యాట్రన్‌నే కాకుండా రిక్రూట్‌మెంట్ కూడా పెద్దయెత్తున చేస్తున్నాము. వారు చెప్పిన దానికి సంబంధించిన వివరాలలోకి నేను వెళ్లను గాని ఈ రోజు ప్రొఫెసర్స్ ముప్పయి మంది ఖాళీగా వున్న మాట వాస్తవం. ఖాళీలను ఫిలప్ చేయడానికి తీసుకున్నటువంటి చర్యలు ఇవి. అసోసియేట్ ప్రొఫెసర్స్ నాలుగు వున్నాయి, వాటిని ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకుంటాము. అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఏడు ఖాళీగా వున్నాయి. స్టాఫ్ నర్సులు 201 శాంక్షన్ అయితే 191 మంది వున్నారు. 10 వేకన్సీలు వున్నాయి. అలాగే పారా మెడికల్ ఇంక్లూడింగ్ టెక్నీషియన్స్ 342 మంది వుంటే 306 మంది వున్నారు. ఇంకా 14 మందిని కంటిన్యూ చేస్తున్నాము. ఇది వుంది అధ్యక్షా. అయితే మరొక మాట చాలా రెలివెంట్‌గా చెప్పారు. బెడ్ స్ట్రెంత్ పెరుగుతూ వున్నప్పుడు, నెంబర్ ఆఫ్ స్పెషాలిటీస్ పెరుగుతూ వున్నప్పుడు, పేషెంట్స్ సంఖ్య పెరుగుతూ వున్నప్పుడు దానికి ప్రపోర్షనేట్‌గా అదనపు స్టాఫ్‌ని ఇవ్వాలి కదా అన్నారు. ఈ రోజు మేము చేస్తున్న ప్రయత్నం వున్నటువంటి గ్యాప్‌ని ఎలా ఫిలప్ చేయాలి? ఆ గ్యాప్‌ని ఫిలప్ చేసిన తరువాత వారు చెప్పినటువంటి ఆలోచన పైకూడా ప్రభుత్వం దృష్టి సారించి, అదనంగా వస్తున్నటువంటి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుంది. ఈ ఖాళీలు ఇట్లాగే అట్టి పెట్టి, ఇది అచ్చేదనంగా వుండిపోయి మనం కొత్తవారికి పూరికే శాంక్షన్ ఆర్డర్ ఇస్తే ప్రయోజనం లేదనే ఉద్దేశ్యముతో వున్నాము. వారికి మరొక మాట మనవి చేస్తున్నాను. ఎక్విప్‌మెంట్‌కి సంబంధించి, లేటెస్ట్‌గా చాలా ఎక్విప్‌మెంట్‌కి మేము ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. Basic equipment which are essential for the purpose of diagnostic purposes in all the departments is available and is working up to the satisfaction of the authorities. ఇంకా పాథాలజీ, incubators, మైక్రో బయాలజీ వీటిలో కూడా వున్నాయి. లేటెస్ట్‌గా వారికి గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చింది. గాస్ట్రోస్కోప్ ఒక నెంబరు కొనమని అన్నాము. వార్మర్స్ 5 కొనమని అన్నాము. ఇంక్యుబులేటర్స్ 4, ఫోటో థెరఫీ సియఫ్‌యల్., ఐదు తీసుకోమని అన్నాము. ఎక్సరే మిషన్ 500 యంఐ., రెండు నెంబర్స్ కొనమని అన్నాము. పోర్టబుల్ ఎక్సరే మిషన్స్ 12 తీసుకోమని అన్నాము. ఆల్ట్రా సౌండ్ మిషన్స్ ఒకటి తీసుకోమని అన్నాము. ఫ్లేం ఫోటో మీటర్ ఒకటి, సెమీ ఆటో ఎన్‌లైజర్ రెండు, పీడియాట్రిక్ వెంటిలేటర్ ఒకటి, ఇన్‌ఫెంట్ వెంటిలేటర్ ఒకటి, థెరఫీ యూనిట్స్ రెండు, రేడియంట్

వార్మర్స్ ఐదు, ఇన్‌ఫోజన్ పంప్స్ ఐదు, మల్టీ ఛానెల్ మానిటర్స్ పది, అడల్ట్ వెంటిలేటర్స్ ఐదు, కాంపోనెంట్ సపరేటర్ ఫర్ బ్లడ్ బ్యాంక్ ఒకటి, ఇవన్నీ వున్నాయి. వారు చెప్పినట్లుగా ఇంకా స్టడీ చేయించి ఇవి ఫిలప్ కాకుండా ఓవర్ నైట్‌లో చేయగలుగుతామనే మాట నేను చెప్పలేను. మిస్‌మ్యాచ్ వున్న మాట కూడా అంగీకరిస్తున్నాను. తమరు కూడా ఆలోచించండి. ఒక వేకెన్సీ వుంటే ఆ వేకెన్సీ ఒక స్పెషాలిటీకి సంబంధించిన వేకెన్సీ అయితే మన మిత్రులు ఒక డాక్టరును కర్నూలులో వేయండి. లేకపోతే కర్నూలు ఖాళీని హైదరాబాదులో వేయండి, ఇది మిస్‌మ్యాచ్ అవుతుందండి అంటే ఎట్లాగోలా సర్దుకుంటారండి, అందరికీ పరిచయం వున్న వారు అని అంటే నేను కాదు కదా, తమరు నా స్థానంలో వున్నా కూడా చేయగలిగేలా కనబడడం లేదు. నేను పదే పదే అప్పీలు చేస్తున్నాను. కొంత కాలం పాటు మనం రాజకీయమైన జోక్యం చేసుకోకుకో ఉండాలి. డాక్టర్స్ విధిగా పని చేయాలి. డాక్టర్స్‌ని చదివిస్తున్నాం అధ్యక్షా. ప్రజల సొమ్మును డాక్టర్ల చదువుల కోసం ఖర్చుపెట్టి చేస్తున్నప్పుడు తిరిగి ఆ డాక్టర్స్ కమ్యూనిటీ నుండి ప్రజల కోసం కొంత కాలం సేవలు ఆశించడంలో తప్పులేదని భావిస్తున్నాము. తప్పనిసరిగా తిరిగి వారికి సర్వీస్ మైండెడ్‌తో వారు పుట్టిన గ్రామాలలో గాని, లేదా వారిని పోస్ట్ చేసిన చోట గాని చేయమంటే చేయాలి. ఇటీవల ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా అయిన కడపలో కొత్తగా మెడికల్ కాలేజీని స్థాపిస్తే, యుపిఏ., ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు వచ్చి ఇనాగరేట్ చేశారు. అక్కడ పోస్ట్ చేసినటువంటి, ఎకడమిక్ లైన్‌లో వున్నటువంటి వారు పదిమందిని ప్రత్యేకంగా పోస్ట్ చేస్తే ఇన్‌స్పెక్షన్ కాబోయే ముందు కూడా, తొమ్మిది మంది మేము కడపకు వెళ్లం, మమ్ములను గాంధీలోనే వుంచండి, ఉస్మానియాలో వుంచండి అని అన్నారు. మన మిత్రులు వచ్చి ఇతను చాలా కాలం గాంధీలో వున్నాడు, మనందరికీ పరిచయం వున్నవాడు, వుంచండి అని కోరారు. Though it is a difficult task, the Government is determined to improve the medical facilities in all the Government hospitals in the State. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎక్విప్‌మెంట్ కానివ్వండి, స్టాఫ్ ప్యాట్రన్ కానివ్వండి, ఈ సంవత్సరం బడ్జెట్‌లో రేపు మెడికల్ అండ్ హెల్త్ వచ్చినప్పుడు చాలా డీటైల్డ్‌గా నాలుగైదు సంవత్సరాలుగా, లేదు పది సంవత్సరాలుగా ఏ సంవత్సరము ఎంత ఇస్తున్నారు అనే వివరాలను కూడా నేను వివరిస్తాను.

శ్రీ యం.ఏ. గఫూర్ (కర్నూలు) : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు వివరంగా చెప్పారు. చాలాసార్లు ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిష్కారం చేయాలి, ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత. డాక్టర్స్‌ని ఒకవేళ మనం ఓన్‌గా తయారుచేయలేము. కాని ప్రధానం అయినటువంటి ఇబ్బంది నర్సెస్‌కి సంబంధించినది. నర్సెస్ కూడా లేరు. నర్సులను కూడా ఫిలప్ చేయలేదు అక్కడ. చాలా నెగ్లెక్ట్ చేయబడిన హాస్పిటల్ సార్ ఇది. రాయలసీమ ఏరియా ఏ విధంగా అయితే నెగ్లెక్ట్ చేయబడినదో, ఆ హాస్పిటల్ కూడా నెగ్లెక్ట్ అయింది. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్ చూసిన తరువాత, లేదా కింగ్‌జార్జ్ హాస్పిటల్ చూసిన తరువాత కర్నూలు హాస్పిటల్ చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది.

ఉ.9-40

మినిమం ఫెసిలిటిస్ కూడా లేని పరిస్థితి ఉంది. ఇప్పుడు డాక్టర్లు లేరని అంటున్నారు. మీరెంతో ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్నారు కానీ కనీసం నర్సుల పోస్టులు అయినా ఫిలప్ చేయవచ్చు కదా. వారిని నియమించడంలో సమస్య ఏమున్నది? రెండవది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి మంత్రిగారు చాలా వివరాలు చెప్పారు. అక్కడ సీటీ స్కానింగ్ ఉంది కానీ నెలలో సగం రోజులు పనిచేయదు. దానికి మెయింటెనెన్స్ కంట్రాక్టు లేదు. ఎవరూ కాంట్రాక్టుకు తీసుకోవడంలేదు. ఒకవేళ ఎవరైనా తీసుకున్నా కూడా

డబ్బులు సరిగా ఇవ్వడంలేదు, అందువలన అది ఆగిపోతుంది. అక్కడున్న ఎక్స్‌రే మిషన్ వుడోవుడ్ మిషన్ కాబట్టి ఈ మధ్య అది అసలు పనిచేయడంలేదు. ఆ మిషన్‌కు అవసరమైన ఫిల్మ్ కూడా ఇవ్వడరలేదు. అందువలన ఫిల్మ్ సరఫరా చేసేవారు కూడా సరఫరా చేయడంలేదు. ఇప్పుడు రోగులంతా ఎక్స్‌రేకోసం బయటకు వెళుతున్నారు. బిల్లులు పే చేయడంలో ఇబ్బంది ఏముంది? ఇక మూడవవది కార్డియో తొరాసిక్ సర్జన్ పోస్టు ఉంది కానీ క్యాత్ ల్యాబ్ లేదు. సర్జన్‌ను ఎందుకు నియమించలేకపోతున్నారు? క్యాత్ ల్యాబ్ గురించి చాలా కాలంగా అడుగుతున్నారు కానీ మంజూరు చేయడంలేదు. ఎమ్మారై స్కానింగ్ ఇస్తామన్నారు కానీ ఇవ్వడంలేదు. గతంలో కర్నూలులో రాజధాని ఉన్నప్పుడు కట్టిన బిల్డింగ్స్‌లో ఆ హాస్పిటల్ ఉన్నది . అక్కడ డ్రైనేజ్ అంతా బ్లాక్ అయి రోగులు ఆసుపత్రిలో ఉండలేకపోతున్నారు. బిల్డింగ్స్ కూడా కట్టడంలేదు. బిల్డింగులకు నిధులు మంజూరు చేయడంలేదు. డాక్టర్లు దొరకడంలేదంటే అర్థం చేసుకోవచ్చు, కానీ సదుపాయాలకు సంబంధించి ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. కనుక దయచేసి కొత్త మంచి ఎక్స్‌రే మిషన్స్‌తో పాత మిషన్స్‌ను రిప్లేస్ చేయండి. బిల్డింగులకు, మందులకు, ఎక్స్‌రే ఫిల్మ్‌కు నిదులు మంజూరు చేయండి. నర్సుల పోస్టులు ఫిలప్ చేయండి. సీటీ సర్జన్‌ను నియమించండి. క్యాత్ ల్యాబ్‌ను ఇవ్వండి, ఎమ్మారై స్కానింగ్ ఇవ్వండి, మౌలిక సదుపాయాలు కల్పించండి. వీటన్నింటిని చేయకుండా మంత్రిగారు ఏమేమో చెబుతున్నారు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః అధ్యక్షా, నేను తొలుతనే చెప్పాను. రోశయ్యగారు నాకు గురువులాంటి వారు. చాలా తీయని సమాధానం చెప్పారు. నాకు నోరూరి చాక్లెట్ కూడా వేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్ః షుగర్ సమస్య అయితే లేదు గదా?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః అధ్యక్షా, ఆరోగ్యంగా ఉన్నాను. ఆరోగ్య సమస్యలేమీ లేవు. నా పాయింట్ ఏమంటే గౌరవ మంత్రిగారు చెప్పినది ఎలా ఉందంటే విద్యార్థి పగలూ, రాత్రి చదివాడు కానీ ఫెయిల్ అయ్యాడన్నట్లు ఉంది. ఆసుపత్రులకు ఎక్విప్‌మెంట్ పంపిస్తామంటున్నారు. ఆయన చెప్పిన మాటల్లో పొరపాటు ఏమీలేదు. ఎక్విప్‌మెంట్ ఉన్నా టెక్నీషియన్స్ ఉండరు. పేషెంట్లు, డాక్టర్లున్నారు కానీ నర్సెస్ ఉండరు. హాస్పిటల్‌లో అన్నీ ఉండాలి కదా. అట్లాగే నేను స్పెసిఫిక్‌గా అడిగాను. ఆ హాస్పిటల్‌లో చనిపోతున్నవారిలో మూడవవంతు చంటి పిల్లలు ఉంటున్నారు. వారికి కనుక చక్కగా చికిత్స అందిస్తే వారు డెబ్బై సంవత్సరాలు జీవిస్తారు. కావున చైల్డ్ కేర్ సెంటర్ ఒకటి పెట్టమని, ఆ విషయంలో మంత్రిగారు పెద్ద మనసుతో చూడమని కోరుతున్నాను.

డా.ఎస్.శైలజానాథ్(శింగనమల)ః అధ్యక్షా మంత్రిగారు మాట్లాడుతూ డాక్టర్ల గురించి, సభ్యుల రికమెండేషన్స్ గురించి చెప్పారు. ఇక్కడ నాకు అర్థం కాని విషయం ఎప్పుడూ ఒకటి ఉంటుంది. డాక్టర్లు ప్రభుత్వోద్యోగులు కాదా? కలెక్టర్ల, ఎస్పీలు, వివిధ పోస్టులలో శాసనసభ్యులు సిఫార్సు చేస్తే బదిలీలు జరుగుతున్నాయా? ఉపాధ్యాయులను కూడా ట్రాన్స్‌ఫర్ చేసే పరిస్థితులు లేనప్పుడు స్టిప్యులేటెడ్ టైంలో డాక్టర్లను ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేసే విషయంలో ప్రభుత్వం ఉండడంలేదు. ఈరోజు పోస్టింగ్ ఇస్తే రేపటికి రద్దవుతుంది. దయచేసి ప్రభుత్వం కాస్త గట్టిగా ఉండాలి. హైదరాబాదు, విశాఖపట్టణంలలో మాత్రమే డాక్టర్లు పోస్టులు ఫిలప్ అయితే ఒక్క స్పెషలిస్టు లేని ఆసుపత్రులు చనిపోతాయని చెబుతూ కాస్త గట్టిగా ఉండమని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్యః మిత్రులు రామకృష్ణారెడ్డిగారు చెప్పిన సలహాను దృష్టిలో పెట్టుకొని చెబుతున్నాను. ఇన్‌కంప్లీట్‌గా ఉందంటే ఇంకా చాలా సేపు చెప్పాలి, కానీ తొందరపడి ముగించాను. రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ పిల్లవాడు పగలూ, రాత్రి చదివినా కూడా తప్పాడు అంటున్నారు. పిల్లవాడు ఎంతసేపు చదివినా పరీక్షలుంటాయి. పిల్లవాడు 24 గంటలలో 20 గంటలు చదివినా తప్పేవారున్నారు. వారిని పాస్ చేయలేం . ప్రభుత్వ బాధ్యతను మాత్రం జాగ్రత్తగా నిర్వహించే ప్రయత్నం చేస్తున్నాను. ఎక్విప్‌మెంట్ ఇచ్చి పారా మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాను. టెక్నీషియన్స్‌ను రిక్రూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. స్టాఫ్ నర్సెస్‌ను రిక్రూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం . నాకు తెలిసినంతవరకు వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించి హైకోర్టులో ఉన్నన్ని కేసులు ఇతర ఏ డిపార్టుమెంట్లకు సంబంధించి లేవు. ఇది చాలా విచిత్రమైన డిపార్టుమెంటు. Extension, renovation of General Hospital, purchase of equipment is under the consideration of the Government during the year 2007-08. రామకృష్ణారెడ్డిగారూ, Construction of OP block at Cardiology కి సంబంధించి ఎనిమిది కోట్ల రూపాయలతో మంజూరు చేస్తున్నాం . ఆడిటోరియంకోసం భవన నిర్మాణం 2.25 కోట్ల రూపాయలతో ఈ ఆర్థిక సంవత్సరమైన 2007-08 సంవత్సరంలో ఇస్తున్నాం . Purchase of equipment for the Cardiology Department 5 కోట్ల రూపాయలిస్తున్నాం . రామకృష్ణారెడ్డిగారు ప్రత్యేకంగా mother-child programme is a priority programme not only for Kurnool District or Rayalaseema , but for the entire state it is a very important programme. The Government is going a lot of importance for all these things. Regarding Maternity and Child Health కోసం నాలుగున్నర కోట్ల రూపాయలతో నిర్మాణం చేసేదానికి మంజూరు చేయడమైంది. The work will commence very shortly. అదే కాకుండా ట్రౌమా కేర్ సెంటర్. It is ready for serving to the poor people. Further, a 60-bedded new female ward is nearing completion. Male House Surgeons Quarters. హౌస్ సర్జన్లు రాత్రి సమయాల్లో ఉండడంటేనే ఉద్దేశ్యంతో మేల్ హౌస్ సర్జన్ల క్వార్టర్లు with 150 students accommodation is also nearing completion. Extension of microbiology department is already completed. బడ్జెట్‌కు సంబంధించి ఒక మాట మనవిచేస్తున్నాను. 2006-07లో 1,22,87,248 రూపాయలు కేటాయించడం జరిగింది. అలాగే సర్జికల్స్‌కు, డిస్పోజబుల్స్‌కు సఫిషియంట్‌గా బడ్జెట్ ప్రొవైడ్ చేయడం జరిగింది.

నేను ఇంకొక మాట కూడా మనవి చేస్తున్నాను. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మెడికల్ సీట్లు తగ్గిస్తున్నారు. కానీ 20 అదనపు సీట్లు కర్నూలు మెడికల్ కళాశాలకు ఇచ్చారు. ఎమ్‌సీఐవారు అన్ని కళాశాలలను తనిఖీచేసి ఎక్విప్‌మెంట్ సరిగా లేదని డాక్టర్లు సరిగాలేరని, అకడమిక్ లైన్ బాగాలేదని తగ్గిస్తున్నారు. కానీ కర్నూలు మెడికల్ కాలేజీలు డెఫిషియన్సీ ఉన్నదని అంగీకరించి కూడా లేటెస్ట్‌గా జరిగిన తనిఖీలో అనగా 24.5.2006న అదనంగా ఇరవై సీట్లు రికగ్నైజ్ చేసి ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. But in spite of their orders, ఇంకా చేయవలసినది ఉంది. తప్పకుండా చేస్తామని మనవిచేస్తున్నాను. మిత్రులు శైలజానాథ్‌గారు డాక్టర్లను బదిలీ చేయండి, ఎందుకు బదిలీ చేయడంలేదని అడుగుతున్నారు. నేను విపరీతమైన ప్రయత్నం చేస్తున్నా ను. నా ప్రయత్నానికి సహకరించమని ఇదే సభలో ఎన్నో సార్లు నేను కోరాను. నేను ఆఫీసులో కూర్చున్నా, ఇక్కడ సభలో కూర్చున్నా నాకు వచ్చే అప్లికేషన్స్‌లో డాక్టర్లకు సంబంధించినవే తొంభై శాతం ఉంటున్నాయి. మిగిలిన పది శాతం ప్రజాసమస్యలకు సంబంధించినవి గానీ, ఆర్థికపరమైన సంగతులు కానీ వస్తాయి. నన్ను ఏమి చేయమంటారు? శాసనసభ్యులను గానీ, పార్లమెంట్ సభ్యులను గానీ,

మంత్రులను గానీ కాదని చెప్పి చేయడం కష్టమవుతున్నది. నేను చాలా కటువుగా ఉన్నా కొందరికి మాత్రం మనస్తాపం కలిగినా, కోపం వచ్చినా నావల్ల కాదని చెబుతున్నాను. కర్నూలు, అనంతపురం, కడప, గుంటూరుతో సహా ఎక్కడికి ప్రొఫెసర్‌ను గానీ, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను గానీ బదిలీ చేసినా హైదరాబాదులో అట్టిపెట్టమని ఆయన వెంట నలుగురు శాసనసభ్యులు వస్తారు. వారిని హైదరాబాదులోనే ఉంచితే మిగతా హాస్పిటల్స్‌ను ఏమి చేయాలని అంటే ఎలా అని అడిగితే అక్కడ ఎవరు పెట్టమన్నారు, మీరు అక్కడికి వెళ్లమంటే మేం ఎట్లా వెళతాం అంటున్నారు. Mr. Speaker, Sir, once again, through you, I would like to reiterate to the entire august House that this Government is committed to improve the medical facilities in all the Government hospitals in the State in the interests of the people at large particularly of the poorest of the poor people living below the poverty line.

డా.జి.విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): స్పీకర్ సర్, మంత్రిగారు చెప్పిన సమాధానంలో అనేక అంశాలను కన్విన్స్ చేసే ప్రయత్నం చాలా బ్రహ్మాండంగా చేశారు. ఇందులో ప్రధానమైన అంశం అనుభవజ్ఞులైన డాక్టర్లను రిక్రూట్‌మెంట్ చేసినా వారు జాయిన్ కానందువల్ల ఖాళీలు ఉండడం జరుగుతున్నదని, మా చేతుల్లో ఏమీ లేదని అనేక సందర్భాల్లో ఈ సభలోనే చెప్పారు. కానీ నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ స్టాఫ్, టెక్నీషియన్స్ ఖాళీలను ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ఎప్పుడూ భర్తీచేయలేదు. అన్నీ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఔట్‌సోర్సింగ్‌ద్వారా ఇచ్చింది. మీరు పది సంవత్సరాలనుంచి ఈ పోస్టులను ఔట్‌సోర్సింగ్ చేస్తున్నారు. నర్సింగ్ స్టాఫ్‌ను, పారామెడికల్ స్టాఫ్‌ను ఔట్ సోర్సింగ్‌ద్వారా తీసుకోవడంవలన వారు బాధ్యతగా విధులు నిర్వహించడంలేదు. అందువలన రోగులకు చాలా ఇబ్బందిగా ఉంటున్నది. ముందు ఆ విధంగా ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఇచ్చే పద్ధతిని ఆపివేస్తారా? లేదా? ఈ మధ్యకాలంలో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయో అవి రిటైర్‌మెంట్ వల్ల గానీ, లేదా ఈ మధ్య కాలంలో పెరిగిన రద్దీకి పేషెంట్ల రద్దీకి అనుగుణంగా మీరు కొత్త పోస్టులను రిక్రూట్ చేసి , గతంలో ఉన్న ఖాళీలను ప్రైవేట్ కాంట్రాక్టులకు ఇవ్వకుండా ఔట్‌సోర్సింగ్ చేయకుండా మీరు తక్షణమే ఖాళీలు భర్తీచేయకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు.

ఉ. 9.50

అనేక బోధనా ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ప్యారా మెడికల్ స్టాఫ్ లేక రోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సమస్య చాలా తీవ్రంగా ఉంది కాబట్టి, ప్రభుత్వం తక్షణమే కంట్రాక్టు విధానానికి స్వస్తి పలికి, ప్రభుత్వమే నేరుగా వైద్య సిబ్బందిని రిక్రూట్ చేసుకోవాలి.

శ్రీ కె.రోశయ్య : సార్, కంట్రాక్టు విధానానికి, అవుట్ సోర్సింగ్ విధానానికి స్వస్తి పలకాలని గౌ.సభ్యులు చెపుతున్నారు. దాని గురించి విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. ఒక్క మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌కే మినహాయింపు తీసుకోవడం సాధ్యమయ్యే పని కాదు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) : మరి సమస్య ఎట్లా పరిష్కారం అవుతుంది? తెలుగుదేశం పార్టీ వాళ్లు అదే పనిచేశారు. మీరూ అదే చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఉన్న పొజిషన్ గురించి ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నారు. ఇంకా ఫర్దర్‌గా ఏమి చేయాలో చెపుతారు.

(డా.జి. విజయరామారావు, శ్రీ నాయిని నర్సింహారెడ్డి మరియు శ్రీ ఎం.ఎ.గఫూర్ నుండి అంతరాయం)

ఎస్....మినిస్టర్‌గారూ....

శ్రీ కె. రోశయ్య : సార్, వాస్తవానికి నా ప్రథమ సమాధానంలోనే చెప్పాను. జరిగినటువంటి తప్పిదాన్ని చెపుతున్నప్పుడు కూడా ఎవరు తప్పు చేశారు అని నేను అనలేదు. ఉన్న పరిస్థితి ఇది. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్నాము. గత పది సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలోనే కాదు, మిగతా రాష్ట్రాల్లో ఎక్కడైనా సరే రెగ్యులర్ పే స్కేల్ మీద 2500 పైగా మెడికల్ ఆఫీసర్లను రిక్రూట్ చేయడమయిందా? అలా జరిగిందని ఎవరైనా చెప్పండి, నేను తల వంచుకుని సమాధానం చెపుతాను. ఏజెన్సీ ఏరియాల్లో చిరకాలంగా డాక్టర్లు లేక ప్రజలు పడుతున్న నరకయాతన చూసి, ఇది ధర్మం కాదని, ఏరియా రిక్రూట్‌మెంట్ పెట్టాము. ఏజెన్సీ ఏరియాలో 193 వేకన్సీలు ఉన్నాయి, క్వాలిఫైడ్ డాక్టర్లు అప్లయ్ చేసుకోండి, నెలకు రూ. 3 వేల స్పెషల్ అలవెన్స్ ఇస్తాము, రెండేళ్లు పని చేసిన తర్వాత, మిమ్మల్ని అర్బన్ ఏరియాకు తీసుకుని వస్తామని చెప్పి రిక్రూట్‌మెంట్ స్టార్ట్ చేస్తే, 193 మంది రాలేదు, కొంత మంది ఇంటర్‌వ్యూకి వచ్చి, అక్కడకయితే మేము వెళ్లం అని అన్నారు, మరి ఇంటర్‌వ్యూకు ఎందుకు వచ్చావు అని అడిగితే, ఏదో గాంధీ హాస్పిటల్ వంటి హాస్పిటల్లో పోస్టింగు ఇస్తారేమో అని వచ్చామన్నారు. లేదూ, చేరిన వాళ్లు వారం తిరక్కకుండానే సెలవు పెట్టి, నేను పేర్లు చెప్పడం న్యాయం కాదు కాని, మన వాళ్ల లెటర్లు తీసుకుని వచ్చి ట్రాన్స్‌ఫర్ చేయమని అడిగారు. మిమ్మల్ని కేవలం ఏజెన్సీ ఏరియా గురించే రిక్రూట్ చేసుకున్నాము, కావాలంటే ఏజెన్సీ ప్రాంతంలోనే ఒక చోటి నుండి మరో చోటికి మారుస్తామని చెప్పాము. అదే విధంగా స్టాఫ్ నర్సుల్ని రిక్రూట్ చేశాము. కరెక్టు ఫిగర్ నా దగ్గర లేదు కాని, మేము వచ్చిన తర్వాత స్టాఫ్ నర్సుల్ని, టెక్నీషియన్స్‌ను, ప్యారా మెడికల్ స్టాఫ్‌ను , రెగ్యులర్ పే స్కేల్ అని చెప్పలేను కాని భర్తీ చేయడం మాత్రం జరిగింది. అయితే స్టాఫ్ నర్సుల్ని రెగ్యులర్ పే స్కేల్ మీద రిక్రూట్ చేస్తేనే మంచిదనే ఆలోచనతో మొన్న ఆరవ తారీఖున ముఖ్యమంత్రిగారు నేను కూర్చొని చర్చించడం జరిగింది. ఆ విధంగానే నిర్ణయాలు తీసుకుంటున్నాము. పెద్దఎత్తున రిక్రూట్‌మెంట్ మొదలుపెట్టాము. అయితే in principle, అసలు కంట్రాక్టు గాని, అవుట్ సోర్సింగ్ కాని లేకుండా చేస్తే మంచిదని సలహా ఇవ్వడం మంచిదే కాని, నేను దానికి వెంటనే సమాధానం చెప్పడం సాధ్యం కాదు. దాని గురించి విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి.

MR. SPEAKER : Question No.134(7173) has been postponed at the request of the Member.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : సార్, మేము ప్రొటెస్టు చేస్తాము. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : ఈ క్వశ్చన్ కర్నూలు జనరల్ ఆసుపత్రికి సంబంధించినది. అయితే కొంత జనరలైజ్ అయింది. ఇప్పుడు మినిస్టర్‌గారు చెప్పారు--డిమాండ్స్ మీద చర్చ జరిగే సమయంలో అన్నీ చెపుతామన్నారు. We will leave it here. This question pertains only to Kurnool hospital.

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం)

విజయరామారావుగారూ, క్వశ్చన్ చాలా స్పెసిఫిక్‌గా ఉంది. కర్నూలు ఆసుపత్రి గురించి ఈ క్వశ్చన్. అయితే మీరు దీన్ని జనరలైజ్ చేసి మాట్లాడినపుడు, మంత్రిగారు సభను అవగాహనపరచడానికి ప్రయత్నం చేశారు. అయితే అవుట్‌సోర్సింగ్ రద్దు చేయాలన్న దాని గురించి పాలసీ డెసిషన్ తీసుకోవాలన్నారు. Immediately, it cannot be done అన్నారు. అది బ్రాడ్ బేస్డ్ పాలసీ అని చెప్పారు. Now, we cannot deviate from the main question.

డా.జి. విజయరామారావు : మా నిరశనను తెలపనీయండి.

మిస్టర్ స్పీకర్ : మనం మధ్యలో ఉన్నాము. You will get an opportunity. ఇప్పుడు నిరశన తెలుపుతామంటే ఎట్లా? నిరశన తెలపాలనుకుంటే తెల్పండి. కాని ఈ క్వశ్చన్ కర్నూలు జనరల్ ఆసుపత్రికి సంబంధించినది. రేపు మెడికల్ అండ్ హెల్త్ డిమాండ్స్ చర్చకు రాబోతున్నాయి. అప్పుడు మీరు వివరంగా మాట్లాడవచ్చు.

(డా.జి. విజయరామారావు నుండి అంతరాయం)

Kindly understand. Go by the spirit of it and we will leave it here. If you insist, then yes.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, విజయరామారావుగారు అడిగిన దానికి, స్టాఫ్ నర్సులు మొత్తం 9391 పోస్టులు ఉన్నాయి. Number of staff nurses working on contract basis earlier 167 ఉన్నాయి. సార్, మేము వచ్చిన తర్వాత, ఒక్క 2005 సం.లోనే 1200 పోస్టుల్ని నోటిఫై చేసి, 1112 మంది స్టాఫ్ నర్సుల్ని రెగ్యులర్ పే స్కేల్స్ మీద రిక్రూట్ చేశాము. అదే విధంగా 13 ఏళ్లుగా, ఈ రాష్ట్రంలో 220 డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులు ఖాళీగా ఉండి, నోటిఫికేషన్ ఇవ్వకపోతే, మేము వచ్చి నోటిఫికేషన్ ఇచ్చి 212 మందిని రెగ్యులర్ పే స్కేల్ మీద రిక్రూట్ చేశాము. అలాగే ఇంకా రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. 2005 గురించి చెప్పాను. 2006లో కూడా జరుగుతున్నది. ప్యారా మెడికల్ స్టాఫ్‌ను, రేడియో గ్రాఫర్స్, cadre strength of radiographers 514; posts notified and filled up on contract basis 110; number of posts vacant మరొక 100 ఉన్నాయి. ఫార్మసిస్టుల్ని భర్తీ చేస్తున్నాము. ల్యాబ్ టెక్నీషియన్స్‌ను, డార్క్ రూమ్ అసిస్టెంట్స్, నర్సింగ్ ఆర్డర్లీ, ల్యాబ్ అటెండెంట్ పోస్టుల్ని రిక్రూట్ చేస్తునాము. అయితే మీరు చెప్పినట్లుగా కంట్రాక్టు బేసిస్ అనేది లేకుండా, అవుట్ సోర్సింగ్ అనేది లేకుండా చేయాలంటే, స్ట్రేయిట్ అవే నా దగ్గర సమాధానం లేదు. విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. ఒక్క మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌కే అది సాధ్యమవుతుందా లేదా అనేది చర్చ చేసి నిర్ణయం తీసుకోవాలి. మీ సలహా మంచిదే. వ్యతిరేకించడం లేదు. కాని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అంతే తప్ప ఉన్న పళంగా నేను జవాబు చెప్పలేను.

(శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ జి. విజయరామారావుల నుండి అంతరాయం)

గత 13 సంవత్సరాలుగా ఎలా ఉందో మీరు చూశారు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : 13 సంవత్సరాలు వాళ్లు పొరపాటు చేశారు. అందుకే వారు అక్కడకు వెళ్లారు.

MR. SPEAKER : Question No. 7173 has been postponed at the request of the Member.

(శ్రీ నోముల నర్సింహయ్య నుండి అంతరాయం)

నర్సింహయ్యగారూ అర్థం చేసుకోండి. ఇది మేయిన్ క్వశ్చన్ నుండి డీవియేట్ అయిపోయింది. ఇప్పుడు అది డిబేట్ గా మారిపోయింది.

డా. జి. విజయరామారావు : నిరశన తెలపడానికి మాకు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER : Question No. 135(7151) has been postponed at the request of the Member. ఇప్పుడు అన్నీ పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్సే ఉన్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : ప్రొటెస్టు తెల్పడానికైనా అవకాశం ఇవ్వండి సార్.

(అంతరాయం)

MR. SPEAKER: My appeal was very clear. ఇది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించినది. అది కాస్త జనరలైజ్ అయింది. మీరు బయటకు వచ్చి ఒక మాట అన్నారు. దానికి మంత్రిగారు సభను అవగాహనపరచడానికి కొంత జనరలైజ్ చేసే సమాధానం చెప్పారు. అయితే పాలసీ డెసిషన్ తీసుకోవాలి, పరిశీలిస్తామని అన్నారు. దానిపైన మీరు నిరశన తెలుపుతామంటున్నారు. I cannot stop. But now, it is converting into a Debate.

ఉ.10.00

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : ప్రశ్న కర్నూలు ఆసుపత్రికి సంబంధించినదైనా , ఈ వైద్య రంగం రాష్ట్రమంతటా గందరగోళంగా తయారైంది. పేదవాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు నియామకాలు చేయలేదనో, లేకపోతే పాత ప్రభుత్వంలాగా అలాగే వుంచారనో నేను చెప్పడం లేదు. నియామకాలు చేశారు కాని వాళ్లు తింటున్నారు, పని లేక నిద్రపోతున్నారు. సోదరులు గఫూర్‌గారు ప్రశ్న అడిగారు, ఫలానా ఫలానా టెక్నీషియన్స్ లేకపోవడం వల్ల వైద్యులు పనేమీ చేయలేకపోతున్నారు, పేషంట్లకు సహాయం అందడం లేదని చెప్పారు. దానికి సంబంధించి ఈ నియామకాలు చేశామంటే ఎలా కరెక్ట్ సార్? అసలు ప్రశ్న వదలేసి మొత్తం ప్రభుత్వ పాలసీ చెప్పుకొచ్చారు మంత్రిగారు. మీరు మూడు సంవత్సరాలలో మార్పు వస్తుందని ఆశించారు కదా. సార్, ఒక వ్యక్తికి యాక్సిడెంట్ అయితే అతన్ని తీసుకుని నేను నిన్న మధ్యాహ్నం ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లాను, నిన్నంతా అక్కడే ఉన్నాను. అక్కడ గబ్బు వాసన వస్తోంది సార్ . మందులు లేవు, మార్పులు చేయలేపోయారా? మీరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస అవసరాలు ప్రొవైడ్ చేయలేకపోతున్నారు, మార్పులు తీసుకరాలేకపోతున్నారా? ఎర్రగడ్డ ఆసుపత్రిలో గైనకాలజిస్టులను పోస్టింగ్ చేసినట్లుగా, పశువుల డాక్టర్లు మనుషుల డాక్టర్లకు సలహాలు ఇవ్వడానికి ఉన్నారక్కడ ఇంతకు ముందు. మీకు కూడా వాళ్లే సలహాలు ఇస్తున్నారు. మనుషుల డాక్టర్ల చోట పశువుల డాక్టర్లను పెడుతున్నారు. దీన్ని ఇంతవరకు స్ట్రీమ్‌లైన్ చేయలేదు. అందరు ఎంఎల్ఏలు అడుగుతున్నారు, మేము కూడా అడుగుతున్నాం . అయ్యా, ఫలానా ఫలానా చోట ఫలానా వాణ్ణి వేస్తే సర్వీసు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నాం . కాని మీకు ఆవిషయంలో

ఇంతవరకు ఆలోచన రాకపోవడం అత్యంత బాధాకరం . నిమ్స్ హాస్పిటల్‌ను ప్రసాదరావుకు ధారాదత్తం చేసి దాన్ని ఆయనకు జిపిఏ చేసేశారు. ఒక్క పేదవాడికి కూడా వైద్యం అందడం లేదక్కడ . ప్యారా మెడికల్ స్టాఫ్ విషయంలో కొంత మేరకు నియామకాలు చేశారు గాని మిగిలిన వారిని చేయలేకపోతున్నారు. మీ డిపార్టుమెంటులో జరుగుతున్న అనేక రకాల అవకతవకల వల్ల వైద్యులు రకరకాల డెప్యుటేషన్ల మీద వున్నారు, తగిన పని చేయలేకపోతున్నారు, అక్కర్లేని చోట పోస్టింగులు ఇచ్చారు, వాళ్లు పని చేయలేకపోతున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు వైద్యం అందించే పద్ధతి ఇదేనా?

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ,దయచేసి వినండి. మీరు నిరసన వ్యక్తం చేయాలనుకుంటే దానికి ఒక మార్గం ఉండాలి కదా . ఇది కర్నూలు ఆసుపత్రికి సంబంధించి వచ్చిన స్పెసిఫిక్ ప్రశ్న . మీరు ఓవరాల్‌గా జనరల్ పొజిషన్ చెబుతున్నారు. దీన్ని డిబేట్ క్రింద కన్వర్ట్ చేస్తే ఎలా? ఇది మంచి పద్ధతి కాదు. నేనందుకే ముందు నుంచీ చెబుతున్నాను, ఇది కర్నూలు ఆసుపత్రికి సంబంధించిన ప్రశ్న అయినప్పటికీ ఓవరాల్ పొజిషన్ చెప్పమంటే మంత్రిగారు బ్రీఫ్‌గా చెప్పారు. తర్వాత వివరంగా మళ్లీ మాట్లాడుకోవచ్చని చెప్పారు. నిరసన వ్యక్తం చేయాలనుకుంటే, మీరు బ్రీఫ్‌గా చెప్పి వదలేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, నా ప్రార్థన ఏమంటే, వారి శక్తిమేరకు చేయగలిగింది మొదటి సంవత్సరంలో ప్రయత్నం చేశారు. రెండో సంవత్సరంలో కొంత చేశారు. కానీ వైద్యానికి సంబంధించి అడ్డుపడుతున్నటువంటి యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఎవరో చెప్పలేకపోతున్నారు. ఆయనకు పని భారమైందా, లేకపోతే రకరకాల బాధలకు తట్టుకోలేకపోతున్నాడా? రాష్ట్రంలో వైద్యం ఎండమావిగా తయారైంది సార్. ఆంధ్రప్రదేశ్ దక్షిణాది బీహార్‌గా తయారైందని సెబ్ చెబుతోంది, నేను కాదు. మంత్రిగారు ఆవేదన, ఆందోళన పడినంత మాత్రాన మాకు వైద్యం దొరకదు. మందులు లేవు, కనీస సౌకర్యాలు లేవు. ప్రభుత్వ ఆసుపత్రులు అధ్వాన్నంగా వున్నాయి, పశువుల కొట్టాలకన్నా హీనంగా ఉన్నాయి. కమిట్‌మెంటు ఉందని మీరు మూడు సంవత్సరాల క్రింద చెప్పారు, మరి మీ కమిట్‌మెంటు గంగపాలైందా? ఈ ప్రభుత్వం కావాలని వైద్యం, మందుల విషయంలో అన్ని రకాలుగా నిర్లక్ష్యం చేస్తోంది, దానికి నిరసనగా సిపిఎం పార్టీ పక్షాన మేము వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఎం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

డా. జి. విజయరామారావు ః స్పీకర్ సార్, ప్రశ్న కర్నూలు ఆసుపత్రికి సంబంధించైనా మంత్రిగారు చాలా స్పష్టంగా ప్రభుత్వ పాలసీ గురించి చెప్పారు. అన్ని శాఖల్లో ప్రైవేటు, కాంట్రాక్ట్ పద్ధతి కొనసాగుతోంది కాబట్టి మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో ఈ పద్ధతికి మినహాయింపు ఉండదు కాబట్టి, నర్సింగ్ స్టాఫ్,ప్యారా మెడికల్ స్టాఫ్ ఎంపికలో మేము నిస్సహాయులం, వారి నియామకం జరగదు ఇప్పుడున్న విధానం ప్రకారం అని మంత్రిగారు తన జవాబులో చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్స్ వాటి మానాన అవి పోతాయి, అక్కడున్న సమస్యలు సమస్యలుగానే వుండిపోతాయి, ఈ మధ్య కాలంలో పరిష్కారం అయ్యే అవకాశాలు లేవు. గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల నుంచి ఇదే పద్ధతి కొనసాగుతోంది, ఇప్పుడు కూడా ఇదే కొనసాగుతోంది . తమ ప్రభుత్వ విధానాన్ని ప్రజావ్యతిరేక నిర్ణయంగా కొనసాగిస్తూ, ప్రభుత్వ హాస్పిటల్స్‌ను పట్టించుకోనందుకు, ప్రైవేటు కాంట్రాక్ట్ పద్ధతిని కొనసాగింపుకు నిరసనగా మేము టిఆర్ఎస్ పార్టీ పక్షాన వాకౌట్ చేస్తున్నాం .

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి): సార్, రోశయ్యగారు ఆరోగ్యశాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వైద్య రంగానికి సంబంధించి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. దీని విషయంలో ఏమాత్రం సందేహం లేదు. వారి స్పందన, లోతైన అధ్యయనాన్ని ఏమాత్రం సందేహించడం లేదు. గత పది సంవత్సరాల నుంచి వైద్య రంగం గందర గోళంగా తయారైంది. ప్రభుత్వ ఆసుపత్రులు నరక కూపాలుగా తయారయ్యాయి. ఈరోజు వైద్యుల కొరత వుంది, ఎఎన్ఎం లు, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టుల రిక్రూట్‌మెంటులో అనేక రకాలైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికి కూడా సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయి. మందులకు సంబంధించి సమస్యలున్నాయి. నేను చాలా ఆసుపత్రులు చూస్తున్నాను, గాంధీ, నిమ్స్ ఏదైనా సరే పరిస్థితిలు సరిగా లేవు. కరీంనగర్ జిల్లా హాస్పిటల్‌లో సూపరింటెండెంటుగా ఇన్‌ఛార్జీలే వుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పేదవారికి వైద్యం అందుబాటులో లేకుండా పోతోంది. నా అభిప్రాయం ఏమంటే, ప్రధానంగా ఈ ఉద్యోగులను కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ పద్ధతిన తీసుకోవడం మంచి పద్ధతి కాదు. మన ప్రభుత్వానికి శక్తి లేదా, సొంతంగా నియమించుకునే కెపాసిటీ లేదా? ఎవరి మీదో ఆధారపడి, వారికి డబ్బులు ఇచ్చి అవుట్‌సోర్సింగ్ ద్వారా నియామకాలు చేయడమేమిటి? గత తెలుగుదేశం ప్రభుత్వ హయాం నుంచి ఈ పద్ధతిని కొనసాగించడం జరుగుతోంది. ఇది చాలా బాధాకరంగా వుంది. నా మొట్టమొదటి బడ్జెటు ప్రసంగంలో కూడా ఈ విషయంపై నా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాను. కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపట్టడం వల్ల అనేక రకాల సమస్యలు ఎదురవుతున్నాయి. ఉద్యోగుల్లో కూడా తీవ్రమైన ఆందోళన వస్తోంది. ఇలాంటి విధానం అన్ని డిపార్టుమెంట్లలో వుంది, అందువల్ల ఆరోగ్య శాఖలో కూడా వుంది, నేను దీనిపై నిర్ణయం తీసుకోలేనని అంటున్నారు మంత్రిగారు. ఇది పేద ప్రజలు, దారిద్ర్య రేఖకు దిగువన వున్న బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన సమస్య కాబట్టి, తప్పనిసరిగా ఈ వైద్య రంగంపై పునర్విచారణ చేసి, ఈ అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగ నియామకాలు చేపట్టే పద్ధతికి స్వస్తి చెప్పి, రెగ్యులర్ బేసిస్ మీద నియామకాలు చేయాలని కోరుతున్నాం, అయితే మంత్రిగారు ఆవిషయం చెప్పనందుకు నిరసన వ్యక్తం చేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, డాక్టర్స్ రిక్రూట్‌మెంటు ప్రాబ్లంగా వుందని మంత్రి రోశయ్యగారు చెప్పారు, మనం దాన్ని అర్థం చేసుకోగలుగుతాం . రోశయ్యగారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. చాలా సార్లు ప్రతిపక్ష నాయకులను పిలిచి వాస్తవ విషయాలను వారి ముందు పెట్టి, వారి అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. గతంలో ఈ సాంప్రదాయం ఎక్కడా లేదు. రోశయ్యగారు మంత్రిగా వచ్చిన తర్వాత ఈ మంచి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. అందులో రెండో సందేహం అక్కర్లేదు. డాక్టర్ల నియామకంలో ఇబ్బందులు ఉండవచ్చు, కాని మిగతా సిబ్బంది విషయంలో ఎందుకు నియామకాలు చేయలేకపోతున్నారని అడుగుతున్నాను. మేమందరమూ ఈ విషయంలో సహకరిస్తాం, ఈ మిగతా సిబ్బంది నియామకానికి సంబంధించి మీరు ఆంధ్రప్రదేశ్‌లో ఒక అడ్వర్టయిజ్‌మెంటు ఇవ్వండి, రిక్రూట్‌మెంటు చేయించి ఇచ్చే బాధ్యత మాది. డాక్టర్ల నియామకం విషయంలో ఉన్న సమస్యలను మేము అర్థం చేసుకుంటాం, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి జీతాలకు కూడా పెంచడం జరిగింది. డాక్టర్ల నియామకాలు చేపట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది కాని అభ్యర్థులు ముందుకు రావడం లేదు. అయినప్పటికీ ఏదో ఒక రకంగా డాక్టర్ల నియామకం చేపట్టవలసిన అవసరం వుంది. నాదగ్గరికి డాక్టర్లు బదిలీల

గురించి వస్తుంటారు గాని నేను బదిలీ చేయమని సిఫారసు చేయడం లేదు. ఎందుకంటే ఎక్కడికక్కడ డాక్టర్ల కొరత వుంది గనుక . అధ్యక్షా, ' నేను రాను కొడుకా ఈ సర్కార్ దవాఖానకు ' అనే ఒక సామెత వుంది. ప్రజల్లో అటువంటి ఆలోచన మారడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈరోజు కూలీ చేసే వ్యక్తి గానీ, ఆటో నడిపే వ్యక్తి గానీ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లను, ప్రైవేటు ఆసుపత్రికే వెళతానంటున్నాడు. కావున ప్రభుత్వ ఆసుపత్రుల విషయంలో సరైన చర్యలు తీసుకుని ప్రజల్లో వున్న ఆ ఆలోచన విధానాన్ని మార్చడానికి కృషి చేయాలి. ఈరోజు రోశయ్యగారు చేస్తున్న కార్యక్రమం అందరి సహాయసహకారాలతో మెరుగుపరచాలని కోరుతున్నాను. డాక్టర్స్ గానీ, మిగతా సిబ్బందిని గానీ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియామకం చేయకూడదని ఎంత చెబుతున్నా ప్రభుత్వం అదే పద్ధతిని అవలంబిస్తోంది. ప్రభుత్వ ఈ నిర్లక్ష్య వైఖరికి మేము నిరసన వ్యక్తం చేస్తున్నాం .

ఉ.10.10

శ్రీ కె. రోశయ్య : సార్, మిత్రుల ఆవేదనను నేను అర్థం చేసుకుంటున్నాను. వెంకటరెడ్డిగారి నిరశననుగాని, కిషన్‌రెడ్డిగారి సలహాల్ని గాని నేను అపార్థం చేసుకోవడం లేదు. నేను మనవి చేసేదేమిటంటే, పది పన్నెండు ఏళ్లుగా అసలు రిక్రూట్‌మెంట్ లేని పరిస్థితి నుండి ఇన్ని వందల మంది డాక్టర్లను రిక్రూట్ చేశాము, ఇన్ని వందల మంది స్టాఫ్ నర్సులను రెగ్యులర్ పే స్కేల్స్ మీద రిక్రూట్ చేశాము. ఫార్మసిస్టులను రిక్రూట్ చేస్తున్నాము. అయితే అవుట్ సోర్సింగ్ కాని, కంట్రాక్టు బేసిస్ కాని లేకుండా చేయాలంటే, అది ఒక డిపార్టుమెంట్‌ను ప్రాతినిధ్యం వహించే మంత్రిగా నేను సమాధానం చెప్పడం సాధ్యం కాదు. అది పాలసీగా డిసైడ్ చేయాలని అని చెప్పాను. మిత్రులు వాకౌట్ చేసేటప్పుడు చాలా చెప్పారు. ఏమి చేయలేకపోయారని అన్నారు. సరే దాన్ని వాళ్ల విజ్ఞతకే వదలిపెడుతున్నాను. వారు కొత్త స్నేహం చేస్తున్నారు. 1390 మంది డాక్టర్లను రిక్రూట్ చేసిన తర్వాత, అంతకుముందు ఒక్కరిని కూడా రెగ్యులర్ పే స్కేల్ మీద చేయని వారిని, ఇన్ని వందల మందిని రిక్రూట్ చేసిన మమ్మల్ని ఇద్దరినీ సమానం చేసి మాట్లాడటం న్యాయం కాదు. మేము అంతా చేశామని చెప్పడం లేదు. చేయడానికి ప్రయత్నిస్తున్నాము. అంతా ఓవర్‌నైట్ చేయలేము. స్లోగా చేస్తున్నామని కూడా అనక్కర్లేదు. 2005లో చేశాము. 2006లో కూడా చేశాము. అయితే డిమాండ్స్ మీద చర్చ జరిగేటప్పుడు, రిప్లయ్‌లో అన్ని వివరాలు చెపుతాను. ఈ విధంగా పెంచి పనిచేస్తున్నప్పుడు అప్రిసియేట్ లేకపోయినా పరవాలేదు, కనీసం condemnation అయినా లేకుండా ఉండాలి కదా! కనుక నేను మనవి చేసేది ఒకటే, మీ అందరి సహకారంతో we will try to improve further.

MR. SPEAKER : Question Nos. 134(7173), 135(7151), 136(7452) have been postponed at the request of the Members. The next Question is 137(6899). It pertains to the Endowments Minister. There is also Calling Attention matter. It is also similar. So, both these matters will be taken up immediately after the Question Hour.

Question Nos. 138(6964) and 139(6825) are also postponed at the request of the Hon'ble Members. The next question is140(7331), Minister for Home…….. (He is not present)

Minister for Legislative Affairs, now this is a matter, which is very serious. ఇంతకంటే అర్జన్సీ ఏముంటుంది? You kindly ensure that all the Ministers, whose questions are listed are present in the House.

SRI.K.ROSAIAH : I am very sorry Sir. I am also seriously expressing my sincere apology. I will advise my colleagues not to leave the House when their Questions come up for discussion.

MR. SPEAKER : In Question Hour, the Ministers whose Questions are listed they have to be in the House. If they have any other business they can take it up later.

శ్రీ కె. జానారెడ్డి : సార్, క్షమించాలి. ఈ ప్రశ్నకు సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ తీసుకుని రావడానికే నేను బయటకు వెళ్లాను.

MR.SPEAKER : During Question Hour, the House is very important. When you have gone to get further information it is good but, please ensure your attendance in the House during Question Hour.

## జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు

ప్రశ్న నెం. 140 (7331)

సర్వశ్రీ కె.నగేష్ (ఆలేరు), కె.ఈశ్వర్ (మేడారం), ఇ.రాజేందర్ (కమలాపూర్), ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట), టి. హరీష్‌రావు (సిద్ధిపేట), కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి(చేర్యాల), టి. పద్మారావు (సికింద్రాబాద్) – గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) గత పది సంవత్సరాల కాలంలో జాతీయ రహదారి9, జాతీయ రహదారి 202, రాజీవ్ రహదారి, నాగపూర్, రహదారులపై ప్రమాదల కారణంగా మరణించిన వ్యక్తులు, క్షతగాత్రులయిన వ్యక్తుల సంఖ్య ఎంత?

(ఆ) ప్రమాదాలను నివారించడానికి ఏవేని చర్యలు తీసుకున్నారా?

(ఇ) ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏవేని ప్రతిపాదనలు తీసుకున్నారా? అయితే, వాటిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):**

(అ) గత పది సంవత్సరాల కాలంలో జాతీయ రహదారి 9, జాతీయ రహదారి 202, రాజీవ్ రహదారి, నాగపూర్ జాతీయ రహదారులపై ప్రమాదాల కారణంగా మరణించిన వ్యక్తులు, క్షతగాత్రులయిన వారి సంఖ్యను చూపే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఆ) అవునండీ ప్రమాదాలను నివారించడానికి అనేక చర్యలు తీసుకోవడమయింది.

(ఇ) రాష్ట్రంలో ఆరు కేంద్రాల్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రహదారి ప్రాంతాల్లో ప్రతిపాదనలు పంపడం జరిగింది.

డా. కె. నగేష్ : అధ్యక్షా, మంత్రిగారి నుండి సమాధానం సరిగా రాలేదని మేము బాధపడుతున్నాము. ఎందుకంటే మానవ తప్పిదాల వల్ల ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, పారిశ్రామిక వేత్తలు, అన్నిటి కంటే ఎక్కువగా ఎన్.ఆర్.ఐ.లు మన రాష్ట్రానికి వచ్చి చనిపోతున్నారు. చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రిగారు చెపుతున్నారు. ఏ చర్యలు తీసుకున్నారో ఇప్పటివరకు మాకు సమాధానం పంపించలేదు. గత

పది సంవత్సరాల లెక్కలు చూసినట్లయితే, 23,481 కేసులు నమోదు అయితే, 8103 మంది చనిపోయారు, 13,785 మంది క్షతగాత్రులయ్యారు. ఆ ప్రకారం చూసినట్లయితే ప్రతి మూడు కేసుల్లో ఒకరు చనిపోతున్నారు. ఇద్దరు గాయపడటం లేదా వికలాంగులు అవుతున్నారు. హైదరాబాద్ నుండి వరంగల్ వెళ్లే ఎన్.హెచ్. 202 మీద జరిగే నాలుగు యాక్సిడెంట్లో ఒకరు చనిపోతున్నారు, ముగ్గురు వికలాంగులు అవుతున్నారు. లేదా గాయాలతో బాధపడుతున్నారు. అదే విధంగా రాజీవ్ రహదారి మీద జరిగే యాక్సిడెంట్ల కేసుల్లో ప్రతి నాలుగు కేసుల్లో ఒకరు చనిపోతున్నారు, ముగ్గురు క్షతగాత్రులు కావడం లేదా గాయాలతో బాధ పడుతున్న పరిస్థితి ఉంది. అదే విధంగా నాగపూర్ రహదారి మీద జరుగుతున్న యాక్సిడెంట్ కేసుల్ని ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే చూసినట్లయితే మరణాల సంఖ్య ఎక్కువగా ఉంది, క్షతగాత్రుల సంఖ్య తక్కువగా ఉంది. ఒకవేళ సర్ఫేస్ రోడ్ ట్రాన్స్‌పోర్టు శాఖ మన రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేకపోతే, కేంద్ర ప్రభుత్వానికి అయినా రోడ్ సేఫ్టీ మెజర్స్ గురించి ఏ రకమైన ప్రతిపాదనలు పంపిస్తున్నాము? గత పది సంవత్సరాల నుండి ఏ రకంగా మనం ప్రతిపాదనలు పంపించి, డబ్బులు తీసుకుని వచ్చి డెవలప్ చేయగల్గుతున్నాము? కలకత్తా నుండి ఢిల్లీ రహదారిని నాలుగు లేన్ల నుండి ఆరు లేన్లు చేశారు. అలాగే ఇక్కడ విజయవాడ--హైదరాబాద్ ఎన్.హెచ్. 9ను కూడా నాలుగు లేన్ల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుంటున్నారు. కాని ఈ రహదారిలో హైదరాబాద్ నుండి రంగారెడ్డి జిల్లా పరిధి వరకు, అదే విధంగా విజయవాడ నుండి హైదరాబాద్‌కు వచ్చేటప్పుడు కృష్ణా జిల్లా పరిధి వరకు మాత్రమే నాలుగు లేన్లు చేసి వదిలిపెట్టేశారు. ఆ తర్వాత నల్గొండ జిల్లా మొత్తం రెండు లేన్లుగానే వదిలిపెట్టేశారు. దానివల్ల అప్పటి వరకు స్పీడ్‌గా వచ్చిన వాహనాలు నల్గొండ జిల్లాలోకి వచ్చేసరికి యాక్సిడెంట్లకు గురవుతున్నాయి. అదే విధంగా రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల వల్ల కూడా యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదార్ల మీద పరిస్థితి మరీ దారుణంగా ఉంటున్నది. సమాజాన్ని శాసించగల, శక్తియుక్తులు గల, అపార వృత్తి నైపుణ్యం గల వారు ఎంతో మంది చనిపోతున్నారు. దాని వల్ల దేశానికి, రాష్ట్రానికి ఎక్కువగా నష్టం జరుగుతున్నది. ఇదంతా కేవలం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నది. కాబట్టి వీటిని మనం సరిచేసుకోవలసిన అవసరం ఉంది. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రోడ్లను వెడల్పు చేయటం లేదు. అదే విధంగా జాతీయ రహదారుల్లో ఎక్కడ రోడ్డు లోతుగా ఉంది, ఎక్కడ రోడ్డు సన్నగా ఉంది, ఎక్కడ curves ఉన్నాయి తెలిపే సైన్ బోర్డులు పెట్టడం లేదు. స్టాండర్డ్ డిజైన్స్‌కు అనుగుణంగా మనం రోడ్లను ఎందుకు మార్చలేకపోతున్నామో చెప్పాలి.

ఉ.10.20

అదే విధంగా అర్జంట్ కర్వ్‌ని స్మూత్‌గా పోయే విధంగా ఏ రకంగా ప్రయత్నం చేస్తున్నారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. రోడ్డు సేఫ్టీ మెజర్స్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందా? ఒకవేళ కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ఏ రకమైన సలహాలతో కూడిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా రోడ్డు వైడెనింగ్ విషయంలో బ్రిడ్జెస్, కల్వర్ట్స్ దగ్గర రోడ్డు వైడెన్‌గా కాకుండా నేరోగా ఉంటోంది. వాటికి డబ్బులు కేటాయించి బి.టి. రోడ్డు గాని, సిమెంటు రోడ్డు గాని వేసి, కల్వర్టులు, బ్రిడ్జిలు సమాంతరంగా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా వెహికిల్సు ఎప్పుడో ఎడ్లబండ్లు పోయేవిగా కాకుండా ఎక్కువ స్పీడ్‌తో 100 కిలోమీటర్ల స్పీడుతో 4 వీలర్స్, 6 వీలర్సు, 8 వీలర్సు, 2 వీలర్సు పోతున్నాయి. ఆ డ్రైవర్సును కంట్రోల్ చేస్తూ, హెవీ వెహికిల్సు, లైట్ వెహికిల్సుకు వేర్వేరు దారులను ఇచ్చే

పరిస్థితి ఉందా? అమెరికాలో లాగా డిస్టాంట్ డ్రైవ్, 10 మినిట్స్ , 20 మినిట్స్, 100 కిమీ డ్రైవ్‌లను పెట్టి, ఇంటర్నెట్ కనెక్టెడ్ వాహనాలు మన వద్ద లేవు కాబట్టి వాటిని ఏ విధంగా కంట్రోల్ చేయగలుగుతాము? స్పెషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కు ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి.

ప్రతి వాహనంలో వీడియోలు, రేడియోలు పెట్టుకుని, స్పీడుగా పోతున్నారు. వీరిని ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నారు? వెహికిల్ కండిషన్నును ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నారు? చెక్ చేసిన వాహనాలు ఏ విధంగా ఉన్నాయో తెలియజేయాలి. లారీ డ్రైవ్ చేసే వాళ్లకు, కారు డ్రైవ్ చేసే వాళ్లకు ఒకే పద్ధతిలో లైసెన్సులను జారీ చేస్తున్నారు. దాని వల్ల నష్టపోతాము. నేషనల్ పర్మిట్ ఉన్న వాహనాలు, డ్రైవర్ క్లీనర్ రేషియో వీటి స్టాటిస్టిక్సు ప్రభుత్వం వద్ద ఉన్నాయా? ఫ్రీక్వెంట్ చెకింగ్ మన వ్యవస్థ చేయగలుగుతుందా? దానికి కావలసిన యంత్రాంగం మన వద్ద ఉందా? లైసెన్సు ఇచ్చిన వ్యక్తికి, తర్వాత మార్కెట్‌లో కొత్తగా వచ్చిన వెహికిల్‌కి అనుగుణంగా సర్టిఫికేట్ చూపించి, పర్మిషన్ ఇవ్వగలుగుతున్నామా? ఇవ్వలేకపోవడం వల్ల ...

మిస్టర్ స్పీకర్ : నాగేష్ గారూ, you came very well prepared with lot of suggestions. మీరు మంచి సమాచారంతో వచ్చారు. I would suggest that you write a letter and forward that to the Hon'ble Minister so that as part of road safety measures your advise can be incorporated. ప్రభుత్వం ఏం చెబుతుందో విందాం. Now we will ask the Minister to respond to it.

శ్రీ కె. జానారెడ్డి : ఏమేమి చర్యలు తీసుకున్నారని అడిగితే ..

( టి.ఆర్.ఎస్. పక్షానికి చెందిన గౌ. సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఒకటో రెండో మూడో ప్రశ్నలడిగితే సమాధానం వస్తుంది. మీరు వివరంగా సమాచారంతో వచ్చారని నేనే చెబుతున్నాను కదా. You came well prepared. I have complimented you. This is the right way of doing it but, the Question Hour has limitation. అందుకొరకు మీ డీటెయిల్డు సమాచార సేకరణ వేస్టుగా పోకుండా you please forward that. That will be useful to the Government. We will wait for the Government to react to it మినిస్టరు గారు జవాబు చెప్పేక ... ఒక్క నిముషం వినండి. There is no need for so much of excitement. నాగేష్ గారు అనేక ప్రశ్నలు అడిగేరు. మినిస్టరు గారు అబ్జార్బ్ చేసుకుని సమాధానం చెప్పాలి. Let the Hon'ble Minister give his reply and after that, if there is a need, again you can come back.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, 10 సంవత్సరాలలో జరిగిన ప్రమాదాల సంఖ్య గురించి అడిగేరు. ప్రమాదాలు నివారించడానికి చర్యలు ఏమి తీసుకున్నారంటే అనేక చర్యలని చెప్పాము. కారణం, చాలా చర్యలు ఉన్నాయి. కాని అది సభ్యులు కోరారు కాబట్టి చెబుతున్నాను.

The following measures have been taken to prevent road accidents:

1. District level road safety meetings are conducted on regular basis with Officials of Transco, APSRTC, R&B and Revenue department under the Chairmanship of the concerned Superintendents of Police of the Districts. In the meetings serious studies are made to identify accident prone areas and reasons thereof. The remedial measures

such as warning boards, removal of engineering defects of road are decided and action taken is reviewed regularly.

2. Awareness camps are being conducted frequently to the school going children, auto drivers, lorry drivers and other road users explaining the precautions to be taken to prevent road accidents.

3. Breathe analyzers are issued to the Traffic Police Stations to check vehicle drivers and book them if they are found drunk while driving.

4. Assistance from local TV channels, FM Radio and theaters is taken by the local police to regularly educate the public and create traffic sense to prevent road accidents.

5. Regular Eye checking camps for drivers is being taken up to identify their deficiencies, if any.

6. Installation of traffic signals, road marking, usage of radium points are undertaken at all important junctions and accident prone areas.

7. At national high ways, Patrolling vehicles and EMRI 108 vehicles are being used in bringing the injured to the hospital and saving lives.

8.. Vehicle cranes are made available in several districts to help removal of traffic obstruction.

9. Coordinated efforts with APSRTC and Transport department in booking traffic Rules violators are being done continuously.

10. Coordinated efforts to make the two wheeler drivers wear helmets regularly is taken up.

11. Helping hand from NHA is taken up to educate the road users by issuing pamplets and other like material.

12. Vehicle checking to prevent over loading in carrying of persons or goods transport vehicle is taken up. APSRTC authorities are running more number of buses to prevent over loading of vehicles on busy roads.
13. Joint enforcement work with R.T.O. Officials to prevent the accidents on NH 9 NH 202, Rajiv Rahadari and Nagpur such as High ways patrolling vehicles checking and booking cases under M.V.I Act against the erring drivers to reduce the road accidents and to curb the illicit transport, over load etc.

అధ్యక్షా, ఈ మెజర్సు, చర్యలు అన్నీ తీసుకుంటున్నాము. ఇన్ని చర్యలు ఉన్నాయి కాబట్టి, నా సమాధానంలో తెలియజేయలేదు. సప్లిమెంటరీలో అడిగితే వీలుంటుందని.

తర్వాత, 3వది ట్రోమా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తీసుకున్నారా అని అడిగేరు. ట్రోమా కేంద్రాలు ప్రశ్నలో లేదు. ఇన్ఫర్మేషను తీసుకుని మళ్లీ తెలియజేస్తున్నాను. ట్రోమా కేంద్రాలు మెడికల్ డిపార్టుమెంటుకు సంబంధించినవి. అయినా ఆ డిపార్టుమెంటు నుంచి సమాధానం తెప్పించుకుని సభ్యులకు తెలియజేస్తున్నాను. 6 కేంద్రాలు రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. విశాఖపట్నం, నెల్లూరు, అనంతపూర్, విజయవాడ ప్రాంతాలలో ఉన్నాయి. ఇంకా 9 ప్లస్ 5 మొత్తం 14 కేంద్రాలకు ప్రతిపాదనలు పంపించారు. ఒక్కొక్క ట్రోమా కేంద్రానికి కోటిన్నర రూపాయలు ఖర్చు అవుతుంది. కేంద్ర ప్రభుత్వంలో ఈ స్కీము ఉంది.

ఆ స్కీము ద్వారా ఇవి పొందడానికి అవకాశం ఉంటుంది. మెడికల్ డిపార్టుమెంటు ద్వారా సత్వరం రాష్ట్ర ప్రభుత్వం తెప్పించుకోడానికి కృషి చేస్తుంది. సిద్ధిపేట ప్రాంతంలో, వరంగల్లు, హైదరాబాదు గాంధీ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్సు ప్రతిపాదనల్లో ఉన్నాయి.
ఉ.10.30

వీటన్నితోపాటు రోడ్ ఆక్సిడెంట్స్ జరిగిన తరువాత హోం డిపార్ట్‌మెంట్ చేసే చర్య ఒకటి. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ మరియు అనేక ఇన్‌స్టిట్యూషన్స్ సమన్వయంతో పనిచెయ్యవలసిన అవసరం ఉంటుంది. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు రోడ్ సేఫ్టీ అనే మీటింగ్స్‌తో స్టడీ చేసి ఆ సమన్వయంతో వారి వారి సంస్థల నుండి చెయ్యవలసిన చర్యలు తీసుకుంటున్నారు. సభ్యుడు సూచించినట్లుగా ఆ సూచనలలో భాగంగా అవసరమైనప్పుడు వీళ్లందరితో సమావేశం జరిపి వారి సలహాలు, సూచనలు తీసుకొని రోడ్ యాక్సిడెంట్స్ నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని గౌరవసభ్యులను మనవిచేస్తున్నాను.

డా.కె.నగేష్: అధ్యక్షా, హైదరాబాద్ నుండి ప్రయాణం చేసే వాళ్లు చాలా మంది ఇక్కడే ఉన్నారు. మధ్యలో యాక్సిడెంట్స్ అయితే 100 Km పాయింట్ దగ్గర హైవే సరౌండింగ్స్‌లో అక్కడ ట్రోమా కేర్ సెంటర్స్ ఉన్నట్లయితే యాక్సిడెంట్స్ అయిన వాళ్లను మనం కాపాడుకోగలుగుతాము. డివైడర్స్ లేకుండా రోడ్లు ఉన్నాయి. కాబట్టి సాధ్యమైనంతవరకూ డివైడర్స్ ద్వారా ముందుకు వెళ్లాలి.

మిస్టర్ స్పీకర్: ఆ సూచనలన్నీ పంపించండి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, రోడ్ వైడెనింగ్, రోడ్ డివైడర్స్, రోడ్ డిపార్ట్‌మెంట్ గురించి గౌరవసభ్యులకు తెలియజేశాను. మెడికల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ట్రోమా కేంద్రాలు ఏ ప్రాంతంలో ఏ విధంగా ఉండాలో చెప్పాను. ఈ విషయాలను ఆ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో వాళ్లకు సూచించే ఏర్పాటు చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేసాను. ఈ ట్రోమా కేంద్రాల గురించి ఇప్పుడే డిస్కస్ చేశాను. అవి రోడ్ సెంటర్స్‌లో పెట్టడానికి కుదరదు. ఎక్కడైతే హాస్పిటల్స్ ఉన్నాయో, ఇతర వసతులన్నీ ఆ హాస్పిటల్స్‌లో ఉన్న చోట ఈ ట్రోమా కేంద్రాలు పెట్టి ఎమర్జెన్సీగా అక్కడకి ఈ యాక్సిడెంట్ అయిన వాళ్లను చేర్చవలసి ఉంటుంది. అందుకని ఏ హాస్పటల్ ఆ రూట్‌లో వస్తుందో ఆ హాస్పిటల్ దగ్గర ఈ ట్రోమా కేంద్రాలను ఏర్పాటు చెయ్యడానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ నేషనల్ హైవే దగ్గర ఏ రూట్లలో ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతాయో, ఆ ప్రాంతంలో ఉన్నటువంటి హాస్పిటల్స్ దగ్గర ఈ కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని వైద్య విధాన పరిషత్తుకు, టీచింగ్ హాస్పిటల్స్‌కు తెలియజెయ్యడం జరిగింది.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-1)

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## నెల్లూరు జిల్లా డెల్టా ప్రాంత రైతులకు రెండవ పంటకు నీటి సరఫరా

ప్రశ్న నెం.140-ఎ(7521 – ఒ)

Sri P. Srinivasulu Reddy(Kovuru) - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

(a) Whether the Government intends to supply water to second crop for the delta ryots of Nellore District.

(b) Whether it is a fact that the Government had invited tenders for the works of modernization of Penna Delta and for the Sangam Barrage Project in the said area,

(c) Whether the Government are aware of the fact that the issue of supplying water for the second crop and construction of the said projects are related to each other and

(d) If so, the steps taken in the matter.

**MINISTER FOR MEDIUM AND MAJOR IRRIGATION( SRI PONNALA(LAKSHMAIAH):**

(a) The Irrigation Advisory Board decided to convene another District I.A.B meeting on 11.3.2007 for taking appropriate decision on release of water for second crop in Pennar Delta. Government will take further action as per the decisions and resolutions of the said I.A.B meeting.

(b) Yes, Sir.

(c) Yes, Sir.

(d) The work 'construction of Sangam Barrage' is awarded and agreement is to be concluded with the Agency. The award of 4 packages of Modernization of Pennar Delta is under process. Appropriate steps will be taken by the Government based on the decisions and resolutions of the I.A.B meeting convened on 11.3.2007.

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, నెల్లూరు జిల్లా డెల్టా రైతులకు రెండవ పంటకు నీటి సరఫరా చెయ్యాలాని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా అంటే పెన్నా డెల్టా లో రెండవ పంటకు నీటిని విడుదల చయ్యోడం పై సరైన నిర్ణయం కోసం 11.3.2007వ తేదీన జిల్లా ఐ.ఎ.బి సమావేశాలు మరోమారు ఏర్పాటుచేసి సాగునీటి సలహా మండలి నిర్ణయించడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ ప్రభుత్వ ఉద్దేశ్యాలు అడగడం జరిగింది. దీంట్లో ఫిబ్రవరి, 10వ తేదీన సమావేశాన్ని గౌరవ జిల్లా మంత్రి గారు, జిల్లా కలెక్టర్ గారు, ఇరిగేషన్ అధికారులు, జిల్లా శాసనసభ్యులందరూ కూర్చొని సాగు నీటి సలహా బోర్డ్ సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సోమశిలలో దరిదాపు 24 టి.యం.సిల నీరు ఉన్నటువంటి పరిస్థితులలో రెండవ పంటకు నీరు ఇవ్వాలా, నీరిచ్చే పరిస్థితులలో పెన్నా డెల్టా ఆధునీకరణ కార్యక్రమాలు, సంఘం బ్యారేజ్ కార్యక్రమాలు చేపట్టాలంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆ రోజు సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఆనాడు సమావేశంలో పాల్గొన మంత్రిగారు జిల్లాలో ఉన్న శాసనసభ్యులు వారి వారి అభిప్రాయాలు తెలియజేస్తూ దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 11.3.2007 న మళ్లీ సలహా బోర్డు నిర్ణయంచడానికి ముందు ప్రభుత్వం నుండి పూర్తి సమాచారం సేకరించి ప్రభుత్వం ఏ విధంగా ఈ ప్రాజెక్టులను చేపట్టబోతుంది, విధి విధానాల

గురించి ఆ రోజు చర్చించడం జరిగింది. రెండవ పంటకు నీరు విడుదల చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే సోమశిలలో 24 టి.యం.సిల నీరు ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వర్షాలు పడలేదు. రైతులు నాశనం అయిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత, వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పదవి చేపట్టినతరువాత గత రెండు సంవత్సరాలలో మా జిల్లా రైతాంగం రెండవ పంట కూడా పండించుకునే ప్రయత్నం చేస్తున్నారు. పెన్నా డెల్టా ఏర్పాడి చాలా కాలం అయ్యింది. 20 సంవత్సరాలలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి, ఎంతో మంది ముఖ్యమంత్రులు మారారు. ఎవ్వరూ మా డెల్టా రైతాంగం గురించి మా జిల్లా ప్రజల గురించి పట్టించుకోలేదు. అటువంటి పరిస్థితులలో గౌరవ ముఖ్యమంత్రి గారు 2006 వ సంవత్సరం మే నెలలో మా జిల్లాలో పర్యటించి సంఘం బ్యారేజ్ శంఖుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. పెన్నా డెల్టా ఆధునికీకరణ కార్యక్రమానికి 345 కోట్ల రూపాయలతో శంఖుస్థాపన కార్యక్రమం చేపట్టారు. సంఘం బ్యారేజ్‌కి సంబంధించిన టెండర్ కార్యక్రమాలు పూర్తయ్యాయని, ప్రభుత్వం నుండి అనుమతి కూడా వచ్చిందని మంత్రి గారు తెలియజేశారు. ఈ బ్యారేజ్ నిర్మాణం జరిగితే రెండవ పంటకు నీళ్లు ఇవ్వడానికి ఇబ్బంది ఉండదు. పెన్నా డెల్టా ఆధునికీకరణ కార్యక్రమానికి 345 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేశారు. 200 కోట్ల రూపాయలకు మాత్రమే టెండర్ షెడ్యూల్ నిర్ణయించారు. ఇంకా పూర్తి ఒప్పందం కుదుర్చుకోవలసిన అవసరం ఉంది. రెండవ పంటకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితులలో రైతులు లక్షల రూపాయలు నష్టపోతారు. పెన్నా డెల్టా ఆధునీకరణ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు మా డెల్టా రైతాంగానికి ఒక వరప్రసాదాన్ని సమర్పించారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పెన్నా డెల్టా ఆధునీకరణ కార్యక్రమాలు చాలా ఇంపార్టెంట్ కార్యక్రమాలు సార్. ఇది భావితరాలకు ఉపయోగపడే ఒక బృహత్తర కార్యక్రమం సార్. ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం ఉందని జిల్లాలో ఉన్న శాసనసభ్యులందరూ కోరుతున్నారు. పనులు చెయ్యడంలో జాప్యం నిర్వహిస్తే రైతులు రెండవ పంట నష్టపోతారు. కాబట్టి ఖచ్చితమైన సమాచారం తెలియజెయ్యాలి, విధివిధానాలు తెలియజెయ్యాలి. ఎప్పటి నుండి పనులు చేపడతారో మంత్రి గారు చెప్పాలి. బ్రాంచ్ కెనాల్ కోసం టెండర్స్‌నిర్వహించకపోతే పూర్తి స్థాయిలోపెన్నా డెల్టా ఆధునీకరణ కార్యక్రమం ఏ విధంగా చేస్తారు? ప్రత్యేకమైన కమిటీని పంపిస్తామని చెప్పారు, ఎప్పుడు పంపిస్తారు?అసలు బ్రాంచ్ కెనాల్ కోసం కమిటీ పంపించవలసిన అవసరం ఉందా? ఈరోజు జిల్లాలో ఉన్నటువంటి రైతాంగం, అందరూ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే సహకరించడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, చాలా కాలం తరువాత ఈ ఆధునీకరణ కార్యక్రమాలతో రైతులను ఆదుకోవాలని ఈ ప్రభుత్వం ఉద్దేశించి 2005లో అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకూ టెండర్ ప్రాసెస్ పూర్తి అయ్యింది. సంఘం బ్యారేజ్, 4 ప్యాకేజ్‌లు ఈ మాడ్రనైజేషన్ కార్యక్రమంలో భాగంగా పూర్తి కావించబడ్డాయి. సంఘం బ్యారేజ్ విషయంలో ఇప్పటికే ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకోమని ఆదేశాలు ఇచ్చింది. మిగతా నాలుగు ప్యాకేజీలలో సెక్రటరీస్ కమిటీ 12వ తేదీన తుది నిర్ణయం తీసుకుంది. వెనువెంటనే ఒప్పందాలు ఏర్పరచుకోడానికి అవకాశం ఉంటుంది. ఖరీఫ్ కాలంలో మార్చి 31 వరకు నీళ్లు ఇవ్వవలసిన అవసరం ఉంది కాబట్టి ఏప్రిల్ నుండి ఈ కార్యక్రమాలు మొదలుపెట్టాలనే తలంపుతో ఈ ఆధునీకరణ కార్యక్రమం వెంటనే చేపట్టాలని ఒప్పందాలు, శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది.

ఉ. 10 . 40

ఈ లోగా ఐఎంఇ మీటింగ్‌లో గౌరవసభ్యులు ఇంకా ఇతర మిత్రుల అభిప్రాయాలను తెలుసుకోవాలని మేము కోరుతున్నాము . ఈ 11 వ తేదీ మీటింగ్‌లో వివరాలు చర్చించడం జరుగుతుంది . ఏది ఏమైనా ప్రభుత్వం ఈ ఆధునీకరణ కార్యక్రమం ఆటంకం లేకుండా కొనసాగించాలని తలంపుతో ఉన్నాము. గౌరవ శాసనసభ్యుల అభిప్రాయాలు ఐఎంఇ ద్వారా తెలుసుకోవాలనే కోరికతో ఉన్నాము తప్ప మరొకటి కారు. ఈ కార్యక్రమాలు వెంటనే చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము .

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు నెల్లూరుజిల్లాలో పెన్నారు డెల్టా ద్వాకా రెండవ పంటకు నీటివిషయం, మోడరనైజేషన్ విషయంలో సమాధానం చెప్పారు . ఈపెన్నారు డెల్టా సిస్టం ఆర్థర్ కాటన్ గోదావరి, కృష్ణా, పెన్నా డెల్టాలు మూడు ఒకేసారి చేశారు . 128 సంవత్సరాల క్రితం ఆర్థర్ కాటన్ చేసిన ఈ ప్రాజక్టు వలన 100 సంవత్సరాలు దాటినా కృష్ణా, గోదావరి మోడరనైజేషన్ చేయడం జరిగింది . పెన్నారు డెల్టా ఇంతవరకు మోడరనైజేషన్ చేయలేదని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిన తరువాత వెంటనే స్పందించి నెల్లూరు జిల్లాలోని పెన్నారు డెల్టా సిస్టం, సంగం, నెల్లూరు ఆనకట్ట మెడరనైజేషన్, పెన్నారు డెల్టాసిస్టం చేయాలని ఆదేశాలు ఇవ్వడం, తదనుగుణంగా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి . మంత్రిగారు చెప్పినట్లు సంగం డెల్టా ఎస్టిమేట్ అయింది, టెండరు ప్రాసెస్ అయింది, ఎగ్జిక్యూషన్ చేసి టెండర్లు చేశారు . అదే నాలుగవ ప్యాకేజ్‌లో పెన్నారు డెల్టా మోడరనైజేషన్, కెనాల్ సిస్టంలకు ఇప్పుడు టెండర్స్ ప్రాసెస్ చేయడం జరిగింది . కానీ ఇందులో పెన్నారు డెల్టాలో అంతర్భాగమైన నెల్లూరు బ్యారేజ్‌ను ఇందులో ప్రస్తావించలేదు . నెల్లూరు బ్యారేజ్ కట్టకుండా క్రింద ఉన్న కెనాల్స్ సిస్టంను మోడరనైజేషన్ చేయడం సరైన పద్ధతి కాదు . మంత్రిగారికి అధికారులు సమాచారం ఇచ్చారో లేదో నాకు తెలియదు గానీ పెన్నారు డెల్టా మోడరనైజేషన్‌లో , సంగం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్ కూడా అంతర్భాగం . కాబట్టి నెల్లూరు బ్యారేజ్ గురించి కూడా మంత్రిగారు వివరించాలి . అక్కడ సెకండ్ క్రాప్ విషయంలో చాలా ఆందోళన ఉంది . రైన్‌ఫాల్ షార్టేజ్ వలన మొదటి పంట దెబ్బతింది . రెండవ పంటకు నీళ్లు ఇస్తారా లేదా అనే విషయంలో రైతులు ఆందోళనతో వున్నారు . సోమశిల రిజర్వాయరులో 25 టిఎంసి వాటర్‌కు గాను త్రాగునీటికి పోగా మాకు మిగిలేది 12 13 టిఎంసి తప్ప ఎక్కువ లేదు . దీనిలో సెకండ్ క్రాప్‌కు మీరు కొంత ఇవ్వగలరా ? సెకండ్ క్రాప్ ఇవ్వడానికి ఇప్పుడు మంజూరుచేసిన పనులు చేయడం గానీ, యాక్షన్ ప్లాన్ షెడ్యూల్ ఇచ్చి సెకండ్ క్రాప్ ఇవ్వడం గురించి మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పాలి . వారు చెప్పినదాంట్లో కొంత కాంట్రవర్సీ ఉంది . మంత్రిగారు సెకండ్ క్రాప్ విషయంలో , 11 వ తేదీన జిల్లా శాసనసభ్యుల నిర్ణయం తీసుకోవాలి అన్నారు . నేను దానిని వ్యతిరేకించను, అసలు సెకండ్ క్రాప్ ఇవ్వడానికి ఉందని అంటే, సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంటుంది . నీళ్లు ఉన్నాయి, ఇవ్వాలని చెప్పగలము . ఆ అవకాశం ఉందా లేదా ? మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి .

శ్రీమతి కె . ప్రభావతమ్మ (రాజంపేట): అధ్యక్షా, .......

మిస్టర్ స్పీకర్ ః ప్రభావతమ్మగారూ, మీరు చాలా సీనియర్ సభ్యు లు . క్వశ్చనవర్ ఏ విధంగా ఉపయోగించుకోవాలో చెప్పండి .

శ్రీమతి కె . ప్రభావతమ్మ ః అధ్యక్షా, క్వశ్చన్ మాత్రం అడుగుతాను . ఉపన్యాసం చెప్పను . పెన్నా డెల్టా గురించి రకరకాలుగా మాట్లాడుతున్నారు . వీటన్నింటికీ మూలం సోమశిల రిజర్వాయరు నీళ్లు నిలవాలంటే కడప జిల్లాలో 4 మండలాల్లో 105 గ్రామాలు మునిగాయి . ఇంకా 6, 7 గ్రామాలకు డబ్బులు ఇవ్వాల్సి ఉంది . మా గ్జిమం లెవెల్ పెట్టాలంటే నాకున్న సమాచారం ప్రకారం 1 టిఎంసికి సుమారుగా రు . 50 కోట్లు కావలసి ఉంటుంది . ఆ విధంగా కావాలంటే 6 గ్రామాల వారికి ఇవ్వాలిన డబ్బు ఇచ్చి 0సెటిల్ చేస్తే చేసుకోవచ్చు . ఆ విధంగా చేస్తే సమస్య తీరుతుంది . ఎప్పటిలోగా ఈ సమస్యలు తీరుస్తారు ?

శ్రీ పి . శ్రీనివాసులు రెడ్డి ః అధ్యక్షా, తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది 11 వ తేదీ శాసనసభ్యులతో చర్చిస్తామని అన్నారు . దానికంటే ముందు ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన విధానం చేసి మాకు తెలియజేయాలి . కావాలంటే 11వ తేదీ సాగునీటి సలహా బోర్డు సమావేశం ఏర్పాటుచేసుకుని మీరు, మరి జిల్లా మంత్రిగారు, జిల్లా ఇన్‌చార్జి మంత్రిగారు , ఇరిగేషన్ అధికారులను పిలిపించి శాసనసభ్యులతో కూడా సమావేశం ఏర్పాటు చేసి వారి వారి అభిప్రాయాలు చెప్పుకుని, దీనిపై నిర్దిష్టమైన కార్యక్రమం చేపట్టండి .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, గౌరవసభ్యులు రామనారాయణ రెడ్డిగారు, నెల్లూరు ఆనకట్ట విషయం ప్రస్తావించారు . దానికి సంబంధించి ఎస్టిమేట్స్ తయారయినాయి . ప్రభుత్వ పరిశీలనలో ఉంది . త్వరలోనే ఎడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ చేసి , టెండర్లు పిలిచే ఆలోచన ప్రభుత్వానికి ఉంది . అది కూడా ఇందులో భాగం కాబట్టి అదేకాలంలో పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో ఉంది . గౌరవ శాసనసభ్యురాలు ప్రభావతమ్మగారు సోమశిల మ్యాగ్జిమం స్టోరేజ్ విషయం ప్రస్తావించారు . మ్యాగ్జిమం స్టోరేజ్ కెపాసిటీ 78 టిఎంసి, ప్రస్తుతం 54 టిఎంసి సోరేజ్ ఉంది . ఇంకా 26 టిఎంసి స్టోరేజ్ కొరకు వారు చెప్పినట్లుగా ఆ 5, 6 గ్రామాలను సమస్యలు పరిష్కారం చేయాలి . గౌరవసభ్యులు శ్రీనివాసులు రెడ్డిగారు అడిగినదానికి, ఈ విషయంలో శాసనసభ్యుల అభిప్రాయాలు తెలుసుకోవడం అవసరమని మేము భావిస్తున్నాము . వారు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ప్రారంభించమని అంటున్నారు . ప్రభుత్వం, పనులు వెంటనే చేపట్టాలనే ఆలోచనలో ఉందని నేను ఇంతకుముందే ప్రకటించాను . నేను ఈ వివరాలన్నింటనీ 11వ తేదీ, సంబంధిత శాసనసభ్యులతో మీటింగ్ పెడతాను. ఒకటి క్రాప్‌కు నీటిని వాడుకునే విషయం, గౌరవ సభ్యులు ప్రస్తావించిన పనులకు సంబంధించి ప్రభుత్వ విధానం తెలపడానికి, వారి అభిప్రాయం తెలుసుకుని దానిపై ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకునేందుకు ఆ సమావేశం ఏర్పాటుచేస్తున్నాము .

## ఆదిలాబాద్, ఉట్నూర్ మండలంలో ఫిల్టర్‌బెడ్ నిర్మాణం

ప్రశ్న నెం.140-బి(7519-పి)

Sri A. Govind Naik (Khanapur)- Will the minister for Rural Development, Rural Water Supply, Employment Generation be pleased to state:

a) Whether it is a fact that the proposal to construct Filter Bed with five crore rupees in Utnoor Mandal in Adilabad District is pending with the Government; and

b) If so, whether the Government will take necessary steps to complete it immediately?

**MINISTER FOR RURAL DEVELOPMEN (SRI D. SRINIVAS):**

(a) & (b) Proposal for the work 'CPWS' Scheme to Utnoor and 11 other habitations in Utnoor Mandal' at a cost of Rs. 3.5 crores is under examination.

శ్రీ ఎ . గోవింద నాయక్ : స్పీకర్ సర్ . ఈ రోజు రెండు షార్ట్ నోటీసు క్వశ్చన్స్ కూడా సెభాష్ అనిపించుకునే విధంగా చర్చ జరిగింది . ఉట్నూరు ఏజెన్సీ ఏరియాలో త్రాగునీటి సమస్య ఉంది . ఏజెన్సీ ఏరియాలలో డ్రింకింగ్ వాటర్ సమస్య ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు . ఇది 11 గ్రామాలకు సంబంధించిన ఇస్యూ . ఏదైనా ఏజెన్సీ గ్రామం ఉంటే దానికి సుమారు 20, 25 వరకు శివారు గ్రామాలు ఉంటాయి . ఆ గ్రామాలకు మరి ఉట్నూరు ఐటిడిఏ ఉంది . అక్కడ ఒక ఐఏఎస్ అధికారి ఉన్నారు.. సబ్ కలక్టరు, తదితర అధికారులందరూ ఉన్నారు . వాటర్ ఫిల్టర్ బెడ్స్‌కు సంబంధించి వాటర్ ప్యూరిఫై చేసుకోడానికి మరి గిరిజనులు బాటిల్ రు 12 లు పెట్టి కొనుగోలు చేయలేరు . కాబట్టి దీనిని అతిత్వరగా చేయాల్సిన అవసరం ఉంది . ఇంకొక విషయం ఇక్కడ మనవి చేయాల్సి ఉంది. ఏజెన్సీ ఏరియాలోని అన్నిగ్రామాలలో ఈ త్రాగునీటి ట్యాంకర్లు కట్టారు . ఆ పని ఐపోయిన తరువాత ట్యాంకర్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చారు . ఒక్కొక్క ట్యాంకరుకు సుమారు రు . 1 కోటి వరకు ఖర్చుచేసినా ప్రజలు నీళ్ల త్రాగే పరిస్థితిలో లేరు . కం .

ఉ.10.50

ఒక్క మోటారు కాలిపోయినా, ఆ గ్రామ సర్పంచ్ దానిని రిపేర్ చేయించి నీరందించిన పరిస్థితి లేదు. గ్రామంలో ఎప్పుడైనా ఒక చిన్న పైపు పగిలిపోతే దానిని రిపేర్ చేయించి నీటిని అందించే పరిస్థితి లేదు. ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్‌కు ప్రత్యేకంగా ఆఫీసర్లు వున్నారు. అందువల్ల వీటి మెయిన్టెనెన్స్‌ను గ్రామ పంచాయతీలకు అప్పగించకుండా ఆ డిపార్ట్‌మెంట్ ద్వారానే మంచి నీటి సరఫరా చేయించినట్లయితే బాగుంటుందని మనవి చేస్తూ, ప్రభుత్వం దీనిపైన స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, ఉట్నూరు గిరిజన ప్రాంతమే కాకుండా ఆదిలాబాదు జిల్లాలోని అటవీ ప్రాంతంలో వున్నది. ఉట్నూరు మండల హెడ్ క్వార్టర్స్ కూడా వాస్తవంగా 50 శాతం జనాభాకు కూడా మంచినీటి సౌకర్యాన్ని కలిగించే పరిస్థితులలో లేదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అందుకోసం ఉట్నూరు తోపాటుగా మరొక 11 హాబిటేషన్లకు సి.పి.డబ్ల్యు.ఎ. స్కీమ్‌ను రు.3.5 కోట్లతో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన

ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ప్రభుత్వం కూడా దీనిని ఎగ్జామిన్ చేసి ఫైనలైజ్ చేసింది. తొందరలోనే ఏదో ఒక స్కీమ్‌లో డబ్బు కేటాయించడం జరుగుతుంది, టేకప్ చేయడం కూడా జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్‌కు ఎటువంటి ఇబ్బందీ లేకుండా రానున్న సంవత్సరాలలో టేకప్ చేస్తామనే విశ్వాసం నాకుంది.

ఇంకొక విషయం, ఈ ప్రశ్నతో సంబంధం లేదు కాని, గౌరవ శాసన సభ్యులు ఆ అంశాన్ని లేవనెత్తారు కాబట్టి చెబుతున్నాను. గ్రామంలో ఒ.హెచ్.ఎస్.ఆర్.ను నిర్మించి, స్కీమ్‌ను స్టార్ట్ చేసి గ్రామ పంచాయతీలకు అప్పజెబుతున్నారు కాని గ్రామ పంచాయతీలు వాటిని మెయిన్టెయిన్ చేయలేకపోతున్నాయని, ఏ ఒక్క స్కీమూ సరిగా ఫంక్షన్ కావడం లేదని అన్నారు. ఇది డివొల్యూషన్ ఆఫ్ పవర్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేసి అప్పగించే వరకే పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ బాధ్యత. ఆ తరువాత గ్రామ పంచాయతీలు టేకోవర్ చేసుకోవాలి. నిర్వహణకయ్యే ఖర్చును గ్రామ పంచాయతీయే పెట్టుకోవాలి. సూపర్‌విజన్ మాత్రం సంబంధిత అధికారులు చేస్తారు తప్ప మిగిలిన మెయిన్టెనెన్స్ అంతా గ్రామ పంచాయతీలే చూసుకోవాలి. డివొల్యూషన్ ఆఫ్ పవర్స్‌లో భాగంగానే గ్రామ పంచాయతీలకు అధికారాలను ఇవ్వడం జరిగింది. మన కోరిక మేరకే ఆ విధంగా ఇవ్వడం జరిగింది. దానికి కావలసిన అసిస్టెన్స్‌ను ప్రభుత్వ పరంగా ఫుల్‌గా ఇస్తున్నాము. ఓనర్‌షిప్, పొసెసివ్‌నెస్ అనే ఫీలింగ్ ప్రజలలో వుండాలి కాబట్టి గ్రామస్తులు మెయిన్టెయిన్ చేసుకుంటే బాగుంటుంది కాబట్టి వారిని మోటివేట్ చేసే ప్రయత్నం శాసన సభ్యులు చేయాలి.

MR.SPEAKER: We clubbed one question with Call Attention. So, this is Call Attention regarding non-spending of amount for the welfare of Archakas and other staff of temples in the State as per guidelines of Supreme Court.

Minister Garu, you have a statement on that.

## 74వ నియమము క్రింద ప్రభుత్వం దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల అంశము

## " సుప్రీం కోర్టు మార్గదర్శక సూత్రాల ప్రకారం రాష్ట్రంలోని దేవస్థాన అర్చకులు, ఇతర సిబ్బంది సంక్షేమం కొరకు డబ్బును వెచ్చించకపోవడం గురించి"

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, దేవాలయాల నిర్వహణలో అర్చకులు, తదితర ఉద్యోగుల ప్రధాన పాత్రను పరిగణనలోకి తీసుకుని, వారి సంక్షేమం నిమిత్తం, రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలను ప్రారంభించింది. " ఆంధ్రప్రదేశ్ దేవాదాయ అర్చకుల, తదితర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు " అనే ఒక ప్రత్యేక ట్రస్టును ఏర్పాటు చేయడమైంది. " ఆంధ్రప్రదేశ్ దేవాదాయ అర్చకుల, తదితర ఉద్యోగుల నిధి " అనే ఒక కార్పస్ నిధిని ఏర్పాటు చేయడమైంది. వీటిని భారత సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఏర్పాటు చేయడమైంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాల అర్చకులు, తదితర ఉద్యోగులకు సంక్షేమ పథకాలను ప్రారంభించవలెయునని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ తేదీ వరకూ సంక్షేమ నిధిలో రు.54 కోట్లు లభ్యంగా వున్నాయి. ఈ కార్పస్ మీద వచ్చే వడ్డీని అర్చకులు, తదితర ఉద్యోగుల ఇండ్ల నిర్మాణం నిమిత్తం రుణాలను ఇవ్వడానికి, పెండ్లిండ్లు చేయడానికి, వైద్య, ఆర్థిక సహాయాలకు, అంత్యక్రియల ఖర్చులకు, పునశ్చరణ తరగతులకు హాజరు కావడానికి, తదితర

సంక్షేమ కార్యకలాపాల వంటి వాటికి వినియోగించడమవుతున్నది.  గత 4 సంవత్సరాలలో సుమారు 1.45 కోట్ల మొత్తాన్ని అర్చకులకు, వివిధ ఉద్యోగులకు పంపిణీ చేయడమయింది.

పెండ్లి నిమిత్తం రుణాల ద్వారా 208 కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 118 కుటుంబాలు వైద్య సహాయాన్ని వినియోగించుకున్నాయి.  వారి కుటుంబ సభ్యులలో ఒకరి మరణానికి ఎక్స్‌గ్రేషియాగా 248 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందింది.  ఇండ్ల నిర్మాణం నిమిత్తం 3 కుటుంబాలు రుణాలను వినియోగించుకునాయి.  పునశ్చరణ కోర్సులకు హాజరయ్యే నిమిత్తం వివిధ అర్చకులు ఉద్యోగులకు సుమారు రు.7 లక్షల మొత్తాన్ని ఇవ్వడమయింది.

రాష్ట్ర ప్రభుత్వంలోని ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్య సదుపాయాలను కల్పించడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది.  ఒక్కొక్కరికి రు.25,000 ల గరిష్ట పరిమితితో అర్హులైన వ్యక్తులందరికీ పెండ్లి అడ్వాన్సును మంజూరు చేయడమవుతున్నది.

అదనంగా, ఈ వర్తమాన సంవత్సరం నుండి ఈ క్రింది సంక్షేమ చర్యలను సమకూర్చడానికి ట్రస్టు ఒక నిర్ణయం తీసుకున్నది.

1. అర్చకులు, తదితర ఉద్యోగులకు క్వార్టర్లు
2. గృహ నిర్మాణ రుణాలను కల్పించడం,
3. పునశ్చరణ కోర్సులను ఏర్పాటు చేయడం,
4. విద్యాపరమయిన సహాయం, ఉపకార వేతనాలను సమకూర్చడం,
5. గ్రూప్ ఇన్‌సూరెన్స్‌ను విస్తరింపజేయడం
6. వృద్ధులు, వికలాంగులకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడం
7. వితంతువులు, లేదా విద్యావంతులైన నిరుద్యోగులకు పునరావాసం
8. ఆగమ పుస్తకాల ప్రచురణ

అర్చకులు, ఉద్యోగుల కోసం 12 బ్యాచ్‌లలో పునశ్చరణ కోర్సులను నిర్వహించడం జరిగింది. దేవాలయాలలో పని చేస్తున్న వివిధ ఉద్యోగుల సామర్థ్యం, సమర్థతలను పెంచడానికి దీనిని రెగ్యులరు ప్రాతిపదికన కొనసాగించాలని ప్రతిపాదించడమయింది.

స్వల్ప ఆదాయంతో అనేక దేవాలయాలు వున్నాయని, ఇది అర్చకులు, ఇతర ఉద్యోగులు వారి జీవనోపాధిని పొందడంలోనూ, ఈ దేవాలయాల్లో సాంప్రదాయ ఆచార సంబంధ క్రియలను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే వాస్తవాన్ని గుర్తిస్తూ, " ధూప దీప నైవేద్యం " అని పిలిచే ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించడమయింది.  ఒక్కో దేవాలయానికి నెలకు రు.2500/- చొప్పున ఇవ్వడమవుతున్నది.  ఇందులో అర్చకుని జీతం కోసం రు.1500/-, " ధూప దీప నైవేద్యం " కోసం రు.1000/- మొత్తం చేరి వుంది.  మొదటి దశలో ఈ కార్యక్రమాన్ని 2016 దేవాలయాలకు వర్తింప చేయడమయింది.

సంప్రదాయక ఆగమ శాస్త్రాలలో తదుపరి విద్య అవకాశాలు, శిక్షణలను సమకూర్చడానికి వీలుగా, ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక జిల్లాలలో 16 '' ఆగమ శాస్త్ర పాఠశాలలను '' మంజూరు చేసింది. ఇది అర్చకులుగా వారి జీవితాలను కొనసాగించాలని భావిస్తున్న ఆయా వ్యక్తులకు ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

వేదాలలో ఉన్నత విద్య, పరిశోధనల కోసం సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేసేందుకు, తిరుమలలో టిటిడి ఒక వేదిక్ విశ్వవిద్యాలయాన్ని కూడా నెలకొల్పింది.

మొత్తం మీద పురాతన వారసత్వ సంస్కృతిని దేవాలయాల ద్వారా పరిరక్షించడమే కాకుండా, ఈ దేవాలయాలలో పని చేస్తున్న అర్చకులు, ఇతర ఉద్యోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కూడా ప్రభుత్వం కట్టుబడి వుంది.

శ్రీ డి.శ్రీధర్ బాబు (మంథని) : అధ్యక్షా, చాలా రోజుల నుంచి అన్ని వర్గాల వారూ కోరుతున్నట్లుగా, అర్చకుల సమస్యల పరిష్కారం గురించి, లోక కళ్యాణమే తమ జీవిత ధ్యేయమనే ఆలోచనతో, ముందుకు నడుస్తున్న అర్చకుల పరిస్థితిని ఇప్పటికైనా గౌరవ మంత్రి గారు అర్థం చేసుకుని, వారి సమస్యలకు మోక్షం కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని వారిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

రూల్ 74 క్రింద మంత్రిగారు వివరణను ఇవ్వడం జరిగింది. వారి వివరణను చూస్తే, ఖచ్చితంగా అర్చకులకు మేలు జరుగుతోంది, ఈ ప్రశ్న ఎందుకని చాలా మంది ఆలోచన చేస్తారు. కాని అవి కేవలం మాటల వరకు మాత్రమే పరిమితమవుతున్నాయి కాని అర్చకులకు ఏ మేలూ జరగడం లేదని చాలా సార్లు వివిధ అర్చక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది, ఇతర మిత్రులు ఈ శాసన సభలో వున్న చాలా మంది శాసన సభ్యులు కూడా ఇక్కడ ఆవేదనను వ్యక్తం చేయడం జరిగింది. ఎందుకంటే దేవాలయానికి వెళ్లినపుడు మాకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురవుతోంది. చాలా తక్కువ మంది నాస్తికులు వుంటారు కాని, అధిక సంఖ్యాకులు మాత్రం దేవాలయాలకు వెళతారు. ఒక శాసన సభ్యుడు గుడికి వెళితే సహజంగానే వారి సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వాటిని మా దృష్టికి తీసుకువస్తారు. చాలా సార్లు మా దగ్గరకు అర్చకుల ప్రతినిధులు రావడం జరిగింది, తమరి వద్దకు కూడా వారు చాలా సార్లు రావడం జరిగింది, ముఖ్యమంత్రి గారి దగ్గరకు కూడా మేము వారిని తీసుకువెళ్లడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధిని ఎవరూ శంకించడం లేదు. వారు అధికారులను పిలిచి చాలా సార్లు చెప్పడం జరిగింది. గౌరవ దేవాదాయ శాఖా మంత్రి గారికి కూడా చెప్పడం జరిగింది, వారు కూడా చాలా సానుకూలంగా ఈ సమస్యను పరిష్కారం చేద్దామని చెబుతున్నారు కాని ఏ లోపాలు వున్నాయో తెలియదు, లేక గౌరవ మంత్రి గారు చెప్పినా అధికారులు పనిచేయడం లేదో తెలియదు. ఎందుకంటే చట్టానికి సవరణ తీసుకు రావడానికి వీలుగా ఏ సిఫార్సులు చేస్తే బాగుంటుందో చూసి, ఏ విధంగా చేయాలో ఆలోచించి, ఒక బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టాల్సి వుండగా వారు ఆ విధంగా చేయడం లేదు. మంత్రి గారికి వంద పనులు వుంటాయి.

( బెల్ )

సర్, మీరు మాకు టైమ్ ఇవ్వాలి. మెడికల్ అండ్ హెల్త్ మీద ఒక క్వశ్చన్ వచ్చినపుడు పూర్తి స్థాయిలో ఒక గంట సపు మనం చర్చించడం జరిగింది. లోక కళ్యాణం గురించి ఆలోచన చేసే వారికి, వారి కళ్యాణం గురించే మనం ఆలోచన చేయడం లేదనే భావన వారికి కలుగుతుంది కాబట్టి, ఆ విధంగా కాకుండా దయచేసి కొంచం ఎక్కువ సమయాన్ని ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.11.00

మీ ప్రమేయంతో ఈ చట్ట సభలో, ఈ బడ్జెట్ సెషన్‌లోనే అమెండ్‌మెంట్‌ను బిల్ రూపంలో ఖచ్చితంగా తీసుకువస్తామని మంత్రిగారు సమాధానం చెప్పే వరకూ మీరు సమయం ఇవ్వాలి. చాలా మంది సభ్యులు గతంలో కూడా వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మనకందరికీ తెలుసు, గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయినప్పటికీ దేవాదాయ శాఖను వారు ఏ మాత్రమూ మరచిపోకుండా కార్యక్రమాలు చేస్తున్నారు. జీర్ణ దేవాలయాలయాలలో దీపాలు వుంటే రాష్ట్రంలో అతివృష్టి కాని, అనావృష్టి కాని, పీడలు కాని వుండవు, దేశం సుభిక్షంగా వుంటుంది, ప్రజలు సుభిక్షంగా వుంటారని గురువులు, పరమహంస పరివ్రాజకులు వ్యాఖ్యానిస్తూ వుంటారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక పక్కన '' ధూప దీప నైవేద్యం ''కార్యక్రమం మొదలు పెట్టడం, ఇంకొక ప్రక్కన వారి సంక్షేమానికి సంబంధించిన అమెండ్‌మెంట్స్‌ను తీసకురావాలని ఖచ్చితమైన నిర్ణయంతో వుండడం జరిగింది. ఇదిలా వుండగా ఇందులో రెండు అంశాలు క్లబ్ అయి వున్నాయి. (1) జీతాలు, (2) సంక్షేమ నిధి. 1987లో ఆనాడు వున్న తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ద్వారా అర్చకులకు, పురోహితులకు పూర్తి స్థాయిలో ఏ విధంగా అన్యాయం జరిగిందో అందరికీ తెలిసిన విషయమే. ఈ చట్ట సవరణ తీసుకురావాలని వారు చేసిన విజ్ఞాపన మేరకు సుప్రీం కోర్టు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఆ ఆదేశాల ప్రకారంగా సంక్షేమ నిధిని పెట్టడం జరిగింది. సంక్షేమ నిధిలో చాలా వరకూ ఏ ఏ కారణాలను తీసుకోవాలి, అందులో ఏ ఏ లాభాలను చేకూరుస్తున్నారనే అంశాలను మంత్రి గారు చెప్పారు.

రు.75 కోట్లతో ఒక కార్పస్ ఫండ్‌ను జమ చేయమంటే, 10 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రు.75 కోట్ల కార్పస్ ఫండ్‌ను జమ చేయలేని పరిస్థితులలో మన దేవాదాయ శాఖ అధికారులు వున్నారంటే అది ఎంత బాధాకరమైన విషయమో ఆలోచించాల్సిందిగా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే, దేవాదాయ శాఖను అధికారులు చిన్న చూపు చూస్తున్నారు. ఇదేదో చాలా చిన్న డిపార్టుమెంట్, మేము చేసేదేముందిలే అనే తప్పుడు ఆలోచనతో ముందుకు పోతున్నారు కాబట్టి ....

MR.SPEAKER: Do you ask for an amendment?

SRI D.SRIDHAR BABU: Sir, I would like to project all the problems faced by Archakas for the last ten years. సంక్షేమ నిధిలో ఇన్సూరెన్స్ కూడా వుండాలని చెప్పినప్పటికీ, ఇంత వరకూ ఆ స్కీమ్‌ను ప్రవేశ పెట్టలేదు. అర్చకుల నుంచి దరఖాస్తులను, ఫొటోలనూ చాలా వరకూ సేకరించారు. హౌజింగ్ లోన్స్‌కు సంబంధించి ఇప్పటి వరకూ కేవలం రు.30,000 మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఇందులో పెన్షన్ మాట లేదు. పెన్షన్, ఇన్సూరెన్స్ స్కీమ్, హౌజింగ్ లోన్స్‌లో రు.30,000 వరకూ పరిమితి వుండడం అనే చిన్న చిన్న తప్పిదాలు వున్నాయి. నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అర్చకులు అప్లికేషన్ పెడితే ఏదో వంకతో వారికి లోన్లు ఇవ్వకుండా, వారి అప్లికేషన్లను చాలా వరకూ రిజక్ట్ చేయడం జరుగుతోంది. వారికున్న పేదరికాన్ని, ప్రత్యేకమైన పరిస్థితులనూ గమనించి, నిబంధనలలో మార్పులు తీసుకువచ్చి, రుణాన్ని కోరిన ప్రతి అర్చకునికీ కార్పస్ ఫండ్ ద్వారా రుణాన్ని ఇచ్చినట్లయితే వారికి ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది. పైగా వారి జీతాలతో ముడి పెడుతున్నారు. జీతాలతో ముడిపెట్టకుండా అర్చకుల అవసరాలను దృష్టిలో వుంచుకుని కార్యక్రమాలను చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లక్ష మందికి పైబడి అర్చకులు, 30,000 మంది ఉద్యోగులు ఈ రాష్ట్రంలో వుండగా, ఈ నిధి ద్వారా ఎంత మందికి సహాయాన్ని అందించారంటే, 113 మందికి వైద్య సదుపాయం కల్పించడం జరిగిందని, పెళ్లిళ్ల నిమిత్తం సహాయం 208 కుటుంబాల వారికి, మరణించిన సందర్భంలో ఎక్స్‌గ్రేషియాను 248 మందికి అందించడం జరిగిందని గౌర మంత్రి గారు వారి సమాధానంలో చెప్పడం జరిగింది. దానిని బట్టి మీరే ఆలోచన చేయండి, ఎంత మందికి ఈ నిధి ద్వారా సహాయం అందిందో.

ఇక రెండో విషయం ఏమిటంటే, జీతాల విషయం. అధ్యక్షా, చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో వారి జీవన విధానం నడుస్తోంది. ఆలోయాలలో వున్న అర్చకులు జీతాలు లేకుండా అలమటిస్తున్నారు. జీవనోపాధికై వారు ఆలయాలను విడిచిపెడుతుండడం వల్ల ఆలయాలు చాలా వరకూ మూత పడిపోతున్నాయి. 6 (బి) క్యాటగిరీలో అర్చకులకు జీతాలు ఇస్తామని అన్నారు. గౌరవ మంత్రి గారి ఆన్సర్ చూస్తే, అన్నిటికీ ' నో ' అని చెప్పారు. రు.4000 జీతం పూర్తి స్థాయిలో అందరికీ చేరడం లేదు. మీరు చెప్పిన ప్రకారంగా రు.4,290 కనీస వేతన స్కేల్‌ను అర్చకులకు ఫిక్స్ చేయాల్సిందిగా కోరుతున్నారు కాని అది ఫిక్స్ కావడం లేదు. 2300 మంది అర్చకులు వుండగా, కేవలం 400 మందికి మాత్రమే జీతాలను ఇస్తున్నారు.

జీతాల విషయంలో, చాలా మంది చాలా పేదరికంలో వున్నారు కాబట్టి వారికి 30 శాతం హుండీ వసూళ్ల నుంచి జీతాలను ఇవ్వాలనే డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. సుప్రీం కోర్టు ఆదేశాలను ఇచ్చిన తరువాత 2 సార్లు పే రివిజన్లు జరిగి ప్రతి ఉద్యోగికి జీతాలు రివైజ్ అయ్యాయి కాని అర్చకుల జీతాలలో మార్పు రాలేదు. అందువల్ల వారి డిమాండ్ల పరిష్కారానికై గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే బిల్లును తీసుకొచ్చి, చట్టానికి సవరణ చేసినట్లయితే బాగుంటుందని సూచిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.మనోహర్ (తెనాలి) : అధ్యక్షా, రాష్ట్రంలో 1.60 లక్షల మంది అర్చకులు, ఉద్యోగులు వున్నారు. అయితే, మంత్రి గారు ఇచ్చిన వివరణ మేరకు కేవలం 577 మందికి మాత్రమే సహాయాన్ని అందించారు.
ఉ.11.10

మిత్రులు అన్నట్లు, సుప్రీం కోర్ట్ 1996లో జడ్జిమెంట్ పాస్ చేసి రు.75 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయమంటే ఈరోజు రు.54 కోట్లు చేశాము. దీనికి సంబంధించి విలువైన వడ్డీ ఈ అర్చకుల నిధికి రావలసిన డబ్బులు రాకపోవడం చాలా దురదృష్టకరం. తమ ద్వారా కోరేదేమంటే, చాలా మంది అర్చకులు మమ్ములను కలిసి రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. ఈ అమెండ్‌మెంట్ బిల్లు ముందుగా మంత్రిగారు దయచేసి పరిశీలించాలని కోరుతున్నాను. 577 కుటుంబాలే కాకుండా 1.60 లక్షల మంది ఉద్యోగులు, అర్చకులు చాలా మంది ఉన్నారు. కాబట్టి వీరందరిని దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్ట్ నార్మ్స్ ఉన్నాయో డిస్‌బర్స్‌మెంట్ ఆఫ్

వెల్ఫేర్‌ఫండ్‌కి దయచేసి కేటాయించాలనీ, దీని కోసం మానిటరింగ్ బాడీ డిపార్ట్‌మెంట్‌లో వేస్తే తప్పకుండా దీనికి న్యాయం జరుగుతుందని ఆశిస్తూ, మంత్రిగారు సానుకూలంగా స్పందించాలని కోరుతూ మిత్రులు శ్రీధర్‌బాబుగారు అన్నట్లు తప్పకుండా అమెండ్‌మెంట్ బిల్లు తీసుకువస్తే అర్చకులకు న్యాయం జరుగుతుందని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: సుప్రీం కోర్ట్‌జడ్జ్‌మెంట్ ప్రకారంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగింది. వీలయినంతవరకూ వచ్చిన అప్లికేషన్స్ మా అధికారులు క్లియర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. పరిపాలనా పరంగా కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవం. ఉదాహరణకు మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్‌కి వస్తే, డి.యం.అండ్ హెచ్.ఓ., సర్టిఫై చేయవలసిన అవసరం ఉంటుంది. ఒక్క రోజులో అక్కడ జరగవు. ఎన్ని విధాలుగా ఉంటుందో అందరికి తెలిసిన విషయం. మా కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులు సంతకం చేస్తున్నారు. ఇప్పటికి రు.1,45,71,645 మేము ఇవ్వడం జరిగింది. మా దగ్గర ఇప్పటికీ రు. 54 కోట్లు ఉన్నాయి. రు.75 కోట్లు చేయడం పెద్ద సమస్య కాదు. ఒకటి, రెండు సంవత్సరాల్లో అవుతుంది. ఎంత మంది వచ్చినా, ఎవరు వచ్చినా, ఇందాకే మనవిచేసినట్లు హౌజింగ్ లోన్, మెడికల్ ఎయిడ్, రిఫ్రెష్‌మెంట్ కోర్స్, కంస్ట్రక్షన్ ఆఫ్ హౌజస్ వారికి ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అంతేకాకుండా, ఇంతవరకు నాలుగు శాతం మేము మ్యారేజ్ అడ్వాన్స్ ఇస్తే దానికి సంబంధించి వడ్డీ వసూలు చేస్తున్నాము. దానిని కూడా వేవ్ చేస్తున్నామని ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను. ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా అర్చకుల పరిస్థితి దేవాలయాల పరిస్థితి అర్థం చేసుకున్న ప్రభుత్వం కాబట్టి ధూపదీప నైవేద్యం స్కీమ్ పెట్టి వారికి రు.2,500 ఇవ్వడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి అందరికి అర్థమవుతోందని మనవిచేస్తున్నాను. అర్చకుల జీతాల విషయం చెప్పారు. నిజమే. దేవాలయాల్లో మాత్రం వారికి పూర్తి స్కేల్స్ ఇస్తున్నాము. పి.ఆర్.సి., ప్రకారంగా కూడా ఇవ్వడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. 6 'ఎ' పూర్తిగా ఇస్తున్నాము. 6 'బి'లోకొన్ని దేవాలయాలకు ఇచ్చాము. కొన్నింటికి ఇవ్వలేకపోతున్నాము. ఉన్నటువంటి అంశం, ఏమంటే 30 శాతం హుండీ ఆదాయం లేకుంటే అక్కడ దేవాలయానికి సేవలు, భూముల వల్ల వచ్చే ఆదాయంలో 30 శాతం మాత్రమే అర్చకుల జీతాల కోసం, మిగతాది స్టాఫ్ కోసం ఖర్చు పెట్టాలనే నిబంధన చట్టంలో ఉంది కాబట్టి మేము చేయాలని ఉన్నా చేయలేని పరిస్థితిలో ఉన్నాము. అలాగే 6 'సి' ప్రకారం దేవాలయాల్లో వారు కేవలం హుండీ మీద అక్కడున్న భూముల మీద ఆధారపడవలసిన వారు కాబట్టి వారికి మినిమం స్కేల్స్‌అనే మాట లేకున్నా అక్కడున్న ఆ దేవాలయాలను చూస్తున్న ట్రస్ట్ బోర్డ్, అక్కడున్న ఈ.ఓలు, ఆ గ్రామ పరిస్థితి, ఆ దేవాలయాలో పరిస్థితి చూసి కొంత కన్సాలిడేటెడ్ ఇవ్వడం జరుగుతోంది. అదే 6 'ఎ','బి'లో పళ్లెంలో వచ్చేది అంటే హారతి ఇచ్చినప్పుడు భక్తులు వేసేదానిలో వచ్చేది వారు తీసుకోవడానికి వీలు లేదు. అది హుండీలోనే వేయాలి. 6 'సి' దేవాలయాల్లో పళ్లెంలోవచ్చేది పురోహితులు తీసుకోవచ్చు. అక్కడున్న భూములు పురోహితులు అనుభవించడానికి అవకాశం ఉంది. ఈరోజుకూ అనుభవిస్తున్నారు. కాబట్టి ఆదాయాన్ని పెంచవలసినదే తప్ప రాజ్యాంగపరంగా ఉన్న ఇబ్బందులవల్ల ప్రభుత్వం సహాయం చేయలేకపోతోంది. 8 దేవాలయాల్లో పెన్షన్స్‌కూడా ఇవ్వడం జరుగుతోంది. ఈ ప్రభుత్వం పూర్తిగా పురోహితులకు, అర్చకులకు, ఆ దేవాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది మీద పూర్తిగా సానుభూతితో ఉంది. అక్కడ ఖర్చులు తగ్గించలేమనే ఉద్దేశ్యంతో రు.5 లక్షలున్న వాటికి యాజమాన్యం లేకుంటే, మా అధికారులకు ఇస్తున్న జీతాలు అక్కడ నుండి తీసుకోకుండా వారికే వదిలిపెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఉంది. గత ప్రభుత్వంలో కన్నా మేలైన పరిస్థితులు మేము కల్పిస్తున్నాము. ఇందాక మిత్రులు చెప్పారు. వివాహాలు కొన్నింటికి చాలా ఆలస్యం అవుతోందని అన్నారు. నిన్నటి రోజునే ఒక మీటింగ్ అయింది.

దానికి మా శెక్రటరి, కమీషనర్ ఉన్నారు. వారందరికి చెప్పాను. దీనిని డీ–సెంట్రలైజ్ చేయాలనే అభిప్రాయంతో ఉన్నాము. దానికి ఉత్తర్వులు కూడా ఇవ్వ డం జరుగుతుంది. అన్నింటికన్నా ప్రధానమైనది ఈ చట్టానికి అమెండ్‌మెంట్ తీసుకురావలసిన అవసరం ఉంది. ఇప్పటికే నేనూ, ముఖ్యమంత్రిగారు సంతకాలు చేశాము. 99.5 శాతం ఈ సభలో ఆ చట్టాన్ని తీసుకురావడం జరుగుతుంది. హౌజింగ్‌కి సంబంధించి పునరాలోచిస్తాము. వాస్తవానికి రు.30,000 చాలా తక్కువగా ఉంది. మా అధికారులతో పుర్వాపరాలు ఆలోచించి దీనిని పెంచడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః ఇది ప్రధానమైనది అధ్యక్షా. అర్చకుల, ఆలయ సిబ్బందికి 15 శాతం కాంట్రిబ్యూషన్‌తోబాటు సెక్షన్ 57 క్రింద సూచించిన 30 శాతం ప్రభుత్వ డబ్బు జమ చేసి ప్రభుత్వం దేవాలయ అర్చకుల, సిబ్బందికి ట్రెజరి నుండి వేతనాలు చెల్లించాలనేది వారి డిమాండ్. అది మొదటి పాయింట్. ప్రభుత్వం అది కూడా కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. పి.ఆర్.సి స్కేల్స్ అమలు చేసున్నామన్నారు. అది చేయడం లేదు. తమ ద్వారా మనవిచేసేదేమంటే, రెవ్యూ మీటింగ్ పెట్టి దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు చెప్పారు. ట్రెజరీ ద్వారా వారికి జీతాలు రావాలనీ, ఏదైనా ఇబ్బంది ఉంటే క్రాప్ సబ్సిడీ ద్వారా ఒక ట్రస్ట్ క్రియేట్ చేసి జీతాల విషయంలో ఇబ్బంది లేని విధంగా కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఆదేశాల ప్రకారంగా అర్చకులకు, సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు చెల్లించే విషయాన్ని ఏమైనా పరిశీలిస్తున్నారా? పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం అవుతుంది. అది చెప్పాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. మనోహర్ః ఈ ప్రభుత్వం మీద ఎంతో ఆశ పెట్టుకున్నారు. తమ ద్వారా కోరేదేమంటే, తిరుమల తిరుపతి దేవస్థానం నుండి దాదాపు రు.45 కోట్లు బకాయిలు ఉన్నట్లు నాకు సమాచారం. ఏ విధమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకోబోతున్నాము? బకాయిలు తీసుకుంటే తప్పకుండా వీరి సంక్షేమ నిధికి ఎక్కువ కాంట్రిబ్యూట్ చేసే అవసరం ఎంతైనా ఉంది.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)ః మా నర్సాపూర్ నియోజకవర్గంలో దాదాపు కంచి తరువాత కంచి కొడకంచిఅనే గుడి ఉంది. అతి పురాతన దేవాలయము. కనీసం దీపం పెట్టడానికి పంతులు లేని పరిస్థితి ఉంది. అటువంటి దేవాలయానికి ప్రభుత్వం ముందుకువచ్చి అక్కడున్న అర్చకులకి డబ్బులు ఇచ్చి ధూపదీప నైవేద్యం పెట్టడానికి అవకాశం కల్పిస్తామంటున్నారు. వాటిలో ఇవి ఇంక్లూడ్ అవ్వడం లేదు. ఆదిలక్ష్మినారాయణస్వామి దేవాలయం నర్సాపూర్‌లో ఉంది. అక్కడ పంతులు తానే స్వయంగా నూనె, వత్తులు, చక్కెర తెచ్చి దీపం పెట్టే పరిస్థితి ఉంది. అటువంటి దేవాలయాల్లో ప్రభుత్వం స్పందించి జీతాలు ఇచ్చి రోజూ దీపారాధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.11.20

శ్రీ నాయని నరసింహా రెడ్డి : అధ్యక్షా, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా అర్చకులకు ప్రభుత్వం ట్రెజరీ నుంచి జీతాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టాలి. అదే విధంగా తెలంగాణాలో 6–7 టెంపుల్సుకు ఒక ఇన్స్‌పెక్టర్

ఉంటారు. ఆంధ్రలో ఒక టెంప,ల్‌కు ఒక అధికారి ఉంటారు. అన్ని విధాలుగా వివక్షే కాకుండా ఇక్కడ కూడా తెలంగాణా ప్రాంతంలో దేవాలయాలలో కూడా ఈ వివక్ష చూపుతున్నారు. దయచేసి, ఆంధ్రలో ఉన్నట్లు ఇక్కడ కూడా ఒక టెంపుల్‌కు ఒక అధికారిని నియమించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అనేటటువంటి వివక్ష ఏమీ ఇందులో లేదు. ఇక్కడ స్టాఫ్ తక్కువ ఉన్న మాట వాస్తవం. వారన్నట్లు, 5-6 కాదు, 10 దేవాలయాలకు ఒక ఇన్స్‌పెక్టరు ఉన్నారు. ఈ విషయం గురించి ఆలోచిస్తున్నాము. దీనిలో ఎటువంటి వివక్ష లేదు. ప్రధానమైనటువంటి విషయం కిషన్ రెడ్డి గారు, నర్సింహారెడ్డి గారు మాట్లాడినపుడు ఈ అర్చకులకు ట్రెజరీ నుంచి జీతాలు ఇవ్వాలంటున్నారు. రాజ్యాంగంలో మతపరమైన ఇనిస్టిట్యూషన్సులో పని చేస్తున్న సిబ్బందికి ఆ విధంగా జీతాలు ఇవ్వడానికి అవకాశాలు లేవు. మళ్లీ రాజ్యాంగాన్ని తిరగరాస్తే తప్ప ఈ కార్యక్రమం చేయడానికి అవకాశం లేదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి : దివాకరరెడ్డి గారు తలచుకుంటే అయిపోతుంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, శ్రీధరబాబు గారు స్కేల్సు ఇవ్వడం లేదంటున్నారు. స్కేల్సు ఎవరికీ ఇవ్వడం లేదు. పరిపుష్టి కలిగిన దేవాలయాలలో ఇవ్వడం జరుగుతోంది. 8 దేవాలయాలలో స్కేల్సు ఇస్తున్నాము. అందులో ఎలాంటి సందేహం లేదనే మాట మనవి చేస్తున్నాను. టి.టి.డి. వారు రూ.14 కోట్లు మాత్రమే మాకు ఇవ్వవలసి ఉంది. ఇంతకు ముందు ఇ.ఓ. ను పిలిపించి, మాట్లాడటం జరిగింది. వారు సంవత్సరానికి కొంత ఇస్తామని చెప్పారు. టార్గెట్ రీచ్ కావడానికి ఎక్కడా అభ్యంతరం లేదు. ఎంత మంది అర్చకులు వాళ్లకు కావలసిన ఇంటి రుణాలు, మ్యారేజ్ లోన్సు, అన్‌ఫార్చ్యునేట్ డెత్స్ ఉంటే, వీటిన్నిటికీ ఏ మాత్రం ఆలస్యం లేకుండా వారికి, ఇవ్వడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : అవసరమైతే ఒక మీటింగుకు పిలవండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : మీటింగు అవసరం లేదు అధ్యక్షా. నేను చెబుతున్నాను. నా దగ్గర నుంచి అప్రూవల్ అయింది. ముఖ్యమంత్రి గారి నుంచి అప్రూవల్ అయింది. సభలో మేము చట్టం తీసుకురాబోతాం కనుక ప్రత్యేకంగా మీటింగు ఉండవలసిన అవసరం లేదు.

ధూపదీప నైవేద్యాల గురించి చెప్పారు. ఇది ప్రధానంగా గ్రామాలలో భక్తులు ముందుకు రాని సందర్భంలో అక్కడ ఉన్న దేవాలయాలు మూత పడినట్లయితే, వారికి సహాయం చేయాలని చేస్తున్నాము. ఇప్పటికి 2016 మాత్రమే చేయడం జరిగింది. ఇంకా చేయాలని ఉంది. సభ్యుల దృష్టికి తెస్తున్నాను. ఇంకా ఏవైనా ఉంటే సభ్యులు తెలిపినట్లయితే వీలైనంతవరకూ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

1. అభ్యర్థన నెం. **XXXIII (33)-** పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల
2. అభ్యర్థన నెం. **XXXIV (34)-** చిన్నతరహా నీటిపారుదల
3. అభ్యర్థన నెం. **XXXV (35) -** ఇంధనం
4. అభ్యర్థన నెం. **XI (11)** - రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు

(ప్రతిపాదించబడినవి)

SRI PONNALA LAKSHMIAH: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.15885,15,47,000/- under Demand No.XXXIII - Major and Medium Irrigation. "

SRI S. VIJAYARAMA RAJU: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.910,80,84,000/- under Demand No.XXXIV - Minor Irrigation. "

SRI MOHD ALI SHABBIR: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.2691,37,30,000/- under Demand No.XXXV - Energy. "

SRI JAKKAMPUDI RAM MOHAN RAO: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.2562,86,17,000/- under Demand No.XI - Roads, Buildings and Ports. "

MR. SPEAKER: Demands moved. The Cut Motions from 211 to 362 are deemed to have been moved.

## జీరో అవర్

శ్రీ నాయని నరసింహారెడ్డి : అధ్యక్షా, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కాజీపేటలోని డీజిల్ ఇంజన్ డ్రైవర్సు, ఇంజనీర్సును బలవంతంగా విజయవాడకు బదిలీ చేస్తున్నారు. తెలంగాణాలో కాజీపేట సెంటరుగా ఉన్నటువంటిది. అక్కడ నుం చి తీసుకుపోయి, విజయవాడ నుంచి డైరెక్టుగా బండ్లు నడిపిస్తారని, బలవంతంగా అక్కడ ఉన్న ఇంజనీర్సును, డ్రైవర్సును ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇది అన్యాయం. తెలంగాణా కోటాలో వచ్చినది కాజీపేట. కావాలని ఇక్కడ నుంచి విజయవాడకు మారుస్తున్నారు. డ్రైవర్సును, ఇంజనీర్సును ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇందులో ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయి, ముఖ్యమంత్రి గారు చొరవ

తీసుకుని, జీ.ఎం. గారికి చెప్పి, వారి ట్రాన్స్‌ఫర్స్‌ను ఆపే ప్రయత్నం చేయాలి. ఇప్పటికే మా తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారనేచెడ్డ పేరు ఉంది. ఇందులో కూడా పక్షపాతం చూపితే, కాజీపేట నుంచి ఇంజనీర్సును, డ్రైవర్సును బలవంతంగా విజయవాడకు బదిలీ చేస్తే, మీ మీద ఇంకా చెడ్డ పేరు వస్తుంది. మా టి.ఆర్.ఎస్. ఈ విషయమ్పై పెద్ద ఉద్యమం, పోరాటం చేయవలసి ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకుని, దీనిని ఆపే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER: It is a subject relating to railways, which falls under central government.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నాకు అనిపిస్తోంది, నర్సింహారెడ్డి గారు, పార్లమెంటు సభ్యులై ఉండి పార్లమెంటులో మాట్లాడుతున్న తరహాలో ఇక్కడ మాట్లాడుతున్నారు. ఇది రాష్ట్ర శాసన సభ. ఇది మా పరిధిలోకి రాదు. సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన సబ్జెక్టు.

శ్రీ నాయని నరసింహారెడ్డి : మనకు హక్కు ఉంది. మాకు న్యాయం చేయాలి.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, నల్గొండ జిల్లాలో మిరియాలగూడ దగ్గర పెద్ద దేవరపల్లి గ్రామంలో డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ ఫ్యాక్టరి ఉంది. అది 1987లో స్థాపించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ, వేలాది కోట్ల రూపాయల లాభాలను ఆర్జిస్తున్నది. ఇందులో వెయ్యి మంది కార్మికులు కాంట్రాక్టు, పర్మినెంటు కార్మికులు ఉన్నారు. కాని వారికి సంబంధించి, చట్ట పరమ్పైన ఏ విధమ్పైన సౌకర్యాలు కల్పించకుండా కనీసం వేతనాలు అమలు చేయకుండా పని చేయియకుంటున్నారు. వారికి ఉద్యోగ భద్రత కూడా లేదు. వారి ఇష్టం వచ్చినట్లు పని చేయించుకుంటున్నారు. మేమిచ్చిందే తీసుకోవాలి, చెప్పింది చేయాలి అంటున్నారు. ఎవరైనా అడిగితే వారిని ఉద్యోగం నుంచి తీసివేస్తున్నారు. 5 మాసాల క్రితం 5 గురు కార్మిక నాయకులు మాకు న్యాయంగా, చట్ట పరంగా ఇవ్వవలసినవి ఇవ్వండి అని కేవలం అడిగిన పాపానికి వారిని పనిలోనుంచి తొలగించారు. ఈ విషయం లేబర్ డిపార్టుమెంటు వారికి చెబితే వాళ్లు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. లేబర్ డిపార్టుమెంటు వారు పట్టించుకోవడం లేదు. ఈ యొక్క ఫ్యాక్టరీ గ్రామం హోం మినిస్టరు గారి నియోజకవర్గంలో ఉంది. ప్రత్యేకంగా ఈ విషయమ్పై వారు చర్య తీసుకోవాలని, కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆర్‌డిఓ ఆఫీసు ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. అంతేకాకుండా 25 కిలోమీటర్ల దూరం వరకూ ఉన్నవారు ఆ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే పొల్యూషను వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రజలంతా అనారోగ్యానికి గురవుతున్నారు. చుట్టుప్రక్కల ఉన్న పంట పొలాలు పాడైపోతున్నాయి. గ్రౌండ్‌వాటర్ పాడైపోతోంది. వారు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నప్పటికి ప్రజలయొక్క బాగోగులు చూసే పరిస్థితి లేదు. అంతర్జాతీయంగా పేరు పొందిన డాక్టర్ రెడ్డీస్ ఫ్యాక్టరీలో ఇంత అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వంగాని, లేబర్ డిపార్ట్‌మెంట్‌గాని, అధికారులుగాని ఎవరూ పట్టించుకోకపోవటం బాధాకరం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

ఉ.11.30

శ్రీ షేక్ నాజర్‌వలి (విజయవాడ - పశ్చిమ): అధ్యక్షా, విజయవాడ నగరంలో మూడు కాలువలు నగరంలో ఉన్నాయి. కృష్ణానది ఒక ప్రక్కన ఉన్నది. సమతల ప్రాంతం లేని కారణంగా, ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో ఎక్కువమంది గత 50 సంవత్సరాలుగా కూలీనాలి పనులు చేసుకునేవారు, ముఠా కార్మికులు, లేబర్ నివసిస్తున్నారు. వారు కష్టపడి సంపాదించిన సంపాదనతో పుట్టలు, గుట్టలను చదునుచేసుకుంటూ అక్కడ నివాసం ఉంటున్నారు. వారికి నామినల్ రేటుతో కూడిన రిజిస్ట్రేషన్ పట్టాలు ఈరోజు వరకు ఇవ్వలేదని వారు పెద్దయెత్తున ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలిసిందే. విజయవాడ నగరానికి ముఖ్యమంత్రిగారు వస్తే ఆ కొండప్రాంతాల్లో నివాసం ఉండేవారు వచ్చి తమకు రిజిస్ట్రేషన్‌తో కూడుకున్న పట్టాలు ఇవ్వాలని ఒక మెమొరాండం ఇచ్చిన పరిస్థితి ఉన్నది. సమతల భాగం ప్రాంతంలో ఉన్నవారికి, కొండ ప్రాంతాలలో ఉన్నవారికి వెంటనే బి-ఫారం పట్టాలు కాకుండా నామినల్ రేట్లతో కూడిన రిజిస్ట్రేషన్ పట్టాలు వెంటనే ఇవ్వాలి. పట్టాలు ఇచ్చినట్లయితే ఈ పేద ప్రజలు ఇళ్లు కట్టుకోవాలన్నా లేదంటే వారి కుటుంబంలో ఎవరికైనా సుస్తీ ఉన్నా బ్యాంకులనుండి లోన్లు తెచ్చుకునే అవకాశం ఉంటుంది. విజయవాడ నగరం మరియు చుట్టుప్రక్కల 50 సంవత్సరాలనుండి నివాసం ఉంటున్న పేద ప్రజలందరికీ రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలు వెంటనే మంజూరుచేయాలని రాష్ట్రప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. గత సంవత్సరం కూడా ఇదే విషయాన్ని జీరో అవర్‌లో మాట్లాడాను. అయినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవు. ఇప్పటికైనా వెంటనే నామినల్ రేట్లతో కూడిన రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరుచేయవలసినదిగా తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ (కర్నూలు): గత సంవత్సరం కూడా ఇదే విషయాన్ని నోట్ చేసుకున్నారు. ఈ సంవత్సరం కూడా నోట్ చేసుకున్నామంటున్నారు. కనీసం ఇప్పుడైనా సరైన రిప్లై ఇస్తే బాగుంటుంది.

MR. SPEAKER: I have already directed Government.

جناب سید احمد پاشاہ قادری۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ ریاست کے 15 اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا موقف تو عطا کیا گیا ہے لیکن اس پر عمل آواری نہیں ہو رہی ہے۔ اردو داں عملہ کی عدم موجودگی کی وجہہ سے مسائل کی یکسوئی کیلئے اردو میں دی جانے والی درخواستیں کسی بھی محکمہ کے دفاتر میں قبول نہیں کی جارہی ہیں۔ اردو مترجموں اور ٹائپسٹوں کے تقررات کیلئے حکومت کی جانب سے ایک جی۔او۔ جاری کئے جانے کے باوجود آج تک ایک بھی اردو مترجم اور اردو ٹائپسٹ کا تقرر عمل میں نہیں لایا گیا۔ اردو کو بطور دوسری سرکاری زبان نافذ کرنے کیلئے اردو داں عملے کے تقررات اشد ضروری ہیں۔ ریاست کے تمام اضلاع میں تو دور خود قانون ساز اسمبلی میں اردو کی بحیثیت دوسری سرکاری زبان کے عمل آواری نہیں ہو رہی ہے۔ اسمبلی میں اردو ٹائپسٹ کی ایک جائیداد گزشتہ کئی برسوں سے مخلوعہ ہے اور اس جائیداد کو پُر کرنے کیلئے امیدوار کی عدم دستیابی کی صورت میں ہماری جانب سے ایک کوالیفائڈ اردو ٹائپسٹ کی نشاندہی کرتے ہوئے اُس کا بحیثیت اردو ٹائپسٹ تقرر عمل میں لانے کی کئی سالوں سے مسلسل سفارش کئے جانے کے باوجود ہمیں وزیر اعلیٰ' وزیر امور مقننہ اور آپ (اسپیکر صاحب) کی جانب سے اُس امیدوار کے تقرر کرنے کے صرف تیقنات دیئے گئے۔ لیکن آج تک بھی اُس کا تقرر عمل میں نہیں لایا گیا۔ میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ آیا حکومت اردو کو بحیثیت دوسری سرکاری زبان کے عمل آواری کیلئے سنجیدہ ہے یا پھر صرف مسلمانوں کو خوش کرنے کیلئے اردو کو دوسری سرکاری زبان کا موقف عطا کیا گیا ہے؟ میں حکومت سے پُرزور مطالبہ کرتا ہوں کہ فوری کاروائی کرتے ہوئے قانون ساز اسمبلی میں اُردو ٹائپسٹ کا تقرر عمل میں لایا جائے اور ساتھ ہی قانون ساز کونسل اور ریاست کے اُن تمام اضلاع میں جہاں اردو کو دوسری سرکاری زبان کا موقف عطا کیا گیا ہے وہاں اردو مترجموں' اردو ٹائپسٹوں اور دیگر عملے کے تقررات عمل میں لائیں تاکہ اُردو کو بحیثیت دوسری سرکاری زبان کے عمل آواری ہو سکے اور کام بحسن خوبی چل سکے۔

جناب محمد فرید الدین۔ معزز رکن اسمبلی نے جو کہا ہے میں اس کو نوٹ کر لیا ہوں یقیناً اس پر کاروائی کی جائے گی۔

---

MR. SPEAKER: As far as the recruitment in Legislature is concerned, I will examine it.

శ్రీ జె. రంగారెడ్డి: జీరో అవర్‌లో రెయిజ్ చేసిన ఇష్యూలపై గతంలో రిప్లై ఇచ్చేవారు. ఇప్పుడు రిప్లైస్ రావటంలేదు.

MR. SPEAKER: Regarding the "Zero Hour", if you do not receive the reply from the Government, please come back to me and I will ensure it.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఈ సెషన్‌లో మాకు ఒక్క రిప్లై కూడా రాలేదు.

MR. SPEAKER: We will ensure that acknowledgement is sent to the respective Member. Yesterday, itself I have reviewed the subject matter and in the next few days you will notice improvement.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా, మా ప్రాతినిధ్యంలో ఉన్న పాడేరు నియోజకవర్గంలో చేపడుతున్న ఇందిరమ్మ గ్రామాలకు సిమెంట్ కొరత ఏర్పడింది. దీని మూలంగా ప్రజలు ఇళ్లు కట్టుకోవటంలో ఇబ్బందిపడుతున్నారు. అదేవిధంగా పునాదులు తీసినవాటికి, ఇళ్లు పూర్తి అయినవాటికి పేమెంట్స్ చేయటంలేదు. కనుక ఇందిరమ్మ గ్రామాల్లో చేపట్టే ఇళ్ల నిర్మాణానికి వెంటనే సిమెంట్ సరఫరా చేయాలని, పూర్తి చేసుకున్న ఇళ్లకు వెంటనే పేమెంట్ చేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు రాజారావుగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తొందరలోనే సిమెంట్ అందేట్లు చూస్తాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను అనేకసార్లు ఈ విషయాన్ని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావటం జరిగింది. గీత కార్మికులకు సంబంధించి ఇష్యూ చేసిన జి.ఓ.767ను రద్దుచేయవలసినదిగా కోరటం జరిగింది. ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుంటే గీతకార్మికులు రాష్ట్ర హైకోర్ట్‌కు వెళ్లారు. హైకోర్ట్‌నుండి ప్రభుత్వానికి ఆదేశాలు అందాయి. హైకోర్ట్ చాలా స్పష్టంగా చెప్పింది. జి.ఓ.767 గీత కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకమని, ఆ జి.ఓ.ను అడ్డం పెట్టుకుని హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాలలో కల్లు దుకాణాలు మూసివేయటం తప్పని చెప్పింది. గత మూడు సంవత్సరాల్లో 33% మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యంద్వారా రూ.16,000 కోట్లు వస్తుంటే అందులో రూ.12,000 కోట్లు చీప్‌లిక్కర్‌ద్వారానే వస్తోంది. ఒకప్రక్క మద్యం అమ్మకాలను పెంచుకుంటూ మరొకప్రక్క తరతరాలుగా వస్తున్న సహజ సంపద అయిన కల్లును గీత కార్మికుల పొట్టకొట్టే విధంగా జి.ఓ.767 ఇష్యూ చేసి ఆ దుకాణాలను మూసివేయటం తప్పు. హైకోర్ట్ జడ్జ్‌మెంట్‌ను గౌరవించి గీత కార్మికుల సంక్షేమంకోసం వారి షాప్స్‌ను తెరవాలి. వారు రోడ్డు మీద పడ్డారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గీత కార్మికులపై ప్రభుత్వం కక్షగట్టి ఇదంతా చేస్తోంది. ఈనాడు వెనుకబడిన వర్గాలవారు ఉపాధి కార్యక్రమాలు లేక, వారు ఎంతోకాలంగా నమ్ముకున్న చేతి వృత్తులు కూడా దెబ్బతిని చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం జి.ఓ.767ను ఉపసంహరించి హైదరాబాద్ చుట్టుప్రక్కల కూడా షాప్స్ తెరుచుకోవటానికి అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ : సుప్రీంకోర్ట్‌లో దీనికి సంబంధించిన కేసు ఒకటి ఉన్నది. సుప్రీంకోర్ట్‌లో ఇది క్లియర్ అయిన వెంటనే తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి గౌరు చరిత (నందికొట్కూరు): నేను ప్రస్తావించబోయే అంశం మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రిగారికి సంబంధించినది. కె.సి. కెనాల్‌కు బచావత్ అవార్డ్ ప్రకారం 30 టి.ఎం.సి.లు కేటాయించారు. తుంగభద్ర నదినుండి 10 టి.ఎం.సి.లు కేటాయించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. నంబర్.3

ద్వారా కె.సి. కెనాల్‌కు రావలసిన 10 టి.ఎం.సి.ల నీటిని అహోబిలం రిజర్వాయర్‌కు తరలించటం జరిగింది. దీనికి ప్రత్యామ్నాయంగా శ్రీశైలం రిజర్వాయర్‌నుండి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌ద్వారా కె.సి. కెనాల్‌కు 10 టి.ఎం.సి.ల నీటిని విడుదలచేయటానికి నిర్ణయించారు. దీనివలన 0 నుండి 150 కిలోమీటర్ల వరకుగల ఆయకట్టు రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మా నందికొట్కూరు నియోజకవర్గంలోని పగడాల, నందికొట్కూరు, జూపాడు బంగ్లా ఇవన్నీ కె.సి. కెనాల్ పరీవాహక ప్రాంతంగా ఉన్నాయి.

ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం. రైతు సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తోంది. మన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ప్రతిష్టాత్మకంగా జలయజ్ఞం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఇటువంటి ఈ ప్రభుత్వంలో ఇలాంటి తరుణంలో 120 ఏళ్ల చరిత్ర కలిగిన మన కె.సి. కెనాల్‌కు తుంగభద్ర డ్యామ్‌నుండి రావలసిన 10 టి.ఎం.సి.ల నీటిని జి.ఓ.3 ప్రకారం మాకు రావలసిన హక్కులను కాలరాస్తూ మాకు రావలసిన నీటిని వేరే ప్రాంతాలకు తరలించటం చాలా దురదృష్టం. ముఖ్యంగా కె.సి. కెనాల్ క్రింద ఉన్న రైతులు అనేకసార్లు ఆందోళనకు గురవుతున్నారు. అంతేకాక ఈ జి.ఓ.3ద్వారా 10 టి.ఎం.సి.ల కెసి కెనాల్ వాటర్‌ను తుంగభద్ర డ్యాం హెచ్.ఎల్.సి.కి తరలించటం జరిగింది. దాని వలన కె.సి. కెనాల్ ఆయకట్టు క్రింద 0-150 కిలోమీటర్ల పరిధిలోని 60 వేల ఎకరాల సాగుకు ప్రత్యామ్నాయం చూపించలేకపోవటంతో కెసి కెనాల్ ఆయకట్టు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా ఆర్.డి.ఎస్. వెంట్లు మూడింటిని మూసివేయటం కూడా ఒక సమస్యగా తయారయ్యింది. అలాగే గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి ఐదు టి.ఎం.సి.లను తరలించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు గవర్నర్ గారి ప్రసంగంలో సమాధానమిస్తూ ఖచ్చితంగా కె.సి. కెనాల్ రైతులు ఏమాత్రం నష్టపోకుండా వారికి సుంకేసుల బ్యారేజ్ కెపాసిటీని పెంచుతామని హామీ ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం సుంకేసుల బ్యారేజ్ సామర్థ్యం 1.2 టి.ఎం.సి.లుగా ఉన్నది. దానిని 10 టి.ఎం.సి.లకు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగింది. అందుకు మా ప్రాంత రైతులు ఎంతో సంతోషించారు. కావున మేము కోరేదేమంటే సుంకేసుల బ్యారేజ్ సామర్థ్యం పెంపు పూర్తి అయ్యేవరకు ఈ జి.ఓ. నంబర్.3ను అబయన్స్‌లో పెట్టి మాప్రాంత రైతులకు ఏ మాత్రం నష్టం కలుగకుండా వారిని ఆదుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యురాలి ప్రస్తావన నోట్ చేసుకున్నాను. వారికి సవివరమైన సమాధానం ఇస్తాను.

ఉ.11.40

శ్రీమతి గౌరు చరిత: అంతేకాక ఈ జివొ 3 ద్వారా పది టిఎమ్‌సిల కెసి కెనాల్ వాటర్‌ను తుంగభద్ర డ్యాం హెచ్ఎల్‌సికి తరలించటం జరిగింది. దాని వలన కెసి కెనాల్ ఆయకట్టు క్రింద 0-150 కిలోమీటర్ల పరిధిలోని 60 వేల ఎకరాల సాగుకు ప్రత్యామ్నాయం చూపించలేకపోవటంతో కెసి కెనాల్ ఆయకట్టు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా ఆర్‌డిఎస్ వెంట్లు మూడింటిని మూసివేయటం కూడా ఒక సమస్యగా తయారయ్యింది. అలాగే గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఏర్పాటు చేసి ఐదు టిఎమ్‌సిలను తరలించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగంలో సమాధానమిస్తూ ఖచ్చితంగా కెసి కెనాల్ రైతులు ఏ మాత్రం నష్టపోకుండా వారికి సుంకేసుల బ్యారేజ్ కెపాసిటీని పెంచుతామని హామీ ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం సుంకేసుల బ్యారేజ్ సామర్థ్యం 1.2 టిఎమ్‌సిలుంది.

దానిని పది టిఎమ్‌సిలకు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగింది. అందుకు మా ప్రాంత రైతులు ఎంతో సంతోషించారు. కావున మేము కోరేదేమంటే సుంకేసుల బ్యారేజ్ సామర్థ్యం పెంపు పూర్తి అయ్యేవరకు ఈ జీవో నెంబర్ 3ను అబెయన్స్‌లో పెట్టి మాప్రాంత రైతులకు ఏ మాత్రం నష్టం కలుగకుండా వారిని ఆదుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యురాలి ప్రస్తావన నోట్ చేసుకున్నాను. దానికి సవివరమైన సమాధానం ఇస్తాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత)ః అధ్యక్షా, నేను ఐ.ఎస్.ఎల్. ప్రోగ్రామ్ గురించి మాట్లాడుతున్నాను. ప్రతి ఇంటికి ఇండివిడ్యువల్ శానిటేషన్ ఉండాలని ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నిస్తున్నా పల్లెల్లో ఇంకా పూర్తి అవగాహన రాలేదు. నిజం చెప్పాలంటే హైజీనిక్ కండిషన్స్ మెయిన్‌టెయిన్ చెయ్యాలంటే ఐ.ఎస్.ఎల్. అవసరం ఎంతైనా ఉంది. అయితే ఇక్కడ వచ్చిన సమస్య ఏమిటంటే సిమెంట్ ధరలు బాగా పెరగటం వల్ల పేదవారు ఇండివిడ్యువల్ లెట్రిన్స్ కట్టుకునే పరిస్థితి లేదు. అందువల్ల మధ్యలోనే ఆగిపోతున్నాయి. దయచేసి ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుంటే బాగుంటుంది. కొన్ని గ్రామాల్లో అయితే ఎప్పుడో ఇళ్లు ఎప్పుడో కట్టుకొని వుండటం వల్ల వారి ఇళ్ల ముందు స్థలం లేనందువల్ల మరుగుదొడ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఇళ్ల ముందు తగిన స్థలం లేని గ్రామపంచాయతీలలో మూడు, నాలుగు వార్డులకు కలిపి ప్రభుత్వ పరంగా కొంత ప్లేస్ ఇస్తే బాగుంటుంది. అంతేకాకుండా కాలేజీలలోనూ, స్కూళ్లలోనూ కూడా చాలా చోట్ల గ్రోనప్ గర్ల్స్‌కు మరియు టీచర్లకు కమ్యూనిటీ లెట్రిన్స్ లేక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ప్రభుత్వం ఈ విషయాలను ప్రత్యేకంగా ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

శ్రీమతి కోట్ల సుజాతమ్మ (డోన్)ః అధ్యక్షుల వారికి, సభకు నమస్కారం. ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలు, పథకాలు నిజంగాఎంతో హర్షించదగినట్లుగా ఉన్నాయి. ఇందుకు ఒక మహిళా ఎమ్.ఎల్.ఎ. గా నేను ఎంతో గర్విస్తున్నాను. అదేవిధంగా ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలోని మహిళల గౌరవానికి సంబంధించిన బాధను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పల్లె ప్రాంతాల్లోని సామూహిక మరుగుదొడ్లను కూల్చి వేయాలన్న ప్రభుత్వం నిర్ణయం ఎంతో సాహసోపేతమైనది. ఎందుకంటే వాటిని కూల్చివేయటం వల్ల గ్రామీణ మహిళల నుండి వ్యతిరేకత వస్తుందని తెలిసినప్పటికీ ఈ నిర్ణయం తీసుకోవటం నిజంగా ప్రశంసనీయం. వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు కూడా ప్రభుత్వం వెసులుబాటు కల్పించి ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా ప్రభుత్వం మంజూరు చేయటం చాలా సంతోషించదగ్గ విషయం. బాడుగ ఇళ్లల్లో ఉన్నవారికి సంబంధించి ఆ ఇళ్లల్లో మరుగుదొడ్లు నిర్మించాలనుకున్నప్పుడు రు. 15 రెంట్ పెంచుతారేమోన్న బాధ ఉంటుంది. ఎందుకంటే వారు ఎంతో బీద వారు కాబట్టి ఆ రెంట్ కట్టలేకపోవచ్చుననే బాధ వారికి ఉంటుంది. అందుకే గ్రామీణ ప్రాంతాలలోని తగిన స్థలం లేకపోవటం వల్లనో, సొంత ఇళ్లు లేకపోవటం వల్లనో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోలేకపోతున్నారు.

దాని వల్ల పల్లెల్లో  మరుగుదొడ్ల ఆవశ్యకత మహిళలకు ఏర్పడుతుంది. అయితే వారికి అవసరమైన మరుగుదొడ్లను నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది. అందుకే అధునాతనమైన సౌకర్యాలతో కూడిన మరుగుదొడ్లను పల్లెల్లో నిర్మించటం వలన ఎలాంటి అనారోగ్యకరమైన  తలెత్తవని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. అదేవిధంగా ప్రభుత్వం  ఎమ్.ఎల్.ఎ.ల నిధుల ద్వారా, లేదా ఇతర శాఖల నిధుల ద్వారా  మన పల్లె ప్రాంతాల్లో అధునాతనమైన మరుగుదొడ్ల నిర్మించేందుకు ఆదేశాలు జారీ చేయాల్సిందిగా మహిళల ఆత్మగౌరవానికి అండగా వుండే ప్రభుత్వంగా ఘనతకెక్కాలని సవినయంగా మీ ద్వారా విన్నవించుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

**(సభ ఉదయం 11.46 గంటలకు తేనీటి విరామం కోసం పది నిమిషాల పాటు వాయిదా పడింది.)**

**(After Tea break, the House reassembled at 11.59 am with Hon'ble Speaker in the Chair)**

*********

మిస్టర్ స్పీకర్ : రాజయ్యగారూ, మీరు నాన్ అఫీషియల్ రెజల్యూషన్‌ను మూవ్ చేయండి. డిమాండ్స్ ఉన్నాయి, క్లారిఫికేషన్ సమయం పడుతుంది.

## అనధికార తీర్మానములు

1. శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, తమరి అనుమతితో ఈ క్రింది అనధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

" రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలోను, మైదాన ప్రాంతాలలోను నివసిస్తున్న గిరిజనుల ఏకీకృత అభివృద్ధికి స్వయంప్రతిపత్తి కలిగిన గిరిజనాభివృద్ధి మండలులను ఏర్పాటు చేసి, గిరిజన ఉప-ప్రణాళిక నిధులను ఇతర ప్రయోజనాలకు మళ్లించకుండా వాటిని సమర్థవంతంగా వినియోగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

మ.12.00

2. శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, తమ అనుమతితో ఈ క్రింది అనధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

"తెల్ల రేషన్ కార్డుల జారీకి వార్షిక ఆదాయ పరిమితిని ముప్పై ఆరు వేల రూపాయలకు పెంచాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. "

3. శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమ అనుమతితో ఈ క్రింది అనధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

''ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న సరళీకృత విధానాల వల్ల దారుణంగా దెబ్బతింటూ, ఆకలి చావులను ఎదుర్కొంటున్న రాష్ట్రంలోని గ్రామీణ చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు వారికోసం రూపొందించిన పథకాలను సమర్థవరంతంగా అమలు చేసేందుకు తగినన్ని నిధులను కేటాయించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది. "

4. శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, తమ అనుమతితో ఈ క్రింది అనధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

"సమాజంలోని అణగారిన వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకూ, పరిపాలనాపరమైన, వ్యవస్థాపరమైన సౌలభ్యానికి చిన్న రాష్ట్రాలే తగినవన్న ఆదర్శం పట్ల దృఢ నిబద్ధతతో తెలంగాణా ప్రాంతపు వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్న కృతనిశ్చయంతో తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలుగా విభజించేందుకు రాజ్యాంగపరంగా అన్ని చర్యలనూ చేపట్టాలని భారత ప్రభుత్వానికి సిఫారసు చేస్తు ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానిస్తున్నది. "

5. DR. G. VIJAYA RAMA RAO: Sir, I beg to move:

"That this House recommends to the Government to implement Justice Rajendra Kumar Sachar Committee Report in order to improve the socio-cultural, educational and economic status of the Muslims in the State."

MR. SPEAKER: Motions moved.

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై - చర్చ

(కొనసాగింపు)

(నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ః అధ్యక్షా, రాష్ట్రంలోని మైనారిటీల ఆర్థిక, సామాజిక, విద్యా రంగాలలో అభివృద్ధికి కృత నిశ్చయంతో ఉన్న ప్రభుత్వం గౌరవనీయులైన రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో మైనారిటీల సంక్షేమానికి రానున్న 2007-8 బడ్జెట్ కేటాయింపులకు పెద్ద పీట వేయడం జరిగింది. రు.66 కోట్ల గత సంవత్సర కేటాయింపును 2007-8లో రు.123కోట్లను రు.66లక్షలకు బడ్జెట్ కేటాయించడం జరిగింది. మైనారిటీల సంక్షేమ శాఖ బడ్జెట్‌పై దాదాపు పదమూడు మంది గౌరవ సభ్యులు మాట్లాడి వారి వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది. అందులో ప్రధానంగా అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ కొన్ని పాయింట్సు రెయిజ్ చేయడం జరిగింది.

The first point raised is as regards the variations in the figures furnished in the outcome of the Budget with the Economic Survey Report and figures obtained from the office. The particulars of schemes shown at page No. 134 of Economic Survey 2006-07 are as per the progress made upto November, 2006 whereas the particulars shown in the outcome of the Budget for 2006-07 of Minorities Welfare Department at page No.5 are in respect of schemes as per the progress made upto January, 2007. As such there is change in the figures.

Another point raised by the Hon'ble Member that the no scholarship amount has been released so far, as per the orders raising the scholarship on par with BC Welfare students.
మ.12.10

The scholarship amount is an year wise scheme to be released at the end of the academic year after obtaining the necessary details of the students from the concerned educational institutions. Accordingly the said amounts are being sent to all the Heads of Departments for onward disbursement to the eligible students in the State. The Andhra Pradehs Minority Finance Corporation has received 1,52,064 applications as against this 1,39,721 students were disbursed scholarships .as per the enhanced rates and it is expected to be disbursed by the end of March, 2007 and all the eligible students will get the scholarship amount.

Another point raised by the Hon'ble Member is that the hostels were not established so far. In this regard, the Government has issued a G.O. Ms.No. 34, Minority Welfare Department, dated 20-11-2006 establishing 12 pre-matric hostels at Hyderabad, Rangal Reddy, Nizamabad, Adilabad, Medak, Kurnool, Kadapa, Mahabubnagar, Guntur, Chittoor, Ananthapur and Krishna Districts. The Vice Chairman and Managing Director of Andhra Pradesh Minority Finance Corporation was already instructed to search for a suitable accommodation including Urdu Gar-cum-Shadikhanas wherever they are not in use and are suitable for establishing hostels and wherever the said accommodation was not available, necessary private accommodation will be taken-up on hire basis. In all probability, the said hostels will start functioning by the end of June this year. Since this being the new scheme introduced in the Department, necessary staff has also to be sanctioned for which separate action is initiated which is under process. In this regard, necessary budgetary provisions are also provided in the Budget during the year 2007-08. As far as the increase of strength of students in each hostel is concerned, at present the in-take of the hostel is proposed with 200 students and will absolve the response from the student community if there is a demand the Government would certainly increase the strength.

Another point raised by the Hon'ble Member is that the Minority Finance Corporation should conduct training classes to the unemployed minority youth. This Corporation is imparting training classes in job oriented trades to uplift the weaker sections of unemployed minority youth in the following fields: Driving, Computer Software, tailoring, beauty parlor, information technology, fashion technology, call centers executives, electronic goods servicing, computer accounting, electrical application mechanism, cell phone servicing, house wiring, electrical motor winding, para-medical courses, refrigeration, aid-conditioning etc..

The Member has also said that a separate agency for proper distribution of scholarship amounts be appointed. In this regard, the work of distribution of scholarship amount has been entrusted to the Minority Finance Corporation and Urdu Academy as they have the proper mechanism for distribution of scholarship amounts to the eligible minority students through the Executive Directors and the District Minority Welfare Officers in the State under the Chairmanship of the Joint Collectors through a well established procedure, hence there seems to be not necessary to have a separate nodal agency.

Regarding other objections, Urdu Academy scholarships are not paid at the enhanced rates of B.C. Welfare. As already stated this is a scheme, which is being implemented well before the end of the academic year. All the eligible applications were processed and kept ready and all the eligible students of Urdu medium will be released scholarship amounts as per the enhanced rates by the end of this month.

Another matter raised by the Hon'ble Member is that the textbooks of Urdu Medium should be printed by the Urdu Academy instead of by the Telugu Academy. In this connection, I would like to inform the august House that the Urdu Academy is not

having proper infrastructure and sufficient staff for getting the text books printed in Urdu Medium for the Urdu Medium Minority students. However, the suggestion of the Hon'ble Member will be examined in consultation with the Education Department.

Another point raised by the Hon'ble Member is regarding Survey Commission employees' services should be regularised. Sir, the Survey Commission was constituted in the year 2001 with the direction that the survey should be completed within six months and accordingly the employees were appointed on consolidated pay only for a specific period of six months. Subsequently, the work has been dragging on and that the survey works is just completed and the compilation and computerisation work is going on. As soon as this work is completed, there will not be any work for the Survey Commission staff. Once the report of this Commission is submitted to the Wakf Board, the Wakf Board would get it published in the Gagette and necessary action will be taken as per the procedure laid down in the Central Wakf Act of 1995. Since the mode of appoint of the employees is on consolidated basis for a specific purpose for a limited period and since there is no provision for absorbing the consolidated employees in the Government service, it is difficult for the Government to absorb all the employees into the Government service.

As per the second Wakf Survey, there are 70,000 Wakf Institutions, which are having a total of 1.76 lakh acres of wakf land in the State. The figures furnished are tentative since the work of compilation has not been finalised and it is under process.

అధ్యక్షా, మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్స్ కొరకు 2006-07 సంవత్సరం నుండి బి.సి విద్యార్థులతో సమానంగా ఇవ్వడం జరిగింది. అంతేగాక రానున్న 2007-08 సంవత్సరంలో కూడా ఉపకార వేతనాలు బి.సి విద్యార్థులతో సమానంగా మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది. అంతేగాక, స్కాలర్‌షిప్స్‌కు, ప్రీ మెట్రిక్ విద్యార్థుల వసతి గృహాల నిర్వహణ నిమిత్తం రానున్న 2007-08కి గాను 43 కోట్ల 27 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. 12 జిల్లాలలో సుమారు 2400 మంది మైనారిటీ విద్యార్థులు వసతి సౌకర్యం పొందుతారు. ముందు ముందు మరిత బడ్జెట్ పెంపుతో మరింత మంది మైనారిటీ విద్యార్థులకు ఈ వసతి గృహాలలో లబ్ధి పొందే విధంగా మా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టడం జరుగుతుంది. అదే విధంగా ఎం.బి.బి.ఎస్, ఇంజనీరింగ్, ఎం.బి.ఎ, ఎం.సి.ఎ తదితర చదువు చదివే మైనారిటీ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లింపు నిమిత్తం 2007-08లో 38 కోట్ల రూపాయలు మా ప్రభుత్వం కేటాయించడం, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మా కృతనిశ్చయాన్ని చాటుతుందని మనవిచేస్తున్నాను. అంతేగాక మౌలానా అబుల్ కలాం ఆజాద్ పథకాన్ని 2007-08లో రాష్ట్రప్రభుత్వం అమలుచెయ్యడం జరుగుతుంది, ఇందుకు కావలసిన నియమ నిబంధనలు రూపొందించడం జరిగింది. అదే విధంగా ఉర్దూ మీడియం చదివే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు మరియు స్కాలర్‌షిప్స్ నిమిత్తం 2007-08లో పది కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఉర్దూ భాషాబివృద్ధికి మా ప్రభుత్వం చేస్తున్న కృషిని చాటుతుంది. ఉర్దూ మీడియం విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ బి.సి విద్యార్థులతో సమానంగా ఈ నెలాఖరుకు ఇవ్వడం జరుగుతుంది. ఇంటర్ మున్నగు వాటిలో ఉర్దూ మీడియం చదివే వారికి టెక్ట్స్ బుక్స్ ప్రింటింగ్ నిర్వహణ ఉర్దూ అకాడమీ ద్వారా నిర్వహించే విషయం పరిశీలించడం జరుగుతుంది. రాష్ట్రంలోని మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుంది. రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ ద్వారా 2007-08 కి గాను 90 కోట్ల 18 లక్షల రూపాయలు, ఇతరత్రా ఆర్థిక సహాయం చెయ్యడానికి కేటాయించడం జరిగింది. ఇందులో మార్జిన్ మనీకి పది కోట్ల రూపాయలు, స్కాలర్‌షిప్స్ మరియు వసతి గృహాలకు 43 కోట్ల 27 లక్షల రూపాయలు, డ్వామ్‌వాకు ఒక కోటి

ఇరవై ఆరు లక్షల రూపాయలు, ట్యూషన్ ఫీజు నిమిత్తం 35 కోట్ల రూపాయలు. శిక్షణ శిభిరాలకు 50 లక్షల రూపాయి కేటాయించడం జరిగింది. ఉర్దూ అకాడమీ ద్వారా ఉర్దూ చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజు నిమిత్తం పది కోట్ల రూపాయలు, ఉర్దూ లైబ్రరీలకు, ఉర్దూ స్కూల్స్‌కు మరియు ఇతర పథకాలకు 7 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. మొత్తం ఉర్దూ అకాడమీకి 2007-08లో 17 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

మ. 12 . 20

అదే గత సంవత్సరం కేటాయింపుకు సుమారు మూడురెట్లు అదనం . ఇంతేకాక వక్ఫ్, నాన్ వక్ఫ్ సంస్థలకు రానున్న 2007-08 లో రు . 6 కోట్ల 70 లక్షలు కేటాయించడం జరిగింది . వక్ఫ్ సంస్థలకు రు . 1 .50 కోట్లు ఇచ్చాము . మక్కా మసీదు నిర్వహణకు రు . 25 లక్షలు, హజ్ కమిటీకి రు . 25 లక్షలు, హజ్ ముల్క్, హుజ్జాజ్, హజ్ వాలంటీర్లకు మరొక రు . 25 లక్షలు కేటాయించడం జరిగింది . రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న షాదీఖానాలు మరమ్మతు చేసి, నిర్మాణంలో ఉన్నవాటిని పూర్తి చేయడానికి రు . 3 కోట్లు కేటాయించాము . రాష్ట్రంలో ఈనాడు అత్యధిక మైనారిటీలు ఆర్థికంగా వెనుకబడి ఉండడానికి ప్రధాన కారణం వారు విద్యాపరంగా పూర్తిగా వెనుకబడి ఉండడమే . ఈ విషయాన్ని గుర్తించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి, గౌరవనీయులు డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు మైనారిటీల అభివృద్ధి గురించి పెద్దపీట వేసి బడ్జెట్‌లో సుమారు రు . 92 కోట్ల 72 లక్షలు కేవలం విద్యకు సంబంధించి పెద్దఎత్తున కేటాయించడం జరిగింది . ఇది మొత్తం బడ్జెట్‌లో 80 శాతం . కొందరు గౌరవసభ్యులు ఆనవాయితీగా ఇచ్చిన కట్‌మోషన్స్ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కోరుతూ, రానున్న 2007-08 సంవత్సరానికి నేను ప్రవేశపెట్టిన మైనారిటీ సంక్షేమం ఆర్థికపద్దును ఆమోదించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను .

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Chairman, Sir, I have an important clarification to be clarified by the Hon'ble Minister. During the course of his reply on the Floor of this august House, the Minister has quoted certain figures. In the Economic Survey for the year 2006-07 which was given to me when I wrote a letter to the Minority Welfare Department in the month of November, in page No. 3, they gave the scheme wise details, scholarships, finances and also the targets. But, these figures are not being tallied with the figures mentioned in other statements given by the Government. One more important thing is that the Government has circulated Budget Outcome Books for the year 2007-08 to all the Members of this august House. Even in the figures mentioned in this books are also not being tallied with each other. For instance, I would like to quote for example, Economic Assistance Scheme. Page 134, fiscal 3374, but if we see the Outcome Budget Book for the year 2007-08 at page 5 again it says that the Economic Survey 3374, but the Outcome Budget says 6200 and again if we see the statement given by the Finance Department it is Rs. 346.12 whereas the Outcome Budget says 616.17. For micro credit fiscal it says 4000 whereas the Outcome Budget says it is 4000 while the Finance Dept. says it is 210.00. Again for Moulana Abdul Kalam Ajad Interest free education loan, the Economic Survey and the Outcome Budget both are correct very much. But special plan for minorities concentrated districts in the Economic Survey nothing has been mentioned. The Outcome Budget says it is 200 and in the statement given by the Minority Welfare Department it is also 200. Here the figures are tallying with each other. But again, if we see the DUWMUA, in page 134, Economic Survey, fiscal it is 314 whereas in Outcome it is 785 and in the statement given by the Minority Finance Corporation it is only 243. In the Finances of Economic Survey it says 31.48 whereas the Outcome Budget says 78.50 in the statement given by the Minority Finance Corporation it says 74.30. In the

fiscal side, the Outcome Budget says it is 87843 whereas in the statement given by the Minority Finance Corporation it is 39350. As regards, pre-matric scholarships also the Economic Survey says 915.67 whereas the Outcome Budget it is 800.89 and in the statement given by the Minority Finance Corporation it is about 277.5. As regards post-matric scholarships also, the Outcome Budget says 1074.04 and in the statement given by the Minority Finance Corporation it is about 338. Regarding business loans to the minorities, the Outcome Budget says 170, fiscal and finances it is 5.36 and in the statement given by the Minority Finance Corporation it is about 170, it is right as far as the figures are concerned. But as regards Training and Employment, the fiscal Economic Survey says 1027 whereas the Outcome Budget says 1716 and in the statement given by the Minority Finance Corporation it is about 242. Training and Employment finances say 8.81 in the Economic Survey whereas the Outcome Budget says 35.60 and in the statement given by the Minority Finance Corporation it is about 5.59.

Again there are three different statements i.e. Economic Survey, Outcome Budget and finally the Statement given by the Minority Finance Corporation. The other important thing to which my good friend Mr. M.A. Gafoor will also agree.

During the course of the meeting of the Committee on Welfare of Minorities, this book was given to all of us on 05-09-2006 and if we compare these figures, again they are quite different. Now the question is that which figures are to be believed. Which are the correct figures? Economic Survey says one, Outcome Budget says the other and the Statement of the Corporation says the different. I have also the figures pertaining to the year 2005 with me right now. The reason for us to request the Government to constitute a Nodal Agency for disbursement of scholarship amount is that figures given in various forms are not being tallied with one another. The official working in the Minority Finance Corporation are not at all serious and sincere enough in discharging their duties and responsibilities. Mr. Chairman, Sir, I once again would like to go on record and request the Government to please publish a White Paper and an immediate enquiry should be conducted as to how many individuals have been benefited by virtue of implementation of various schemes to the muslim minorities in the State. As regards the disbursement of scholarship amount, the Hon'ble Minister has just now stated that a Government Order was issued. Regarding scholarships, the Government has promised in this House that minority students will be paid on a par with the BC students. According to the statement which I have, it says that from class III to V, scholarships to minority students is nil, but for the BC students it is Rs. 2700/- and it has been enhanced to Rs. 3,000/- recently. Again from class VI to VII, the minority students are getting Rs. 400/- whereas the BC students are getting Rs. 2700/- while the VIII class studying BC students are getting Rs. 4300/-. As per the G.O.Ms.No.33 dated 07-11-2006, from class III to V, the BC students are getting Rs. 3380/- and according to the same G.O. the minority students will get only Rs. 400/-. If we go by these figures, how can the Government pay the scholarship amounts to the minority students on a par with the BC students? From Class VII to Intermediate, the BC Students are getting Rs. 4120/- per annum. Again, the same G.O. says that there are not boarding and hostel facilities to the Minority Students. Again if we see, from Class III to VII, the amount has been enhanced from Rs. 400/- to Rs. 700/-.

మ.12-30

In this, they said that there is no boarding or hostel facility for minorities. So, we would not be giving. Again, when we see Class III and Class VII, from Rs.400/- it is being made to Rs.600/- Where has it come on par with that? About post-matric scholarships also, for IX and X Classes, the Minorities Finance Corporation says that they will be giving Rs.800/-. Previously, it was Rs.600/-. There is only an increase of Rs.200/-. Well, a B.C. student gets Rs.4,120/-. My question is that when the Government is claiming that scholarships of minorities are being brought on par with B.Cs., why this

G.O. has been issued? This G.O. says no. From Rs.400/-, it is made to Rs.600/- and from Rs.600/- it is being increased to Rs.800/-. A B.C. student studying Intermediate gets Rs.4,000/- per annum whereas the minority student would be getting only Rs.2,500/-. In Urdu Academy, the Hon'ble Minister has said that it would be brought on par with that. But this G.O. which has been issued says that the student studying in Urdu Academy will get only Rs.500/-. The B.C. student studying diploma gets Rs.4,000/- and again Rs.500/- is being given by Urdu Academy. A B.C. student studying graduation gets Rs.4,000/- and the Minorities Finance Corporation would be giving only Rs.2,500/- per month and the Urdu Academy is giving only Rs.650/-. In Post Graduation, a B.C. student gets Rs.5,250/- in the students managed hostels they are getting Rs.2,500/- whereas the Urdu Academy is giving only Rs.800/- per month. The question which arises would be how far it is true that a muslim minority student would be getting the same scholarship on par with the B.C. student.

About the Wakf properties. We have mentioned about the Wakf properties and also as to what is the Government doing and what is the Minorities Welfare Department doing to recover the Wakf properties which have been identified by the Minorities Welfare Committee of the Assembly. At Gachibowli, an extent of Ac.1,650 of land is identified as wakf property. At Maheswaram also, there are wakf lands. At International Airport, Shamshabad also, we have wakf property. Even the Electronic City at Aluru village is a wakf land. So many properties, nearly Ac.11,000 of land has been identified as wakf land. They are not only identified but even the revenue department has accepted and said that yes these lands belong to wakf. If they are wakf lands, how can those lands were allotted for setting up of Multi National Companies. Also, whatever land is vacant and not yet been allotted to anybody, the said lands should be immediately released to the Wakf Board.

Speaker Sir, about the Wakf Board, there is no Wakf Board. The Board is not yet constituted. When would the Wakf Board be constituted? The Wakf Board is functioning without a Special Officer. We would like to know as to when would the Special Officer be appointed? In the districts, there are Minorities Welfare Officers. I have mentioned about 15 officers of whom only five are muslims. Non urdu speaking Assistants are getting promoted as the Directors. We would like to know as to when would all the officers get appointed.

About implementation of urdu language, I have spoken already. In each district headquarter, there is not even a single person to receive the application given in urdu language. Nothing has been mentioned about this. I request the Hon'ble Minister to please reply to the querries raised.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, నాకు కొంచెం ఎక్కువ సమయం కావాలి. నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మేం మైనారిటీల సంక్షేమానికి 123 కోట్లకు పెంచామని ప్రభుత్వమేమో ఘనంగా చెబుతున్నది కానీ స్కాలర్‌షిప్పులకు మీరు ఇస్తామన్న మొత్తం తీసివేస్తే మైనారిటీ సంక్షేమంకోసం మీరు ఏమి పెంచారో క్లారిఫై చేయవలసిన అవసరముంది. గత సంవత్సరం ప్రభుత్వం ఒక కొత్త ఆలోచన తెచ్చింది అదేమంటే స్కాలర్‌షిప్పులు ఇవ్వాలని, ఈ ఆలోచన మంచిదే, మేం కాదనం. కానీ డబ్బులు మాత్రం కేటాయించలేదు.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

నేను చెప్పినదానిలో మీకు అతీతమైనది ఏమి కనిపిస్తుందో నాకు అర్థం కావడంలేదు. మేం ప్రజలందరి సంక్షేమంకోసం పాటుపడతాం. ప్రజలలో మైనారిటీలు కూడా ఒక భాగమే. మైనారిటీల హక్కులకోసం మరింత పాటుపడేవారమే. నా పాయింట్ ఏమిటంటే గత సంవత్సరం ప్రభుత్వం జీవో నంబరు 133 జారీచేసి రెగ్యులర్ స్కీములన్నీ పక్కనపెట్టి ఆ డబ్బులన్నీ డైవర్టు చేస్తున్నారు. కావున ఆ విధంగా తెచ్చిన జీవో నంబరు 133ను స్క్రాప్ చేస్తారా? లేదా? ముఖ్యమైన విషయమేమంటే మైనారిటీల సంక్షేమం అంటే మైనారిటీల భాషకు కూడా సంబంధించిన సమస్య. రాష్ట్రంలో ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించినా ఉర్దూ పట్ల వివక్ష చూపుతున్నారు. దానిని అమలు చేసే అధికారం గౌరవ మైనారిటి శాఖా మంత్రిగారికి లేదు. అది విద్యాశాఖకు సంబంధించిన విషయం అంటున్నారు. ఉర్దూ ఉపాధ్యాయులకు గానీ, ఉర్దూ బాష అమలుజరుగుతున్న విధానంలో అన్యాయంగానీ, ఉర్దూ చదువుతున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నది. కళాశాలల్లో, పాఠశాలల్లోని విద్యార్థులకు చాలా అన్యాయం జరుగుతున్నది. మైనారిటీల సంక్షేమం లాంటి కార్యక్రమాల మీద అదుపు లేదు.

రెండవది మైనారిటీల వక్ఫ్ ఆస్తుల విషయానికి వస్తే రెవిన్యూ శాఖకు, మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు పొత్తు లేదు. ఎందుకంటే వక్ఫ్ చట్టంలో అవసరమైన సవరణలు తేనందువల్ల ప్రభుత్వమే పెద్ద కబ్జాదారుగా ఉంది. వక్ఫ్ ఆస్తులను అధిక భాగం ప్రభుత్వమే కబ్జా చేసింది. ప్రభుత్వంలోని మైనారిటీ సంక్షేమ శాఖకు, రెవిన్యూ శాఖకు పొత్తు లేదు. మైనారిటీ సంక్షేమశాఖకు రెవిన్యూ శాఖవారు సహకరించడంలేదు. మేం ఈ విషయంలో చాలా కాలంనుంచి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కోర్టు కేసులలో సహకరించడానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటుచేసి, నిధులు అందజేసినచో వక్ఫ్ ఆస్తులను కాపాడుకోవచ్చు. దానిగురించి మంత్రిగారు ఎప్పుడూ మాట్లాడలేదు. మైనారిటీలకు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను కాపాడాలన్న చిత్తశుద్ధి మీకు ఉంటే దానికోసం మెకానిజం ఏర్పాటుచేయండి. మైనారిటీల వక్ఫ్ ఆస్తులు వేల కోట్ల రూపాయల విలువగలవి కబ్జాకు గురైనవి. ఆ ఆస్తులను కాపాడినచో మైనారిటీలకు ప్రభుత్వం నుంచి డబ్బు కేటాయించవలసిన అవసరంలేదు. దానిమీద ఎలాంటి శ్రద్ధ ప్రభుత్వానికి లేదు. కాబట్టి మంత్రిగారు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగారు మైనారిటీ సంక్షేమ శాఖ తరపున ఈ ఆస్తులను కాపాడడానికి వారివద్ద కార్యాచరణ ప్రణాళిక ఉన్నదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఇప్పుడు గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను డైరక్ట్ చేశామన్నారు. ఫైనాన్స్ కార్పోరేషన్ హాస్టల్‌లో పిల్లలను చేర్చుకోవడం, వారి సంక్షేమం చూడడం మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు సంబంధం ఏమిటి? మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఫైనాన్స్ కార్పోరేషన్, దాని బాధ్యతలు, విధులు వేరు. దానికోసం మీరు సోషల్ వెల్ఫేర్ డైరక్టరేట్/డెరక్టరేట్‌లాగా మైనారిటీ వెల్ఫేర్ డైరక్టరేట్‌ను ఏర్పాటుచేయండి. అలా ఏర్పాటుచేసి మైనారిటీలకోసం పథకాలు అమలుచేయండి. ప్రతి పథకాన్ని మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు అప్పగిస్తే వారెలా చేయగలరు. వారికి తగిన సిబ్బంది లేరు, నిధులు లేవు. నిధులు, తగిన సిబ్బంది లేకపోతే పనులు జరగవు. కేటాయింపులలో మాత్రం లెక్కలు కనిపిస్తాయి. కానీ కేటాయించిన నిధులు కూడా ఖర్చు కావు. దానికోసం మీరు ఒక డైరక్టరేట్‌ను ఏర్పాటు చేస్తారా? లేదా? రీకన్సిలేషన్‌కు సంబంధించి మీరేమి చేస్తారు. ఉర్దూ భాషను కాపాడడానికి మీరేమి చర్యలు తీసుకుంటారు? నిధులు ఎలా కేటాయిస్తారు?

(అంతరాయం)

మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఫరీదుద్దీన్ గారు మాట్లాడలేదు గానీ షబ్బీర్‌గారు ఈ మధ్య మాట్లాడినట్లు పేపర్లలో చూశాం. ఎందుకంటే ఇది సందర్భం కాబట్టి ప్రభుత్వం క్లారిఫై చేయాలి. మైనారిటీలకు రిజర్వేషనుకు సంబంధించి 4 శాతం ఇస్తారా, 5 శాతం ఇస్తారా? ఆ విషయమై ప్రజలు ప్రభుత్వం స్పందన ఏమిటని మమ్ములను అడుగుతున్నారు. ప్రభుత్వం స్టాండ్ ఏమిటో ఈ సభలో క్లారిఫై చేయాలి. ప్రభుత్వం సచార్ కమిటీ నివేదికను దృష్టిలో పెట్టుకున్నదా? సచార్ కమిటీ నివేదికను దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయిస్తే మంచిది. మైనారిటీలకు రిజర్వేషన్లు సచార్ కమిటీ రిపోర్టును ఆధారం చేసుకుని చేస్తుందా, మరియు మైనారిటీలకు నిధుల విషయంలో ప్రభుత్వం క్లారిఫై చేయాలి.

మ 12.40

డా. కె. నగేష్:- సర్. ఒవైసీ గారు, గఫూర్ గారు చెప్పినదానితోపూర్తిగా ఏకీభవిస్తూ రెండు, మూడు పాయింట్స్ చెబుతాను. సచార్ కమిటీ నివేదికను అమలు చేస్తారా, లేదా అని చాలా స్పష్టంగా అడిగాము. ఇవ్వాళ తీర్మాన రూపంలోకూడా ఇచ్చారు. ప్రభుత్వం తరపున సమాధానం రావలసి ఉంది కానీ చెప్పలేదు. నోడల్ ఏజెన్సీలాగా ఇంతకు ముందు చెప్పినట్లుగా ఒక డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లయితే ఎస్.సి., ఎస్.టి., బి.సి. వెల్‌ఫేర్‌కులాగా మైనారిటీలకు కూడా ఉపయోగపడుతుంది. నేను ప్రధానంగా చాలా స్పష్టంగా అడిగాను. అల్ప సంఖ్యాక వర్గ సంక్షేమం అంటే అల్ప సంఖ్యాక వర్గాలలో మత పరంగా తీసుకుంటున్నాము కాబట్టి మిగతా మతా లలో క్రిస్టియన్స్ కానీ, జైన్స్ కానీ, బుద్ధిస్ట్‌లు, పార్శీలు, సిక్కులు కానీ వీరిని కూడా మనం ఇన్‌క్లూడ్ చేసి బడ్జెట్ పెంచి ఈ రు.120 కోట్లు కాకుండా మితగా వర్గాలను కలుపుకుంటే అల్పసంఖ్యాక వర్గాలు అవుతాయి. లేక పోతే అల్పసంఖ్యాక వర్గం అవుతుంది. అల్పసంఖ్యాక వర్గాలుగా టేకప్ చేసినప్పుడు మిగతా వారిని కూడా మనం టేకప్ చేయాలి. డబ్బులు కూడా పెంచాలి. సచార్ కమిటీ ప్రకారంగా ముస్లిమ్స్‌లో ఉన్నటువంటి అణగా రిన వర్గాలను మనం కాపాడుకోవాలి. కాబట్టి స్పష్టంగా నేను అల్పసంఖ్యాక వర్గాలు మిగతా మతాల వారికి ప్రభుత్వం ఏ రకంగా చర్యలు తీసుకుంటుందో, ఆ డిపార్ట్‌మెంట్ ఏ రకంగా టేకప్ చేస్తుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలీ:- అధ్యక్షా, విజయవాడ నగరంలో ముస్లిం పాప్యులేషన్ చాలా ఎక్కువగా ఉంది. అక్కడ కనీసం ఉర్దూ జూనియర్ కాలేజీ కానీ, డిగ్రీ కాలేజ్ కానీ లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది ఉంది. మా మిని స్టర్ గారికి చెబితే అది నాకు సంబంధం లేదు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారిది అంటారు. టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ చదివిన తరువాత ఉర్దూ మీడియం ఎక్కడ చదవాలి అన్నది పెద్ద సమస్య అయింది. ఇంటర్మీడియట్ పూర్తి అయిన తరువాత డిగ్రీ చదవాలంటే ఇతర జిల్లాలకు వెళ్లవలసిన పరిస్థితి వస్తున్నది. ముఖ్యంగా సచార్ కమిటీ చెప్పారు. మినిస్టర్ గారు చెప్పారు. మైనారిటీ వర్గం వెనుకబడి ఉండడానికి కారణం ఏమిటి అంటే ఈ యొక్క విద్యావిధానం అని చెబుతున్నాము. ఆ విద్యను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అది లోపిస్తున్నది. కనుక విద్యను అభివృద్ధి చేయడానికి ఈ యొక్క మైనారిటీ శాఖా మంత్రి గారికి అధికా రాలు ఇచ్చి దానిని డెవలప్‌మెంట్ చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. విజయవాడ నగరంలో కాలేజీ గురించి ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు వాగ్దానం చేశారు. దానిని అమలు చేయడానికి చర్యలు తీసు కోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ షేక్ సుబాని (గుంటూరు 1):- అధ్యక్షా, ఉర్దూ రాని టీచర్స్‌ను కూడా ఉర్దూ స్కూల్ టీచర్స్‌గా వేస్తున్నారు. గౌరవ మంత్రి గారు దానిని పరిశీలించాలి. ఉర్దూ చదువు వచ్చిన వారినే టీచర్స్‌గా పెట్టాలి. తెలుగు, ఇంగ్లీషు మీడియం వారిని, ఉర్దూ రాని వారిని టీచర్లగా పెడుతన్నారు. ఉర్దూ స్కూల్స్‌కు టీచర్స్‌గా పెడుతున్నారు. పోస్టులు ఎక్కడ ఉన్నా కూడా ఉర్దూ టీచర్స్‌తో భర్తీ చేసి ఉర్దూకు ప్రత్యేకంగా టీచర్లను వేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఉర్దూ స్టూడెంట్‌కు తెలుగు చెబితే ఎలా అర్థం అవుతుంది? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వక్ఫ్‌బోర్డు భూములను కబ్జా చేస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నప్పుడే కొన్ని కబ్జా భూములు మేము సర్వే చేశాము. సభ్యులు ఒక్క ఎయిర్ పోర్టు గురించే మాట్లాడుతున్నారు. అలగా మైనారిటీలకు ఏ జిల్లాలో ఏమి చేస్తున్నారు., సెల్ఫ్ కోర్సులు, మెకానిక్ అన్నీ చెప్పారు. చాలా సంతోషం. ఏ జిల్లాలో ఎంత ఇచ్చారు? ఎంతమందికి ఇచ్చారు అన్నది కూడా పరిశీలించాలి. కోస్టల్ ఆంధ్రాలో కూడా మైనారిటీ ముస్లిమ్స్ ఎక్కువ ఉన్నారు. కోస్టల్ ఆంధ్రా ముస్లిమ్‌లకు కొంత అన్యాయం జరుగుతోంది. అధికారుల వల్ల జరుగుతోందో, ఏ విధంగా జరుగుతోందో చూడాలి. కోస్టల్ ఆంధ్రాలో గుంటూరులో కాని ఇతర చోట్ల కానీ అన్యాయం జరుగుతోంది. అవన్నీ కూడా మీరు దయచేసి పరిశీలించాలి. మైనారిటీలకు గత ప్రభుత్వంకన్నా ఎక్కువగా బడ్జెట్ కేటాయించారు. కానీ మైనారిటీలు ఎక్కువగా ఉన్నారు. ఇంకా కేటాయించినా తక్కువ అవుతుంది. కాబట్టి ఎక్కువ కేటాయిస్తారని ఆశిస్తున్నాను.

جناب محمد فریدالدین۔ معزز رکن نے Base on Socio Economic Survey and Minority Finance Corporation کا ڈاٹا اور Out-come Budget کے figures پیش کئے اور کہہ رہے ہیں کہ یہ figures ایک دوسرے سے مختلف ہیں۔ میں معزز رکن کو یہ بتلانا چاہتا ہوں کہ یہ On going Scheme ہوتے ہیں جنوری میں ایک figures ہوتے ہیں تو مارچ میں وہ figures بدل جاتے ہیں۔ Socio Economic Survey کی رپورٹ میں جو figures دیئے گئے ہیں وہ نومبر کے مہینے تک کے ہیں ۔ جنوری اور فبروری میں یہ figures بدل جاتے ہیں اور Financial Year کے ختم تک figures اور بھی بدل جاتے ہیں۔

---

SRI AKBARUDDIN OWAISI : These figures are not my figures. The figures are given by the Government. Then, how can such an explanation be given?

(INTERRUPTIONS)

It is a very sad thing sir. The Government is contradicting its own figures.

CHAIRMAN : How can it be contradictory? No, it is not contradicting. Let the Minister give the reply.

SRI AKBARUDDIN OWAISI : The Hon'ble Finance Minister is here Sir. He is the seniormost person sitting here. He should say as to whether what the Minister says is right or wrong. If I am wrong, I will leave everything and go out from here.

SRI K. ROSAIAH : I would like to suggest to our young friend Akbar that neither he is wrong nor the Minister is wrong. Both are right. Actually, the estimates will be of different types. Keeping in view the future, rough estimates will be prepared. Quick estimates, adhoc estimates and the third category is based on ground realities, the revised estimates. There will be a difference in the estimates. ఫైనాన్షియల్ ఇయర్ క్లోజ్ అయిన తరువాత వచ్చేటువంటి డేటా కరక్టుగా ఉంటుంది. Actually, as everybody knows well, each

budget is an estimate. At the end of the financial year, if anybody gets up and say as to what you have projected in the Budget is something else and the real expenditure is something else, yes, it will be always there. Estimates does not mean it is the accurate figure. Kindly understand.

SRI AKBARUDDIN OWAISI : I am not disputing as to what the Finance Minister is saying. The only thing, if the figures are wrong, it can be different. Why is it that in few instances, figures are tallying and in some instances, they are not. If there has to be a difference and if the difference is marginal, it is understandable. But the difference is in thousands and lakhs. The Minister has to clarify the reasons as to why there is such a huge difference. The Economic Survey says 3,374 bankable schemes and the Outcome says 6,200 and the Statement given by the Minorities Finance Corporation says 5,000. There is a difference of thousands and if we see the figures given by Maulana Abul Kalam Azad Institute, here the figures are tallying. The Economic Survey says 553, the Outcome 553 and the figure given by the department is also 553. The figure given by the Finance is 159. It is tallying here. Why is it not tallying with other sub-heads?

CHAIRMAN : Let the Minister gets an opportunity.

جناب محمد فرید الدین۔ پورے اسکیم On going ہیں آج ایک figure ہوتا ہے تو کل دوسرا figure ہوجاتا ہے پھر اسکے بعد مارچ میں اسمیں اور بھی Changes آجاتے ہیں۔ Achivements اور آگے بھی جا سکتا ہے۔

---

SRI AKBARUDDIN OWAISI : Then these books should not have been supplied to us.

CHAIRMAN : Let him complete the clarification.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI : Then these books do no hold any value.

మ. 12.50

CHAIRMAN He has given you an assurance that he will call for a meeting and clarify all those issues. Please sit down.

SRI AKBARUDDIN OWAISI : It is not right. There is no proper clarification being given

جناب محمد فرید الدین۔ نومبر کو اگر base بنائیں گے تو 100% صحیح ہے ۔ بینارٹیز کا out come بحث کے figures اور Socio Economic Survey کے figures الگ الگ ہوتے ہیں ۔

---

SRI AKBARUDDIN OWAISI : The point which I want to prove with this wrong figures is there is corruption in Minority Finance Corporation. White paper should be issued. There is no sincerity in that Corporation.

جناب فرید الدین۔ میں کل ہی ایک میٹنگ طلب کرکے figers کس طرح سے tally ہوتے ہیں بتلاؤں گا ۔ دوسرا clarification اسکالرشپس کے تعلق سے پوچھے کہ اسکالرشپس on par بی۔ییز۔ نہیں ہے۔

---

They are giving post-matric scholarships totally on par with BCs . Regarding pre-matric Scholarships they are not giving scholarships.

صرف اُن لوگوں کے پاس Hostels Facility ہے جس کو وہ بچّوں کو provide کرتے ہیں۔ جبکہ ہمارے پاس کوئی ہاسٹل موجود نہیں ہے۔ لہذا ہم لوگ اسکالرشپس کو بڑھاکر -/400 روپیوں سے -/600 اور -/600 روپیوں سے -/800 روپئے کردیئے ہیں۔ لہذا اسکالرشپس میں کوئی disparity نہیں ہے اور ہم Post Matric Scholarships کو totally on par with B.Cs. دے رہے ہیں۔ اور اس سے ہٹ کر وقف پراپرٹیز کے تعلق سے جو ناجائز قبضے ہیں اُن کو برخواست کرنے کے تعلق سے کہا گیا ہے diffenitely اُس پر action لے رہے ہیں۔ دفعہ 54-55 کے تحت ناجائز کو قابضین کو نوٹس جاری کردیئے گئے ہیں ۔ ہم برابر وقف پراپرٹی کی حفاظت کر رہے ہیں۔

---

శ్రీ ఎ. గోవిందనాయక్: అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్ గారికి ఉర్దూ రాదు.

ఒక గౌరవ సభ్యుడు: తెలుగు నై ఆతా బోలే తో?

CHAIRMAN : We will take that in light manner.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్: డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్స్‌ను ముస్లిం ఆఫీసర్స్‌ను అపాయింట్ చేయాలని అడిగారు. తప్పకుండా ఆ విధంగా చర్యలు తీసుకుంటాము. ముస్లిం ఆఫీసర్స్ కొరత వున్నందువల్ల మనం చేయలేకపోతున్నాము. ఏది ఏమి అయినప్పటికీ వచ్చే ఎకాడమిక్ యియర్ నుండి మొత్తం డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్స్ గా ముస్లిమ్స్ అపాయింట్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాము. ఉర్దు భాషను పరిరక్షించడానికి కూడా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. గఫూర్ గారు మాట్లాడుతూ మైనారిటీస్ వెల్ఫేర్ గురించి ఏమీ చేయలేదని, కేవలం స్కాలర్‌షిప్స్ మాత్రం పెంచారని అన్నారు. వెల్ఫేర్ స్కీమ్స్ యధాతథంగా కంటిన్యూ అవుతున్నాయి. 133 జీవో ద్వారా కొన్ని స్కీమ్స్ తాత్కాలికంగా ఆపి వేశారు సరిగా నడవడం లేదని. ఓపెన్ స్కూల్స్ రివైవ్ చేశాము, మరలా నడుస్తున్నాయి. ఇందిర మహిళా అభివృద్ధి యోజన, సనత్కారి యోజన తీసివేసి స్మాల్ లోన్ బిజినెస్ అని పేరు పెట్టాము. అది కూడా కొనసాగుతున్నది. షాదీఖానాల కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 3 కోట్లు కేటాయించడం జరిగింది. అన్ని స్కీమ్స్ రివైవ్ చేశాము. ఏ స్కీమ్ కూడా ఆపడం లేదు. మైనారిటీస్ ఎడ్యుకేషన్ లోన్ విషయంలో బడ్జెట్ తగినంతగా లేనందున, ఎక్కువ అప్లికేషన్స్ వచ్చినందున వున్న బడ్జెట్ మేరకు అప్లికేషన్స్ ఫుల్‌ఫిల్ చేశాము. కాకపోతే రు. 5 కోట్లు వచ్చే సంవత్సరంలో కూడా పెట్టుకున్నాము. అంతే కాకుండా మనం ఫీజ్ రియంబర్స్‌మెంట్ యిస్తున్నాము వచ్చే సంవత్సరం నుండి. అందువల్ల లోన్ అవసరం అంతగా వుండదని నేను భావిస్తున్నాను. ఫీజ్ రియంబర్స్‌మెంట్ మాత్రమే కాకుండా అడిషనల్‌గా అవసరమైతే రు. 5 కోట్ల మేరకు లోన్స్ యివ్వడానికి డబ్బు కేటాయించడం జరిగింది. నాజర్‌వలీ గారు మాట్లాడుతూ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గురించి చెప్పారు. ' మంత్రిగారు ఈ సబ్జెక్ట్ తనది కాదని చెబుతారు' అంటూ జవాబు కూడా వారే

చెప్పారు. నిజమే, ఈ సబ్జెక్ట్ నాది కాదు. అయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా వున్న సమస్య గనుక, ఎడ్యుకేషన్ మంత్రిగారితో, ముఖ్యమంత్రిగారితో సంప్రదిస్తాను. దాని గురించి ముఖ్యమంత్రిగారు ఏవయినా చర్యలు తీసుకుంటారు. సుభానీగారు మాట్లాడుతూ ఉర్దూ టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నందున ఫిలప్ చేయవలసిందిగా కోరారు. నేను విద్యా శాఖ మంత్రిగారితో సంప్రదింపులు చేస్తాను. ఎక్కడెక్కడ ఖాళీలు వున్నాయనేది వ్రాత పూర్వకంగా యిచ్చాము. డియస్‌సి ద్వారా ఈ పోస్టులను ఫిలప్ చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Sir, what the Hon'ble Minister is saying is that figures changed. Fine. I do not want to go into the debate. But for the year 2005-2006 financial year is closed……..

CHAIRMAN : Can I interrupt you. The Minister has also told you a date. He said tomorrow itself he will call for a meeting and give you clarification with figures with the concerned Official. You should appreciate that stand.

SRI AKBARUDDIN OWAISI : I appreciate Sir. But one thing I would like to say is for 2006-2007 O.K. there might be variation. For 2005-2006, the financial year is closed. Now you see, the Economic Survey for 2005-2006 says Economic Assistance Scheme 7000708, the outcome says 8000010. Minority department says 716. Sir, you just think, I have the full statement, that year is closed but still it is not being done and Hon'ble Minister is not giving proper reply regarding the Wakf properties, about the Wakf properties which have been identified as wakf. No proper answer is given. As far as Urdu is concerned our party has been demanding from long that a $2^{nd}$ Official Language Commission be appointed for effective implementation of Urdu as $2^{nd}$ Official language in 15 districts. I would like to know does the Minister has any reply. So far as the Minority Corporation is concerned, it has failed. I am once again coming on record and saying to live up to the task in its first 10 months. The Corporation could not achieve any of the physical and financial targets. This is obvious from the varying figures given by various budget documents. Not a single student has been given scholarships. Our party demands white paper on that. Lastly Sir, there is urgent need to improve the functioning of the centre for education development of minority apart from running coaching centres for minority students appearing for competitive exams such as All India Services. Sir, I demand that similar coaching should be arranged for minority students for preparing for competitive exams like EAMCET, ECET, ICET, LAWCET, etc. Lastly Sir, about the Sachar Committee recommendations, the Committee should be constituted to at least study the recommendations of Sachar Committee. About reservations Sir ….

CHAIRMAN : We will come back on that.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, యిప్పుడు మంత్రిగారు తమ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా చెబుతున్నారు. ఆమోదించాలని వారు అన్నందుకు మాకు చాలా అభ్యంతరం వుంది. ఒకటి, వారి ఒక్కరి బాధ్యత కాదు, మంత్రివర్గానికి సంబంధించిన కలెక్టివ్ బాధ్యత. ఓవైసి గారు, గఫూర్ గారు అంతా అదే అడిగారు. మీకంటే ముందున్న వారు చాలా మసీదులకు, చర్చిలకు మంజూర్లు యిచ్చారు. మంజూరు యిచ్చి పేమెంట్‌కు సంబంధించి రావడంలేదు. మీరు మాత్రం కరీంనగర్‌లో , యిష్టం వచ్చిన చోట్ల చాలా యిచ్చుకున్నారు . మీరు అనుకునే మైనారిటీస్ రాజకీయ గొడుగు క్రింద వుంటేనే అవన్నీ వస్తాయి. లేనట్లయితే సహాయం రావడానికి వీలు లేదా?

మ.1.00

అధ్యక్షా, నేను చెప్పింది వారికి ఇంకా స్పష్టంగా అర్థం కావడం లేదు. నేను చెప్పినవన్నీ మీ నోటీసులో ఉన్నాయా? డిపార్టుమెంట్ మీకు చెప్పిందా? నా దగ్గర ఆ స్కీమ్ కింద డబ్బులు రాకపోతే, కలెక్టరు దగ్గరకు వెళ్లి అడిగితే, ఇవ్వలేం ఇవ్వలేం అంటున్నారు.

శ్రీ ఫరీదుద్దీన్ మహమ్మద్ : సార్, గౌ.సభ్యులు నగేష్ గారు మాట్లాడుతూ, మైనార్టీల పద్దు కింద కేవలం ముస్లింలే లబ్ధిపొందుతున్నారు. ఇతర మైనార్టీ వర్గాలు పొందడం లేదు అన్నారు. మైనార్టీలు అంటే ముస్లింలతోపాటు, సిక్కులు, బుద్ధిస్టులు, పార్సీలు కూడా ఉన్నారు. It applies to all. నా దగ్గర మొత్తం డేటా లేదు. ఒక సంవత్సరం ఫిగర్స్ మాత్రం చెపుతాను. 2005-06 సంవత్సరానికి గాను, 5279 మంది క్రిస్టియన్లను రూ.169 లక్షల 80 వేలతో సహకరించడం జరిగింది. అదే విధంగా 90 మంది సిక్కులకు, ఒక బుద్ధిస్టుకు, 24 మంది పార్సీలకు సహాయం చేయడమయింది. ఆ విధంగా ఎవరి దగ్గర నుండి అప్లికేషన్స్ వచ్చినా, తప్పకుండా వాటన్నింటిని కన్సిడర్ చేస్తున్నాము. వారికి కూడా చెప్పడం జరుగుతున్నది. స్కాలర్‌షిప్పుల్లో కూడా వారికి అవకాశం ఇస్తున్నాము. ఇదే కాకుండా, అక్బరుద్దీన్‌గారు చెప్పిన విషయాలకు నేను ఇంతకు ముందే చెప్పాను. ఫిగర్స్ గురించి నేను రేపే వారితో ఒక మీటింగు ఏర్పాటు చేస్తాను. అందులో తప్పులు ఉంటే, సవరించుకుంటాము. కాకపోతే

اکبر صاحب نے ٹریننگ کے لئے تعلق سے جو کہے ہیں وہ بھی شامل کر لیں گے۔

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ వక్ఫ్ ప్రాపర్టీస్ గురించి చెప్పమని అడిగారు)

جناب اکبرالدین اویسی۔ آئی۔آئی۔ٹی۔ اور دیگر کمپنیاں آگئی ہیں اُن کمپنیوں میں جو لیبر کی ضرورت ہے اُس کے لئے ٹریننگ فراہم کی جائے تاکہ وہاں لوگ روزگار حاصل کر سکے۔

అధ్యక్షా, వక్ఫ్ ప్రాపర్టీస్ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆక్రమణకు గురయినవి కావు. సంవత్సరాల తరబడి ఈ సమస్య ఉంది. దాని గురించి ప్రయత్నాలు చేస్తున్నాము. అయినా, గౌ.సభ్యుల సలహాలు తీసుకుని , వాటిని పకడ్బందీగా ఏ విధంగా ఆచరణలో పెట్టాలో ఆలోచించి, ముందుకు సాగుతాం. ఇప్పుడే నోముల నర్సింహయ్యగారు చెప్పారు. గ్రాంట్ ఇన్ ఏయిడ్ గురించి. గ్రాంట్ ఇన్ ఏయిడ్ అందరికీ సమానంగా ఇస్తున్నాము. ఎక్కడెక్కడ నుండి ప్రపోజల్స్ వస్తున్నాయో, వాటన్నింటికి ఇస్తున్నాము. రైస్‌ను టై అప్ చేసి కొన్ని చోట్ల శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది. క్యాష్ పోర్షన్ రిలీజ్ చేశాము. అయితే కొన్ని చోట్ల రైస్ పోర్షన్ పెండింగులో ఉంది. ప్రతి జిల్లాలో పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి మొదలైన డిపార్టుమెంట్లు రైస్ కాంపొనెంట్ మొత్తం వాడుకున్నారు. కాబట్టి మనం కూడా దీంట్లో పెట్టుకుంటే ఇంకా ఎక్కువ వర్క్స్ ఎక్స్‌ట్రాక్ట్ చేసుకోవచ్చు, రైసు ఇవ్వమని ముఖ్యమంత్రిగారిని అడిగితే, వారు ఒ.కే. అన్నారు. ఆ ప్రకారం రైస్ ఇచ్చాము. ఇచ్చిన తరువాత ఆ టైమ్‌లో ఎవరయితే వర్క్స్ కంప్లీట్ చేసుకున్నారో వారందరికీ రైస్ దొరికింది. కంప్లీట్ చేయని వారికి రైస్ దొరకలేదు. అదొక్కటే పెండింగులో ఉంది. క్యాష్ కాంపొనెంట్‌కు సంబంధించి మాత్రం

ఎక్కడా పెండింగులో లేదు. కొత్తగా వచ్చే వాటికి ఇప్పుడు మనం రూ.5 కోట్ల 10 లక్షలు కేటాయించుకోవడం జరిగింది వక్ఫ్ ఇనిస్టిట్యూషన్స్ డెవలప్‌మెంట్ కోసం. దాంట్లో శాంక్షన్స్ ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ నుండి అంతరాయం)

CHAIRMAN : Owaisi saab, you can have a day long programme with the Minister.

శ్రీ ఫరీదుద్దీన్ మహమ్మద్ : స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ విధంగా రాజకీయ పార్టీలు మైనార్టీలకు కేవలం మాటలు చెప్పి, కాలం వెల్లబుచ్చాయో, వాటి గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కాని డా.రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటల్ని ఆచరణలో పెట్టి, చూపెడుతున్నది. దానికి గాను హర్షించకపోయినా పరవాలేదు, కాని విమర్శించే ప్రయత్నం చేయకుండా ఉంటే బాగుంటుంది. ఎందుకంటే హర్షిస్తే మనం ఇంకా ఎక్కువ అడిగే అవకాశం ఉంటుంది. కాబట్టి మీరందరూ ఈ ప్రభుత్వం యొక్క చర్యల్ని హర్షించాలి. మా ప్రభుత్వం తెలుగుదేశం నుండి టేకోవర్ చేసుకొనే సమయంలో ఉన్న రూ. 36 కోట్ల మైనార్టీల బడ్జెట్ ను ఈరోజు రూ. 123 కోట్ల 50 లక్షలకు పెంచుకోవడం జరిగింది. కాబట్టి ఆ విషయాన్ని అప్రిషియేట్ చేసి, ఈ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్ : సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారూ.......

శ్రీ జె. రంగారెడ్డి : సార్, ఒక్క నిమిషం. మా దగ్గర ఉన్న దర్గా గురించి .......(అంటూ ఒక కాగితాన్ని చూపించసాగారు)

ఛైర్మన్ : రంగారెడ్డిగారూ కూర్చోండి. డిమాండ్స్ మీద మాట్లాడుతున్నప్పుడు పర్టిక్యులర్ ఇష్యూ గురించి ఇక్కడ ప్రస్థావించడం మంచిది కాదు. మీరు సెపరేట్‌గా పిటీషన్ ఇవ్వండి. You send me the petition, I will give it to him. నేను చెప్పింది వినండి. కూర్చోండి.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, సంక్షేమ పద్దుల మీద గత వారం రోజుల నుండి వివిధ పార్టీలకు చెందిన 13 మంది సభ్యులు మాట్లాడుతూ వారి వారి సలహాలు, సూచనలిచ్చారు. తెలుగుదేశం పార్టీ నుండి అచ్చన్నాయుడు, సుజాతగారు టి.ఆర్.ఎస్. నుండి నగేష్, సిపిఎం నుండి నర్సింహ, సిపిఐ నుండి దేముడు, బిజెపి నుండి కిషన్ రెడ్డి,బిఎస్‌పి నుండి రాజారావు, జనతా పార్టీ నుండి శశిధర్ రెడ్డి, ఎం.ఐ.ఎం.నుండి ఓవైసీ, సిపిఐ(ఎంఎల్) నుండి గుమ్మడి నర్సయ్య, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నుండి రవిబాబు, స్వర్ణ సుధాకర్‌గారు మాట్లాడారు. కొంత మంది కొన్ని సూచనలు చేశారు. మరి కొంత మంది సభ్యులు ప్రభుత్వం చేసేటటువంటి సంక్షేమ కార్యక్రమాల్ని అభినందిస్తూ మాట్లాడారు. ఇంకా కొంత మంది సభ్యులు మేము ఎంత మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ వారు ప్రతిపక్షం వారు కాబట్టి విమర్శించాలనే ఉద్దేశ్యంతో విమర్శించారు. వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఎప్పుడూ సంక్షేమం గురించి మాట్లాడేటటువంటి తెలుగుదేశం పార్టీ ముఖ్యమైనటువంటి సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఇంకా ఇతర సంక్షేమ శాఖల మీద చర్చ జరుగుతున్నప్పుడు, వారెవరూ లేకుండా కావాలని చెప్పి ఇక్కడ అల్లరి సృష్టించి వెళ్లిపోయారు. అయినప్పటికీ వారికి కూడా నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, నేను గౌ.సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. డా.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం దళితుల పట్ల ఎంత కమిట్‌మెంట్‌తో ఉందో, వారి అభివృద్ధి పట్ల ఎంత చిత్తశుద్ధితో ఉందో తెలియచేయడానికి నేను కొన్ని అంకెలు చెపుతాను.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా మూడు సంవత్సరాలు పూర్తి కాలేదు. తెలుగుదేశం పార్టీ 2003-04లో దిగిపోయే నాటికి సాంఘిక సంక్షేమ శాఖకు రూ.807 కోట్లు కేటాయించింది. ఆ సంవత్సరం ఎన్నికల సంవత్సరం. అయినప్పటికీ రూ. 807 కోట్లు మాత్రమే కేటాయించారు. అయితే 2007-08 సం.లో మేము రూ.1719.10 కోట్లు కేటాయించాము. దీనిని అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ మూడేళ్లల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం దిగపోయే సందర్భంలో కేటాయించిన దాని కంటే రెండింతలు కంటే రూ. 106 కోట్లు ఎక్కువ కేటాయించామని నేను గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎన్నికల సంవత్సరంలో వాళ్లు రూ. 807 కోట్లు కేటాయిస్తే, ఈ ఒక్క సంవత్సరంలోనే మేము రూ. 1719.10 కోట్లు అంటే రెండింతల కంటే రూ.100 కోట్లు ఎక్కువగా కేటాయించాము. అంటే దళితుల అభివృద్ధి కొరకు ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలియచేయడానికి నేను ఈ వివరాలు చెపుతున్నాను. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం అని చెప్పేసి మనవి చేస్తున్నాను.

1999వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ రెండవసారి అధికారంలోకి వచ్చినపుడు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు రూ. 470 కోట్లు కేటాయించి, అయిదు సంవత్సరాల పాలన పూర్తి చేసుకుని, దిగిపోయే సంవత్సరంలో కూడా కేవలం రూ.807 కోట్లు కేటాయించారు. అంటే వాళ్ల అయిదు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సంవత్సరంలో కూడా రెండింతలు కూడా కేటాయించలేదు.
మ.1.10

రూ.470 కోట్లు 1999లో అయితే, 2003-04లో వాళ్లు కేటాయించింది రూ.807 కోట్లు. అంటే, 5 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా వారు కేటాయించింది రెండింతలు కంటే తక్కువ. కాని మేము ఈ 3 సంవత్సరాలలో రెండింతలు అంటే, ఇంకో రూ.100 కోట్లు అదనంగా రూ.1719 కోట్లు కేటాయించి, ఈ బడ్జెటును ప్రవేశ పెడుతున్నాము. ఈ రాష్ట్రంలో రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వానికి దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని రాష్ట్ర ప్రజలందరికీ, సభ్యులకీ మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మా సంక్షేమ శాఖలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చేది విద్యా కార్యక్రమాలకు. మీకు తెలియనిది కాదు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో సగటు అక్షరాస్యత 61 శాతం ఉంటే ఈవేళ దళితుల సగటు అక్షరాస్యత 53.52 శాతం. వీళ్లని మిగతా వర్గాలతో తీసుకుంటే దళితుల విద్య పట్ల ఎక్కువగా నిధులు కేటాయించవలసిన అవసరం ఉందన్న ఉద్దేశ్యంతో సుమారుగా బడ్జెటులో రెండింతలు అనగా 66 శాతం నిధులు విద్యకు కేటాయించడం జరిగింది. ఇదే కాదు, దళితులలో స్త్రీల విద్యాశాతం ఇంకా తక్కువ ఉంది. అది 43.5 శాతం. అందుకోసం దళిత బాలికలకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈ రోజు మా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో ముఖ్యంగా విద్యా విషయంలో హాస్టల్సు, పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్పులు, రెసిడెన్షియల్ స్కూల్సు – అని 3 కేటగిరీస్‌కు నిధులు కేటాయిస్తున్నాం. ఈవేళ రాష్ట్రంలో 2,356 సాంఘిక సంక్షేమ హాస్టల్సు ఉన్నాయి. ఇందులో సుమారు 2,49,792 మంది పిల్లలు చదువుతున్నారు. గత సంవత్సరం కంటే 2006–07లో సుమారు 12 వేల మంది పిల్లలను అదనంగా అడ్మిషనిచ్చి తీసుకోవడం జరిగింది. దళితుల పిల్లలకు విద్య రావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బాలురు గాని, బాలికలు గాని ఎవరు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎవరినీ కాదనకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి దళిత విద్యార్థికీ అడ్మిషను ఇవ్వడం జరిగింది. గతంలో 5 శాతమో, 10 శాతమో పెంచి, అడ్మిషన్సు ఇచ్చేవారు. కాని మేము ఎంతమంది దరఖాస్తు చేసుకుంటే అంతమంది దళిత పిల్లలకు విద్య రావాలనే ఉద్దేశ్యంతో అడ్మిషనివ్వడం జరుగుతోంది.

రాష్ట్రంలో 2,356 హాస్టల్సులో సుమారు 1691 బాలుర, 665 బాలికల హాస్టల్సు ఉన్నాయి. మొత్తం 2,356. వీటిలో 1553 వసతి గృహాలకు ప్రభుత్వ భవనాలు ఉన్నాయి. మిగతా 803 హాస్టల్సును ప్రైవేటు భవనాలలో నడిపిస్తున్నాము. ప్రతి హాస్టలులో ఉండే పిల్లలకు అమ్మాయిలైనా, అబ్బాయిలైనా వారికి నోట్‌బుక్స్, టెక్స్ట్ బుక్స్‌తో బాటు సంవత్సరానికి 2 జతల బట్టలు, 2 సంవత్సరాలకు ఒకసారి బెడ్ మెటీరియల్, గ్లాసు, ప్లేటు, ట్రంకు పెట్టె సరఫరా చేయడం జరుగుతోంది.

2006–07లో రాష్ట్రంలో ఉన్న 2,49,792 మంది పిల్లలకు 2 జతల బట్టలను అందజేయడం జరిగింది. 13.89 లక్షలు అనగా సుమారు 14 లక్షల మీటర్ల బట్టను ఆప్కో వద్ద ఖరీదు చేసి, బట్టలు కుట్టించి పిల్లలకు చేరే విధంగా చేశాము. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్సులో 2 సంవత్సరాల కొకసారి బెడ్‌మెటీరియల్ ఇస్తున్నాము. 1,24,000 మంది పిల్లలకు బెడ్ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ బెడ్ మెటీరియల్ అందజేయడంలో ఆలస్యం అవుతుందని 2007–08 సంవత్సరానికి కావలసిన 14.59 లక్షల మీటర్ల బట్టకు సగం ధర అడ్వాన్సుగా రూ.8 కోట్ల 10 లక్షలు ఇప్పుడే, సకాలంలో అందజేయడం జరిగింది. ఈ విధంగా ప్రతి పిల్లవాడికి సకాలంలో అనగా ఆగస్టు నాటికి 2 జతల బట్టలు, బెడ్ మెటీరియల్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తోంది.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక అక్షరాస్యతా శాతం దళిత బాలికలలో తక్కువ ఉందన్న ఉద్దేశ్యంతో 44 వసతి గృహాలను ప్రత్యేకంగా అమ్మాయిల కోసం మంజూరు చేయడం జరిగింది. అవన్నీ ప్రారంభించడం జరిగింది. ఇదే కాదు. గతంలో 1999లో మెస్ ఛార్జీలను అప్పుడున్న ప్రభుత్వం 10 శాతం పెంచడం జరిగింది. దానిని గౌరవ ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి, దళిత పిల్లలకు తగినంత పౌష్టికాహారం లభించాలనే ఉద్దేశ్యంతో గతంలో ఎన్నడూ లేనంతగా 25 శాతం మెస్ ఛార్జీలను పెంచి, రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి అన్ని రెసిడెన్షియల్ స్కూలు పిల్లలకు పెంచడం జరిగింది. దాని వల్ల అదనంగా రూ.80 కోట్లు బడ్జెటు అయినప్పటికీ, గత జులై నుంచి పెంచి, పిల్లలకు మెనూ నిర్దేశించి ఇవ్వడం జరుగుతోంది.

2006–07లో హాస్టల్సులో చదివే పిల్లలు 10వ తరగతిలో 76 శాతం రిజల్టు సాధించారు. మేము ఈ రాష్ట్రంలో ఉండే డెప్యూటీ డైరెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి, వాళ్లకు ఒక లక్ష్యం నిర్దేశించి, ఈ సంవత్సరం

10వ తరగతిలో 90 శాతం తక్కువ రావడానికి వీలు లేదని, తక్కువ వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి.డి.లకు టార్గెట్స్ పెట్టడం జరిగింది.

హాస్టలు భవనాలకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఈ 3 ఏళ్లలో 445 భవనాలను మంజూరు చేసి, ఇప్పటికే 313 భవనాలను పూర్తి చేయడం జరిగింది. ఇంకా 132 భవనాలు వివిధ దశలలో ఉన్నాయి. వీటిని కూడా సాధ్యమైనంత త్వరలో నిర్మాణం పూర్తి చేసి, ప్రైవేటు బిల్డింగ్సులో ఉన్న వాటిని తగ్గించాలని పని చేస్తున్నాము. ఈ హాస్టల్ భవనాల నిర్మాణానికి రూ.61 కోట్ల 66 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా మరమ్మతులకు ఈ ప్రభుత్వం వచ్చేక రూ.9 కోట్ల 57 లక్షలు పెట్టాము. 2007-08లో హాస్టల్సు మరమ్మతుల కోసం రూ.4 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా 811 హాస్టల్సు అదనంగా మంజూరు చేసి, వాటికి మంచి నీటి సౌకర్యం కల్పించడానికి రూ.4 కోట్ల 5 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. 1077 హాస్టల్సులో 563 కట్టడానికి రూ.11 కోట్ల 27 లక్షలు ఖర్చు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

హాస్టల్సులో చాలా చోట్ల విమర్శలు వస్తున్నాయి. రెండేసి హాస్టల్సుకు ఒక్కొక్క హాస్టలు వార్డెను ఉన్న చోట్ల నిర్వహణ సరిగా జరగడం లేదని విమర్శ వస్తోంది. దానిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికి 194 ఎస్‌డబ్ల్యుఓ పోస్టులను ఇవ్వడం జరిగింది. ఇంకా 150 పోస్టులను నింపడానికి ప్రభుత్వం ప్రపోజల్సు పంపించింది. గౌరవ ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి ఆ 150 పోస్టులను నింపడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వాటిని కూడా సాధ్యమైనంత త్వరలో నింపుతాము. ఎక్కడైనా వసతి గృహంలో పిల్లలకు సరైన సూపర్‌విజన్ లేదని, లోపాలు ఉన్నాయని విమర్శ వస్తున్న మాట వాస్తవం.

మ . 1 . 20

ఇందులో ఉన్నది కూడా వాస్తవం . ఇందులో దాచుకోవలసిన అవసరం లేదు . ఎక్కడయినా మారుమూల ఉన్న హాస్టల్స్‌లో, మండలాల్లో ఎవరన్నా హాస్టల్ వార్డెను సరిగా హెడ్‌క్వార్టర్స్‌లో లేకపోతే అటువంటి చోట కొన్ని విమర్శలు వస్తున్నాయి . గతంలో ఇంతకంటే ఎక్కువగా అధ్వాన్నంగా ఉన్నమాట వాస్తవమే కానీ ఎలక్ట్రానిక్ మీడియా లాంటివి సరిగా లేకపోవడం వలన ఎక్కువగా ప్రజల దృష్టికి రాలేదు . మా ప్రభుత్వం వచ్చే ముందే ఎలక్ట్రానిక్ మీడియా బాగా స్ప్రెడ్ అయింది కాబట్టి ఎక్కడ పొరబాట్లు జరిగినా వస్తున్నది . దానిని చూడాల్సిందే, సరి చేయాల్సిందే కాదని అనడంలేదు . అందుకే హాస్టల్స్‌ను మనం ఎంత బాగా మానీటర్ చేసి కొన్ని లోపాలు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది . కులరహిత సమాజం స్థాపించాలనే ఉద్దేశ్యంతో దానిని వసతిగృహాల నుండే ఎందుకు స్థాపించకూడదనే ఉద్దేశ్యంతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ కాన్సెప్ట్‌తో ఒక కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఇప్పటికి 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్సలను మంజూరు చేశారు . ఒక్కొక్క హాస్టల్ కాంప్లెక్స్‌లోను 400 మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి పిల్లలు ఉంటారు . ఇందులో ఎస్‌సి, ఎస్‌టి, బిసి తారతమ్యం లేకుండా కలసి ఉండడానికి, చదువుకోడానికి అవకాశం ఉంటుంది . ఆ హాస్టల్స్‌లో అన్నిరకాల వసతులు ఏర్పాటుచేస్తాము . ఒక్కొక్క భవనానికి రు . 1 కోటి 50 లక్షల ఖర్చుతో మంజూరు చేశాము . దానికి కావలసిన టాయిలెట్స్, డ్రింకింగ్ వాట ర్, కాంపోండ్ వాల్స్ కట్టి, కావలసిన మంచాలు ఏర్పాటుచేసి ట్యూటర్స్‌ను ఏర్పాటుచేసి మంచి వాతావరణంలో పిల్లలు చదువుకునే విధంగా చేస్తే ఈ విమర్శకు దూరం కావడం జరుగుతుంది . ఈ తారతమ్యాలు లేకుండా కలిసి చదువుకునే

అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కాంప్లెక్స్‌లను మంజూరుచేశాము . రు . 180 కోట్లతో హడ్కో నుండి రుణం తెచ్చి ప్రభుత్వ గ్యారంటీతో మంజూరు చేశారు . మార్చి నెలలో వీటికి టెండర్లు పిలవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఎడ్యుకేషన్ విషయంలో ప్రధానమైనవి రెసిడెన్షియల్ స్కూల్స్ . ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 280 ఉన్న రెసిడెన్షియల్ స్కూల్స్‌ను 300 గా పెంచాము . 1 లక్ష 37 వేల 498 మంది పిల్లలు అందులో వుండి చదువుతున్నారు . మంచి రిజల్ట్సు వస్తున్నాయి . గత సంవత్సరం ఎస్ఎస్‌సిలో ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ నుండి రాసిన పిల్లలకు 94 శాతం రావడం జరిగింది . కొన్ని స్కూల్స్‌లో నూటికి నూరుశాతం అందురూ ఫస్ట్‌క్లాస్‌లో పాస్ కావడం జరిగింది . 52 స్కూల్స్‌లో నూటికి నూరు శాతం రిజల్ట్సు సాధించడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఇది కాకుండా ఇంకొక విషయం మీ దృష్టికి తెచ్చేది ఏమిటంటే, గత సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 84 శాతం రిజల్ట్సు సాధించారు . ఈ సంవత్సరం రాష్ట్రంలో డిపి ఐపి స్కూల్ 6, ఆర్‌పిఆర్‌పి స్కూల్స్ 66 ఇవన్నీ కూడా హైస్కూల్ స్థాయికి రావడం జరిగింది . వాళ్లు ఎస్ఎస్‌సి పరీక్షలు రాస్తున్నారు . ఈ పరీక్షలు రాసిన తరువాత వారు డ్రాపవుట్ కాకూడదనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం 2007-08 జూన్ నుండి 35 హైస్కూల్స్‌ను జూనియర్ కాలేజ్‌లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నాము . ఈ సంవత్సరం రాష్ట్రంలో ఇంకా 3 స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ప్రారంభించాము. ఐ ఐటి, ఎన్ ఐటి, మెడికల్ వంటి పోటీ పర్రీక్షలలో పిల్లలకు ఎడ్మిషన్ కావాలంటే మంచి బ్రిలియంట్స్ ఉండాలి, ఇంగ్లీషులో మంచి ప్రవేశం ఉండాలి అనే మంచి ఉద్దేశ్యంతో మూడు ప్రాంతాలలో మూడు స్కూల్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో కృష్ణాపురం, పులివెందుల, కరీంనగర్‌లలో ఒక్కొక్క స్కూల్‌లో 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవకాశం కల్పించాము . అదేవిధంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 1725 మంది కాంట్రాక్టు టీచర్ పోస్టులుంటే , ఆ పోస్టులను రెగ్యులర్ పోస్టులుగా కన్వర్ట్‌చేసి వారిని రెగ్యులరైజ్ చేయడానికి నిర్ణయం తీసుకునే కార్యక్రమానికి ప్రయత్నం చేస్తున్నాము . పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ మీరు కూడా ఈ సంవత్సరం చూచి ఉంటారు . కొంతమంది రోడ్‌మీదకు వచ్చి ఎస్‌సి, ఎస్‌టి పిల్లలకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ రాలేదని ధర్నాచేశారు . ఇది శుద్ధ తప్పు . ఖచ్చితంగా ఈ వేదికమీద నుండి చెబుతున్నాను . రాష్ట్రంలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి పిల్లలకు గత 10 సంవత్సరాల నుండి ఎన్నడూ లేనివిధంగా అందరికీ ఇన్‌టైంలో రెన్యువల్, ఫ్రెష్ స్టూడెంట్స్ అందరికీ కూడా రు . 318 కోట్లు కేటాయించి, బడ్జెట్‌లో రు . 309 కోట్లు కేటాయించినా అది రు . 318గా పెంచి ప్రతి పిల్లవాడికి మెస్‌చార్జీలు అందేవిధంగా 4 లక్షల 21 వేల మంది ఎస్‌సి పిల్లలకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరిగింది . ఇవ్వడమే కాదు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పెంచిమరీ ఇవ్వడం జరిగిందని రాష్ట్రప్రజలందరికీ మనవిచేస్తున్నాను . టిడిపి ప్రభుత్వం వీగిపోయే సమయంలో రు . 70 కోట్లు బకాయిలు మాకు ఇచ్చిపోతే అవి ఇచ్చి , తరువాత ప్రతి సంవత్సరం ఎస్‌సి, ఎస్‌టి పిల్లలకు రెగ్యులర్‌గా స్కాలర్‌షిప్స్ అందజేస్తున్నాము . ఇంకా చాలా ప్రధానమైన విషయం , ఎస్‌సి, ఎస్‌టిలు రు . 59 వేల లోపు ఆదాయం ఉన్నవారికే ఇప్పటివరకు స్కాలర్‌షిప్స్ ఇస్తే, 2007 08 నుండి దానిని రు . 1 లక్ష ఆదాయం వరకు పెంచేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది . ఈ విధంగా వచ్చే సంవత్సరం నుండి 6 లక్షల మంది పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరుగుతుంది . అందుకే ఈ బడ్జెట్‌లో రు . 459 కోట్లు పొందుపరచడం జరిగిందని గౌరవసభ్యులందరికీ తెలియజేస్తున్నాను . రాష్ట్రప్రజలందరికీ కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను . ఇంకా చాలా విషయాలు ఉన్నాయి, ఆ డీటెయిల్స్‌కు పోతే చాలా సమయం అవుతుంది . ఈ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తరువాత , అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే కాలేజ్ హాస్టల్స్ ఎస్‌టి పిల్లలకు మంజూరుచేశారు . మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే 2005-06 లో 46 కళాశాల హాస్టల్స్, ఈ సంవత్సరం 23 ఇచ్చాము . గౌరవ ముఖ్యమంత్రిగారు 46 హాస్టల్స్ మంజూరుచేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . స్టడీ సర్కిల్‌కు భవన నిర్మాణం చేయడం జరిగింది . త్వరలో పిల్లలను అక్కడకు మార్చడం జరుగుతుందని తెలియజేస్తున్నాను . ఇప్పటివరకు రాష్ట్రంలో స్టడీ సర్కిల్‌లో చదివిన పిల్లలు ఐఏఎస్ 31, ఐపిఎస్ 44, ఐఎఫ్ఎస్ 7 మంది ఈ విధంగా స్టడీ సర్కిల్‌లో చదువుకున్న వాళ్లు వృద్ధిలోకి వచ్చారు . రాష్ట్రంలో ఈ అత్యాచార కేసుల నిరోధించే కార్యక్రమం ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో 8 కోర్టులు ఉంటే మేము 4 కోర్టులు ఇప్పటికే ప్రారంభించిము మొత్తం 12 కోర్టులు అయినాయి . ప్రతి జిల్లాకు ఒక కోర్టును ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం 5 కోర్టులు మంజూరు చేశాము . 2007-08 లో మరొక 6 కోర్టులు ప్రతి జిల్లాకు ఈ అత్యాచార కేసులు పరిష్కరించడానికి ఏర్పాటుచేస్తున్నాము . తద్వారా దళితులకు ఎక్కడా అత్యాచారం, అన్యాయం జరగకూడదనీ, అంటరానితనం వంటివి పోవాలని ఈ ప్రభుత్వం పనిచేస్తుంది . ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో అత్యాచారం జరిగిన దళితులకు రు . 5 కోట్ల 3 లక్షలు ఎక్స్‌గ్రేషియా రూపంలో ఇవ్వడం జరిగింది . బ్యాక్‌లాగ్ పోస్టులు ఏ ఏ శాఖలలో వున్నాయో వాటిని భర్తీ చేస్తున్నాము . 1919 అంటే సుమారు రెండువేల ఖాళీలు ఉన్నాయి . డిఎస్‌సి టీచర్ పోస్టులు కాకుండా 1919 పోస్టులు ఉన్నాయి . ఇవన్నీ జూన్‌లోపల భర్తీ చేయాలని ఆదేశాలు ఇచ్చాము. మ.1.30

అదే విధంగా ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా 2006-07 సంవత్సరానికి 276 కోట్లతో ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేయడం జరిగింది. 1.90 లక్షల మందికి లబ్ది చేకూర్చే విధంగా కార్యక్రమాన్ని రూపొందించి చేపట్టడం జరిగింది. ఈ రోజు వరకూ 1,50,850 మందికి రు.214 కోట్లతో కార్యక్రమాలను మంజూరు చేసి గ్రౌండ్ చేయడం జరిగింది, మిగిలిన వాటిని మే నెలలో ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డి : ఇప్పుడు ఎన్ని శాంక్షన్ చేసారు, ఎన్ని గ్రౌండ్ అయ్యాయో పర్సంటేజ్ ప్రకారం చెప్పండి.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఈ సంవత్సరం రు.214 కోట్లు ఖర్చు పెట్టి 1.50 లక్షల మందికి ఇప్పటికే స్కీమ్‌లను మంజూరు చేసి, లబ్దిదారులకు అందించడం జరిగింది, కార్యక్రమాలను గ్రౌండ్ చేయడం కూడా జరిగింది. మిగిలిన కార్యక్రమాలను మే నెలలో పూర్తి చేయడం జరుగుతుంది. మేము 1.90 లక్షల మందికి ప్రయోజనం కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో వున్న ప్రతి ఎస్.సి., ఎస్.టి. లబ్దిదారునికీ పెన్షన్ అందే విధంగా, ఇంటి స్థలం అందే విధంగా కార్యక్రమాలు చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

ఇక ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి 2007-08లో 719.24 కోట్లను కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఇది రు.63 కోట్లు ఎక్కువ. ఇక ఎడ్యుకేషన్ విషయానికి వస్తే, నేను ఇంతకు ముందు సోషల్

వెల్ఫేర్ గురించి చెప్పిన విధంగానే ప్రతి హాస్టల్‌లో వుండే గిరిజన పిల్లలకూ, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో వుండే గిరిజన పిల్లలకూ వారికి కావలసిన బెడ్ మెటీరియల్ కాని, బుక్స్ కాని, బట్టలు కాని, యధావిధిగా ఇస్తున్నాము.

2007-08 సంవత్సరంలో మేము చాలా ప్రధానమైన కార్యక్రమాలను చేస్తున్నాము. గిరిజన సంక్షేమ శాఖ పరంగా, పార్వతీపురం, భద్రాచలం, శ్రీశైలం లలో ప్రతిభా స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము, అదే విధంగా ప్రతిభా జూనియర్ కళాశాలలను విశాఖపట్నం, వరంగల్లు, శ్రీకాకుళంలలో ఏర్పాటు చేస్తున్నాము. ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ను విశాఖపట్నం, రేణిగుంట, వరంగల్లు, మెదక్ జిల్లాలోని హసనూరు ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నాము. నూతనంగా బాలికల కళాశాలలను చింతపల్లి, బి.కోనవలస, ఏటూరు నాగారం, ఉట్నూరు, రంపచోడవరం, మన్ననూరు ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నాము.

ఇవే కాకుండా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చింతపల్లి, గుమ్మలక్ష్మీపురం ప్రాంతాలలో కళాశాలలను 2006-07 సంవత్సరంలో మంజూరు చేయడం జరిగింది. 2007-08లో ప్రత్యేకంగా ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు ఇంకొక 4 డిగ్రీ కళాశాలలను సీతంపేట, కె.ఆర్.పురం, ఏటూరు నాగారం, ఉట్నూరు ప్రాంతాలలో మంజూరు చేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గిరిజనులకు పాడేరు, రంపచోడవరం, భద్రాచలం ప్రాంతాలలో మూడే మూడు స్కూల్స్ వుండేవి. మేము వచ్చిన తరువాత పైన చెప్పిన చింతపల్లి, గుమ్మలక్ష్మీపురం, కె.ఆర్.పురం, ఏటూరు నాగారం, ఉట్నూరు, సీతంపేట ప్రాంతాలలో మంజూరు చేయడం జరిగింది. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఇది కాక 16 ప్రతిభా స్కూల్స్‌ను మంజూరు చేయడం జరిగింది. ఈ విధంగా కార్యక్రమాలను చేస్తున్నాము కాబట్టి చాలా మంది గౌరవ సభ్యులు తాము ఇచ్చిన కోత తీర్మానాలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గృహ నిర్మాణం చాలా ప్రాధాన్యత, ప్రతిష్ఠాత్మకత సంతరించుకున్న విషయమని గౌరవ సభ్యులందరికీ తెలుసు. గత 3, 4 రోజులుగా జరుగుతున్న చర్చలో వివిధ పార్టీల నాయకులు, సభ్యులు అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం తోపాటు ఈ కార్యక్రమం జరుగుతున్న తీరు తెన్నుల మీద వారి వారి అభిప్రాయాలను విమర్శలను వెలిబుచ్చడం జరిగింది.

ఈ కార్యక్రమం చాలా బృహత్తరమైనదని గౌరవ సభ్యులందరికీ తెలుసు. గత అనేక సంవత్సరాలుగా ఈ కార్యక్రమం కొనసాగుతూ, గత 2004 సంవత్సరం వరకూ 47 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని, ఆ తరువాత ఈ 2 సంవత్సరాలలో 12 లక్షల ఇళ్లు మంజూరై మొత్తం 59 లక్షల ఇళ్లు నిర్మించబడిన అనంతరం ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచించింది. ఈ రిజర్వేషన్ పద్ధతిలో అతి తక్కువ ఇళ్ల నిర్మించబడుతున్న తీరుకు భిన్నంగా ఒక మహత్తర కార్యక్రమం చేపట్టాలనేది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. అందుకోసం రాష్ట్రంలో వున్న అర్హులైన పేద వారికి అందరికీ అన్ని గ్రామాలలో, పట్టణాలలో కూడా గృహ నిర్మాణం పూర్తి చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం అభిలషించి ఒక మహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకుంది.

అందుకు గాను 3 దశలలో దీనిని పూర్తి చేయాలని సంకల్పించి, 3 సంవత్సరాలలో దీనికోసం మొదటి దశగా, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో కలిపి సుమారుగా 20.01 లక్షల ఇళ్లను ఈ సంవత్సరం మంజూరు చేసాము. ఆ విధంగా ఈ 20.01 లక్షలతోపాటు విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు

ప్రాంతాలలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. క్రింద 79,000 ఇళ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధంగా ఈ కార్యక్రమం గత సంవత్సరం నుంచి చాలా ముమ్మరంగా కొనసాగడానికి ప్రయత్నం జరుగుతున్నది. వీటితోపాటుగా ఈ సంవత్సరం శాంక్షన్ చేసిన 2.86 లక్షల ఇళ్లు, ఫ్లడ్‌లోను, ఆ తరువాత సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ క్రింద 60000 ఇళ్లు నిర్మించే కార్యక్రమం జరుగుతోంది.

వివిధ ప్రోగ్రామ్స్‌లో మిగిలిపోయిన ఇళ్లు 4.72 లక్షలు. అన్నీ కలిపి మొత్తం 29,67,921 ఇళ్లు ఈ రాష్ట్రంలో మంజూరై వివిధ దశలలో కొనసాగుతున్న విషయం గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం ఇందిరమ్మ కార్యక్రమం క్రింద గ్రామీణ ప్రాంతాలలో సుమారు 17.67 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాలలో 2.34 లక్షల ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. ఇందిరమ్మ కార్యక్రమం క్రింద 20 లక్షలు, ఆ తరువాత ఫ్లడ్ హౌజింగ్‌లో శాంక్షన్ చేసినవి, 2.87 లక్షలు, రాజీవ్ గృహకల్ప క్రింద 66000, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. క్రింద 79000 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.
మ.1.40

సెంట్రలీ స్పాన్సర్డ్ బీడీ వర్కర్స్‌కానీ, ఫిషర్‌మెన్స్, వీవర్స్ ఇతరత్రా అనేక కార్యక్రమాల క్రింద 60,000, స్పిల్‌ఓవర్, వివిధ కార్యక్రమాలకు గత రెండు సంవత్సరాల్లో 4,72,000 అంటే మొత్తం 29,67,000 ఇళ్లు మంజూరయి వివిధ దశలలో ఉన్నాయి. కొన్ని మొదలుపెట్టాము, కొన్ని మొదలు పెట్టలేదు. కొన్నింటికి హౌజ్ సైట్స్ సేకరించాము, కొన్నింటికి సేకరిస్తున్నాము. ఏది ఏమైనా ఇంత పెద్ద ప్రోగ్రామ్ తీసుకున్నా కానీ నిర్మాణం జరగడం లేదనేది ఇబ్బందిగా ఉందని కొందరు లేవనెత్తారు. ప్రాక్టికల్‌గా ఉన్న సమస్యలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అధిగమించడానికి ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా ఈ మొత్తంలోచాలా వరకు పూర్తి కాలేదని కొంత మంది తెలియచేస్తున్నారు. కొంత వాస్తవం. కానీ ఇప్పటివరకూ దీనిని అధిగమించడానికి 74 శాతం గ్రౌండ్ లెవెల్‌లో పునాదులు పూర్తయినాయి. రూరల్ ఏరియాస్‌లో 23 శాతం, పట్టణ ప్రాంతాలలో గ్రౌండ్ అయింది చాలా తక్కువగా ఉంది. దీనికి కొన్ని కారణాలున్నాయి. వీటిని ఏప్రెల్, మే నెలలో శాంక్షన్ చేసిన తరువాత వర్షాకాలం రావడం, వర్కింగ్ సీజన్ రావడం తరువాత ఈ కార్యక్రమం చాలా నూతనంగా ఒక్కసారి మ్యాసివ్ కార్యక్రమంగా తీసుకురావడం వల్ల అవసరమైన సిబ్బంది కొరత ఉండడం, దానికితోడు ఇళ్ల స్థలాలు సేకరించడంలో కొంత ఆలస్యం జరగడం, వీటన్నింటిని అధిగమించడానికి అవుట్‌సోర్సింగ్ ద్వారా ఇతర అప్రెంటిస్ ద్వారా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వెంటనే పెరిగిన సిమెంట్ విషయం కొనుగోలు చేయడానికి పారిశ్రామికవేత్తలతో మాట్లాడి, తక్కువ ధరకు సిమెంట్ ఇప్పించడానికి కొంత ఆలస్యం జరిగింది. అయినప్పటికీ గమనించవలసిన విషయం, గత ప్రభుత్వంలో ఉన్న పరిస్థితికి, నేటికి మనం ఆలోచించాలి. ఈ మ్యాసివ్ ప్రోగ్రామ్ విషయంలో కొంత మంది అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. మేము అధికారంలోకి రాక ముందు 9 సంవత్సరాల క్రిందట అప్పుడున్న ప్రభుత్వం 27 లక్షల ఇళ్లు నిర్మించింది. యావరేజ్‌గా చూస్తే 3 లక్షలు చేసింది. మేము వచ్చిన తరువాత 2004-06 వరకూ 12 లక్షల ఇళ్లు నిర్మించడం జరిగింది. యావరేజ్‌గా చూస్తే 6 లక్షలు చేశాము. డబుల్ ది ప్రోగ్రామ్ చేశాము. అందుకు అభినందించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మాసివ్ ప్రోగ్రామ్ తీసుకున్నా ఇంత పెద్ద ప్రోగ్రామ్‌కి పోవాలంటే కొన్ని ఈ పునాది దశలో వచ్చే ఇబ్బందులు ఉంటాయి. వీటిని అధిగమించడానికి చాలా సంవత్సరాలు అవుతుంది. ఈ సంవత్సరం కూడా 74 శాతం గ్రౌండ్ చేసి షుమారు 4,45,000 ఇళ్లు పూర్తి చేయడం జరిగింది. ఆ తరువాత మూడున్నర లక్షలు గ్రౌండ్ లెవెల్‌లో ఉన్నాయి. ఈ రెండు మాసాలలో మార్చ్, ఏప్రెల్‌నాటికి షుమారు 8 లక్షల ఇళ్లు పూర్తి

అవ్వడానికి అవకాశం ఉంది. గత సంవత్సరంకన్నా ఎక్కువ ఇళ్ల నిర్మాణం జరుగుతున్న తీరుని ఒకవైపు అభినందిస్తూ మరొకవైపు దీనిని పూర్తి చేయడానికి నిలదీసే విషయంలో అభ్య ంతరం లేదు. అందుకు అందరి అభిప్రాయాలను, సూచనలను గమనంలోకి ఉంచుకొని వీటిని పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను. అందులో ప్రత్యేకంగా, ఇంటికి తక్కువగా డబ్బు ఉండడం వల్ల ఇబ్బంది వస్తోందనే మాట సభ్యులు తెలియచేశారు. అందులోకొంత వాస్తవం ఉంది. కానీ అంతకుముందు రు.22,500 ఉండింది. 2004-05లో మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఇంకా రు.2,500లకు పెంచి రు.25,000 చేయడం జరిగింది. అది సరిపోవడం లేదనే ఉద్ధేశ్యంతో ఎన్ఆర్ఈజిపి.కింద కొంత తీసుకొని పునాదులు వేసుకోడానికి, రోడ్లు బాగు చేసుకోడానికి వీలు కల్పించింది. లో లైనింగ్ ఏరియాలో రు.5,000 ఎక్కువగా లోన్ ఇప్పించడానికి బ్రిడ్జ్ లోన్ కూడా సమకూర్చి వివిధ రకాలుగా సమకూర్చడానికి ప్రయత్నం చేస్తున్నాము. వీటికితోడుగా షుమారు రు.200 నుండి 216 వరకూ సిమెంట్ ధర ఉంటే, రు.135, రు.145, రు.155 కొన్ని కొన్ని జిల్లాల్లో దూరాన్నిబట్టి రు.145కి సిమెంట్ బస్తాని పారిశ్రామికవేత్తలతో మాట్లాడి అన్ని జిల్లాలకు సప్లయి చేయడం జరిగింది. ఈనెల వరకు అది అవుతుంది. ఆ తరువాత వచ్చే నెలలో కూడా మళ్లీ పారిశ్రామికవేత్తలతో సమావేశమై ఉన్న పరిస్థితులను సమీక్షించి కొంత రాయితీ ఎలాగూ వారికి కల్పించేటట్లు మాట్లాడి సిమెంట్ సప్లయి చేయడానికి కృషి చేస్తాము. గతంలో సంవత్సరానికి 3 నుండి 4 లక్షల టన్నుల వరకూ సిమెంట్ కొనుగోలు చేయడానికి ఇబ్బంది అయ్యేది. అటువంటి పరిస్థితి ఉండింది. ఈ ఒక్క సంవత్సరం ఇప్పటికే 14 లక్షల ట న్నుల సిమెంట్ కొనుగోలు చేయడంతోబాటు ఇంకా 5.50 లక్షల, 6 లక్షల టన్నులు ఏప్రిల్ 15వ తేదీ వరకు సప్లయి చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాము. 12 లక్షల టన్నుల సిమెంట్ ప్రొక్యూర్ చేయాలి. సప్లయి చేయాలనే మ్యాసివ్ ప్రోగ్రామ్ ఆమోదించాము. దీనిలో కూడా 30 బస్తాలు గతంలో ఒక్కో ఇంటికి ఇచ్చేవారు. ఇప్పుడు 10 బస్తాలు పెంచి, రూరల్ ఏరియాస్‌లో 40 బస్తాలు, పట్టణాల్లో 50 బస్తాల సిమెంట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. ఈ సంవత్సరం ప్రోగ్రామ్‌కి మళ్లీ గ్రామాలు సెలెక్ట్ చేయడం జరుగుతుంది. 2,3వ దశ పూర్తి చేయడంలో కొన్ని భాగాలుగా ఉండడంవల్ల సహజంగా ఇబ్బందులను అధిగమించి ముమ్మరంగా కార్యక్రమాలు ముందుకు సాగించి ప్రభుత్వం కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఇప్పటివరకూ పేమెంట్స్ విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా, చెల్లిస్తూ, ఫండ్స్ అవైలబుల్‌గా ఉన్న విషయం సభ్యులందరికి గుర్తు చేస్తున్నాను. ఈ ఇళ్ల కార్యక్రమం ఇంచుమించు అందరికి తెలిసినదే. ఈ సంవత్సరం ఈ ఇళ్ల కార్యక్రమంతోబాటు గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాలు, ఎలక్ట్రిసిటి, పారిశుధ్యం, లింక్ రోడ్లు, పెన్షన్స్ ఇవన్నీ కలిపి షుమారు రు.10,000 కోట్ల కార్యక్రమాలు జరుగుతాయి. గృహ నిర్మాణానికి సంబంధించి రు.5,444.89 కోట్ల బడ్జట్ ఈ సంవత్సరానికి కేటాయించామని గౌరవసభ్యులకు మనవిచేస్తూ ఇంకా ఏమైనా అనుమానాలు అపోహలు ఎవరి విషయంలోనైనా ఉంటే వారందరికి సమాధానం ఇస్తాను. వెంటనే ఈ హౌజింగ్ డిమాండ్‌ను మంజూరు చేస్తూ, ఈ మ్యాసివ్ ప్రోగ్రామ్‌కి అందరి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవింద్‌నాయక్: అధ్యక్షా, ఎంతో ఆశతో, బాధతో రెండు మూడు క్లారిఫికేషన్స్ అడుగుదామని ఉన్నాను. అదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. హౌజింగ్ గురించి అంతా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాము. చాలా బాగా ఇందిరమ్మ గ్రామాల గురించి మంత్రిగారు చెప్పడం జరిగింది. చాలా మంచి స్కీమ్. దురదృష్టం ఏమంటే, మేము గిరిజనులుగా పుట్టడమే. మా ఏజెన్సీ ఏరియాలో గుట్టల మీద పుట్టల మీద ఉంటాము. ఒక్క ఇల్లు కూడా పూర్తి చేసుకునే పరిస్థితిలో లేము. ముఖ్యంగా ఇసుక, సిమెంట్, స్టీల్ ఇవి

కొనే పరిస్థితి లేదు. ఇవన్నీ పెరిగాయి. కనీసం ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు ఇంటి కప్పుకు టైల్స్ పెట్టుకునేటట్లుగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఏజెన్సీ ఏరియాలో గిరిజనులపై పోలీసు, నక్సలైట్ల బెడద ఉంది. వీరిద్దరూ మా ప్రజలను కొడుతూ ఉంటారు. కొంత మంది గిరిజనులపై కేసులు పెడుతున్నారు. వారు కోర్టులకు పోలేక చస్తున్నారు. ష్య

మ. 1.50

హౌసింగ్ గురించి చెప్పండి సార్. ట్రైబల్ ఏరియాలలో చాలా ఇబ్బంది కరమైన పరిస్థితులు ఉన్నాయి. అక్కడ వారు కోర్టుకు పోలేక చస్తున్నారు సార్. పాపం, లేని వాళ్లు సార్. వాళ్లపైన ఉన్న కేసులను త్వరలో పూర్తి చేయండి. లేకపోతే ఎత్తి వేయండి. ఇంతకు ముందే ఉదయం నేను చెప్పాను. ఏజెన్సీ ఏరియాలలో ప్రభుత్వం అన్ని గ్రామాల గిరిజనులకూ త్రాగు నీటి ఫెసిలిటీ కల్పించారు. ట్యాంక్స్ కట్టడం అయిన తర్వాత అన్ని గ్రామాల సర్పంచ్‌లకు వాటిని అప్పగించారు. ఒక్క గ్రామంలో ఒక్క గ్రామ పంచాయత్‌లో కూడా ఇంటికి నీరు త్రాగించే పరిస్థితి లేదు. కరెంటు మోటారు కాలిపోయినా, ఎక్కడైనా పైపు పగిలి పోయినా, డిపార్ట్‌మెంట్ వారి ద్వారా దానిని రిపేరు చేయించుకునే పరిస్థితి లేదు. డిపార్ట్‌మెంట్ వైజ్‌గా ఆ గిరిజనులకు ఆ అవకాశం కల్పిస్తారా? అదే విధంగా ఇది అతి ముఖ్యమైనది సార్. టి.ఎస్.వి ఫండ్సు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీ వినీ ఎరుగని రీతిలో ఈ జీవో 70 తీసుకు వచ్చారు. ఎస్.సి లకు 15 శాతం, ఎస్.టి లకు 6 శాతం విధంగా కేటాయించాలని ఆల్ డిపార్ట్‌మెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీలకు ప్రభుత్వం ఈ జీవోను ఇచ్చింది. ఒక్క డిపార్ట్‌మెంటులో కూడా డబ్బు జమ చేయలేక పోతున్నారు. ఈ జీవో ప్రకారం రూ. 800 కోట్లు కేటాయిస్తే, ఈ సారి రూ. 719 ప్రభుత్వం గిరిజనులకు కేటాయించిన పద్దుల కంటే రూ. 800 కోట్లు ఎక్కువ వస్తాయి. ఇది కూడా తెచ్చుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

నేను స్వయంగా ట్రైబల్‌ని సార్. ఎడ్యుకేషన్ గురించి చెబుతాను. ఎడ్యుకేషన్‌లో 66 శాతం రూ. 719 కోట్లు బడ్జెటులో కేటాయించారు. ఒక్క ఎడ్యుకేషన్‌కే రూ.719 కోట్లు కేటాయించారు. చాలా ధన్యవాదాలు. అంత పెద్ద మొత్తాన్ని కేటాయిస్తే, 60 సంవత్సరాలలో 38 శాతం కంటే లిటరసీ శాతం గిరిజనులలో పెరగలేదు. దీని మీద ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో 332 హాస్టల్సు, 450 ఆశ్రమ స్కూల్సు ఉన్నాయి. అదే విధంగా 332 హాస్టల్సులో 109 గరల్స్ హాస్టల్సు, 450 ఆశ్రమ స్కూల్సులో 148 గరల్స్ హాస్టల్సు కేటాయించారు. 50 శాతం పాపులేషన్ ఉన్న గరల్స్‌కు చాలా అన్యాయం చేస్తున్నారు. మంత్రి గారు చెప్పారు. హాస్టల్సు కంటే, ఆశ్రమ పాఠశాలలబెటరు. ఆశ్రమ పాఠశాలల కంటే గురుకుల పాఠశాలలు బెటరు. ప్రతిభా స్కూల్సు బెటరు. మంచి మంచివి చేస్తున్నారు కాబట్టి, ఆ హాస్టల్సును, ప్రతిభా స్కూల్సు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్టు చేసి, వారికి మంచి ఎడ్యుకేషను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఇప్పుడే మంత్రి గారు చెప్పారు. 6 డిగ్రీ కాలేజీలు ఇచ్చామని. చాలా సంతోషం. న్యూస్ పేపర్లో చూశాను. గత 7 సంవత్సరాలుగా ఉట్నూరులో డిగ్రీ కాలేజీ ఇచ్చారు. స్టూడెంట్సు లేక అది వేరే చోటుకు షిఫ్టు చేశారని. ఒక అనుమానం వ్యక్తం చేశాను. స్టూడెంట్సు ఉన్నారో లేదో గాని, జహనూరు, సిర్పూర్సు, లాతూరు, ఇంద్రవెల్లి, ఉట్నూరు మండలాల్లో జూనియర్ కాలేజీలు ఈ ప్రభుత్వం ఇచ్చింది. రెసిడెన్షియల్ గరల్స్

జూనియర్ కాలేజీలు ఇచ్చారు. వాటిలో చాలమంది స్టూడెంట్సు ఉన్నారు. ఒకప్పుడు జూనియర్ కాలేజీలు లేవు. ఇప్పుడు ఉన్నాయి. కాబట్టి, ఆ కాలేజీలను అలాగే కంటిన్యూ చేయాలని నేను కోరుతున్నాను.

చాలా ముఖ్యమైన విషయం. బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేస్తున్నామని అంటున్నారు. నేను ఒక మాట చెప్పాలి. ఒక బాబును పేరా మెడికల్ పోస్టులో ఫిలప్ చేయమని మెదక్ జిల్లా కలెక్టరుకు చెప్పడం, లెటర్ రాయడం చేశాము. ఆర్‌సి నెం.145 ...

ఛైర్మన్ : నాయక్ గారూ, ఆల్‌రెడీ మినిస్టరు గారు బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి చెప్పారు.

శ్రీ ఎ. గోవింద నాయక్ : Sir, this is a very important issue. I will read it. It says, " he is advised to submit his application soon after lifting the ban." బ్యాన్ ఉంది అంటారు. ఎలా ఫిలప్ చేస్తారు? మా గిరిజనులకు క్లారిఫికేషన్సు కొరకు నాకు అవకాశం ఇవ్వాలి. డే స్కాలర్సు హాస్టలు పిల్లలకు బట్టలు ఇస్తున్నాము, పుస్తకాలు ఇస్తున్నాము అంటున్నారు. ఇక్కడ ఉన్న వాళ్లంతా గిరిజనులే. వాళ్లకు తిండి లేదు. దయచేసి, డే స్కాలర్సుకు కూడా బట్టలు, పుస్తకాలు ఉచితంగా ఇవ్వవలసిన అవసరం ఉంది.

ఛైర్మన్ : డిమాండ్సులో వచ్చినపుడు చెప్పండి. ఇంకా చాలా ఉన్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రులు 5 మంది ఇప్పుడు క్లారిఫికేషన్సు ఇవ్వవలసి ఉంది. ఇప్పుడు ఒక్కరే క్లారిఫికేషన్సు ఇవ్వడానికి ఉన్నారు. ఇంకా నలుగురి నుంచి క్లారిఫికేషన్సు రావలసి ఉంది. దయచేసి, ఒక్కొక్క మినిస్టరు నుంచి రెండు మూడు క్లారిఫికేషన్సు స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. సంక్షేమానికి బాగా ఆకలి వేస్తున్నది. సభకు ఆకలి వేస్తున్నది. హౌసింగ్‌కు సంబంధించి, అడుగుతున్నాను. గత ప్రభుత్వం కంటే, మేము 3 రెట్లు ఎక్కువ చేశామని, ఇళ్లు కడుతున్నామని అన్నారు. ఈ మంత్రి గారు ఎకనామిక్ సర్వే చేసే చెప్పారో లేదో. బేస్‌మెంట్ లెవెల్లో ఎన్ని, పూర్తి అయినవి ఎన్ని ఉన్నాయో చెప్పలేదు. మీరు చెప్పిన దానికి ఇక్కడ ఉన్నదానికి సహస్రం తేడా ఉంది. ఇక అవన్నీ మా అక్బరుద్దీన్ చెబుతారు. అయితే మేము అనేది ఏమిటంటే, ఈ కాస్టు పెరిగింది. రూ.200 సిమెంటు, స్టీలు రేటు దాదాపు 50 శాతం పెరిగి, లిమిట్ కంటే పెరిగి, ఇఎస్ వచ్చిన తర్వాత అంత కాస్టులో నిర్మాణం సాగడం అనేది అసంభవం అని తేలిపోయింది. ఎస్‌సి, ఎస్‌టి పేదలు తప్ప, మధ్య తరగతి వాళ్లు, ఇతరులు ఇళ్లు కట్టుకుంటున్నారు. పేదవారు కట్టలేకపోతున్నారు. ఇది వాస్తవం కాదా? ఒకసారి ఆలోచించండి. మీరు మూడింతలు పెంచామన్నారు. స్టాఫ్‌ను పెంచారా? ఎంతమంది డి.ఇ.లను ఎంతమంది సూపర్‌వైజర్లను పెంచారు? వర్క్ ఇన్స్‌పెక్టర్సును ఎంతమందిని పెంచారు? మీ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు పెం చారా? అవి పెంచకపోవడం వల్ల సిమెంటు, ఐరన్ లలో రకరకాల కుంభకోణాలు సాగుతున్నాయి. పని సాగడం లేదు. ఇది మీ దృష్టికి వచ్చిందా రాలేదా చెప్పండి.

బిల్సుకు సంబంధించి, ఎప్పటి కప్పుడు పేమెంట్సు ఇస్తున్నామంటున్నారు. ఈ విషయంలో మన జిల్లాయే దానికి ఉదాహరణ. మన జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయి. ఒకసారి వాటిని రెవ్యూ చేయండి. మీకు పేమెంట్సు ఎలా వస్తున్నాయో అపుడు అర్థం అవుతుంది. మీరు కొనసాగాలంటే, రాష్ట్రపతి అబ్దుల్ కలాం

గారు చెప్పారు. ఈ కాస్టు సరిపోదు. మినిమం రూ.50 వేల నుండి లక్ష రూపాయలు అయితే తప్ప ఇళ్లు నిర్మించడం సాధ్యం కాదని అన్నారు. మీరు అర్థం చేసుకుని, తిరిగి వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.
మ.2.00

రెడ్యానాయక్‌గారి విషయానికి వస్తే చాలా గొప్పగా చెప్పారు. రెండు జతలు పెట్టారంట. మన పిల్లలకేమో వందల జతలు పెడతామే! అది కూడా సగమందికి ఒకసారి, మరొక సగమందికి మరొకసారి ఇస్తారు. మీరు పెంచారు. ఇందుకుగాను ముఖ్యమంత్రిగారిని, మిమ్మల్ని అభినందిస్తున్నాను. ద్రవ్యోల్బణం ఎంతకు పెరిగింది? సుమారు 9% వరకు ద్రవ్యోల్బణం పెరిగింది. 6.88% అయితే పెరిగింది కదా? ద్రవ్యోల్బణం పెరిగిన మేరకే ఆ రేట్లు పెరుగుతున్నాయి. మీరు బట్టలు ఇచ్చారు. అవి అందరికీ రాలేదు. ఇంకా కొంతమంది, 20% నుండి 25% మంది మిగిలారు. మీరు వస్తే చూపిస్తాను. మెస్ ఛార్జీలు 25% పెరిగాయి. దీనిపై నా సలహా ఏమింటే సివిల్ సప్లైస్ వారివద్దనుండి రైస్ ఇస్తున్నారు. హాస్టల్స్‌కు ఇచ్చే మిగిలిన కమోడిటీస్ కూడా అదేవిధంగా ఇప్పించగలరా? లేకపోతే మీరు పెంచిన మొత్తం దీనికీ సరిపోదు. అథఃపాతాళానికి పోతారు. 1,90,000 మంది ఎస్.సి.లకు, పేదలకు అప్పులు ఇప్పించామని చెబుతున్నారు. బ్యాంకులవారు ఒక్కరు కూడా ముందుకురావటంలే దు. బ్యాంకర్లు ఒక్కరు కూడా ముందుకురాకుండా ఎట్లా అప్పు ఇప్పిస్తారు? మీరేమైనా కాగితాలమీద వ్రాసుకుంటున్నారా? స్టేట్ లెవెల్లో ఏయే ఋణాలు ఇచ్చారో బ్యాంకర్స్ డేటా నావద్ద ఉన్నది. అది చూపించమంటే చూపిస్తాను. ఆ డేటాగాని తప్పై ఉండాలి లేక మీరు చెప్పేదిగాని తప్పై ఉండాలి. మీరు అది ఆలోచించి చెప్పండి. చివరిగా వారికి వచ్చేదేమంటే మా ప్రభుత్వం చేసింది, వారు చేశారు, వీరు చేశారంటే అందుకే వారు వీరయ్యారు వీరు వారయ్యారు. మీరు "వారు" అని మాట్లాడితే ఇంత కంటే అన్యాయమైన పరిస్థితి మరేది లేదు. "వారు" అని మాట్లాడకండి. మీరేమి చేస్తున్నారు, మీరే కమిట్‌మెంట్‌తో ఉన్నారో చెప్పండి.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: కంపేర్ చేస్తేనే కదా తేడా తెలిసేది.

శ్రీ నోముల నర్సింహయ్య: వెంకటేశ్వరరావుగారూ, మనం ఇటువైపు ఉన్నప్పుడు అరచినటువంటివి, మాట్లాడినటువంటివి, ఎన్నికల్లో చెప్పినటువంటివి ఒకసారి చూడాలి. "వానలు పడగానే వాతలు మాసిపోవు." వాతలు వాతలుగానే ఉంటాయి, మరల వాతలు పెడతారు. అది గమనించాలి.

పసిపిల్లలు, తల్లులకు సంబంధించిన సౌకర్యాలకు సంబంధించిన విషయాలు అంగన్‌వాడి వర్కర్స్‌కు అప్పచెప్పటమో, మరొకరికి అప్పచెప్పటమో అవుతుంది. మనం ఇచ్చేది ఏ రకంగానూ కనపడటంలేదు. ఒక్కటే మాట చెప్పదలచాను. స్త్రీ, శిశు సంక్షేమం అనేది భూతద్దం క్రింద కూడా కనపడటంలేదు. ఇద్దరు ఆడపిల్లల స్కీమ్, ఒక ఆడపిల్ల స్కీమ్‌వంటి స్కీమ్‌లు మాటల్లో ఉంటున్నాయి తప్ప చేతల్లో కన్పించటంలేదు. వందమంది అర్హులు ఉంటే ఒకరిద్దరికి ఇస్తే ఏవిధంగా సరిపోతుంది. ఊరు మొత్తానికి ఒక కోడి ఇస్తే తలా ఒక ఈక వస్తుంది, మాంసం ముక్క రాదు. ఆవిధంగా స్త్రీ, శిశు సంక్షేమం అనేది అత్యంత బాధాకరంగా ఉన్నది. మంచి జనరేషన్ రావాలంటే ఎట్లా వస్తుంది? సంక్షేమం లేకుండా మంచి జనరేషన్ ఎట్లా వస్తుంది? ఇది మూల పెట్టుబడి. ఆర్థిక శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నారు. అది ఒకటి ఆలోచించి చెప్పాలి.

బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి మంత్రిగారు చాలా చెప్పారు. అందరికంటే ఎక్కువ చేశామంటూ రెడ్యానాయక్‌గారు చెప్పినట్లు చెప్పారు. ఏమి చేశారు? బి.సి.లకు ఫలానాది వచ్చిందని చెప్పండి. రూ.58 లక్షలు రజక ఫెడరేషన్‌కు ఇస్తే రూ.10 లక్షలు మాత్రమే విడుదల చేశారు. గీత ఫెడరేషన్ మొత్తం పొయ్యిలో పెట్టిన పనైనది. నేత కార్మికులదీ ఇదే పరిస్థితి. నాయీ బ్రాహ్మణుల జుట్టుపైన కూడా పన్ను వేశారు. మీరు ఇచ్చింది క్షేత్ర స్థాయిలో కనపడుతుందా? కనపడుతుంటే అదేదో చెప్పండి. బి.సి.లపైన బాగా ప్రేమ ఉంది, స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామని అంటున్నారు. మా నల్గొండ జిల్లాకు సంబంధించి ఆరున్నర వేలమంది మిగిలారు. జాయింట్ కలెక్టర్ ఆఫీసులో కమిటీలో కూర్చుంటే ఈ విషయం తెలిసింది. ఇంకా కోటిన్నర ఇవ్వకపోతే వారు చదువులు చదవరు. నేను ఒక్క జిల్లా ముచ్చటే చెప్పాను.

గతంకంటే ఎక్కువ ఇస్తున్నాము, తక్కువ ఇస్తున్నామనేది వద్దు. నేను ఇందాకే చెప్పాను. గతం ముచ్చట వద్దు. వారు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అనలేదు, మీరు తెస్తామన్నారు. వారు హైటెక్ అయిపోయి మొత్తం టెక్నాలజీవైపు పోయారు. ఆ టెక్నాలజీ అటే అటే అయిపోయి ఇటు వచ్చారు. మీరు ఇక్కడ ఉండదలచుకుంటే, సంక్షేమానికి సంబంధించి మీ పద్ధతి ఇట్లా ఉంటే ఇక భవిష్యత్తులో పరిస్థితి ఎట్లా ఉంటుంది? అయిదుగురు మినిస్టర్స్‌ను వివరాలు చెప్పమనండి. మొన్ననే రెడ్యానాయక్‌గారిని, ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పాను. కిలో చింతపండు రూ.60 అమ్మితే గత సంవత్సరం గిరిజనుల వద్దనుండి కిలో రూ.12 చొప్పున ఈ సంవత్సరం కిలో రూ.8 చొప్పున కొంటున్నారు. అటవీ ఉత్పత్తులు కూడా నిలువు దోపిడీకి గురవుతున్నాయి. ఆరకంగా కాకుండా చూడటానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు? సంక్షేమానికి సంబంధించిన డిమాండ్స్‌ను మేము మనస్ఫూర్తిగా బలపరచాలంటే మేము చెప్పినవన్నీ ఉండాలి. అట్లాకాకుండా మీ అంతట మీరు రోడ్డు రోలింగ్ చేసినట్లు నెట్టుకుపోతామంటే మీ ఇష్టం.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు రెడ్యానాయక్‌గారు చాలా బ్రహ్మాండంగా వివరణ ఇచ్చారు. నర్సింహయ్యగారు అడిగిన క్లారిఫికేషన్స్ నేను అడగను. నేను కూడా వాటినే మాట్లాడితే డూప్లికేషన్ అవుతుంది. నేను రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడుగుతాను. మంత్రిగారు సోషల్ వెల్ఫేర్‌లో భాగంగా రెసిడెన్షియల్స్ మాత్రమేకాకుండా ఎస్.టి. వెల్ఫేర్ కూడా చూస్తున్నారు. ఎస్.సి. హాస్టల్స్‌లో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయి. ఆ ప్రమాణాలను పెంచవలసిన వార్డెన్స్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉండటంలేదు. వారికి తెలుసు. వారు పర్యవేక్షిస్తున్నారు, చర్యలు తీసుకుంటున్నారు. మేమేమి తప్పు పట్టటంలేదు. ఇప్పుడు పర్యవేక్షణ లేదు. ట్యూషన్స్‌కు సంబంధించి ఏమి అమలుకావటంలేదు. నేను కూడా సర్‌ప్రైజ్ విజిట్స్ చేస్తే అర్థమౌతోంది. వార్డెన్స్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉండేట్లు సీరియెస్‌గా చూడాలి. ఎ.ఎస్.డబ్ల్యు.లు నిద్రపోతున్నారు. వారు ఎటువంటి పర్యవేక్షణ చేసే పరిస్థితిలో లేరు. ఎస్.సి. పిల్లలయొక్క ప్రమాణాలు పెంచకపోతే వారి బ్రతుకులు బజారు బ్రతుకులు అవుతాయి. విద్యా ప్రమాణాలకు సంబంధించి సీరియెస్‌గా చర్యలు తీసుకోవాలని అడుగుతున్నాను.

మెస్ ఛార్జెస్ 25% పెంచారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఆయిల్ ధరలు, పప్పుల ధరలు ఏరకంగా పెరిగాయో చూస్తే తిండి తినలేని పరిస్థితి ఉంది. హాస్టల్స్‌లో భోజనం

నేను తిన్నాను. కనీసం 50% అయినా మెస్ ఛార్జీలను పెంచటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గర్ల్స్ హాస్టల్స్‌కు సంబంధించి మీరు మాట్లాడుతూ కొన్ని చేశాము, అయితే తక్కువ చేశాము, ఇంకా చేయవలసిన అవసరం ఉన్నదని చెప్పారు. ప్రతిపాదనలు చాలా ఉన్నాయి. నేను కూడా ప్రపోజల్స్ పంపాను. చాలా ప్రపోజల్స్ ఉన్నాయని చెబుతున్నారు. ఎస్.సి.లకు సంబంధించిన గర్ల్స్‌ను ప్రోత్సహించటానికి పెండింగ్‌లో ఉన్నటువంటి హాస్టల్స్‌ను తక్షణమే మంజూరుచేయాలని తమరిద్వారా అడుగుతున్నాను. రెసిడెన్షియల్స్‌కు సంబంధించి నా బాధ ఏమంటే ఇంటర్మీడియెట్‌వరకే ఉంది. డిగ్రీ కూడా ఎక్స్‌పరిమెంటల్‌గా ఇందులో ప్రవేశపెట్టటంద్వారా ఒక మంచి కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు అవుతుందని తెలియచేస్తున్నాను. డిగ్రీ కూడా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తోందా?

ఎస్.సి. కార్పొరేషన్‌కు సంబంధించి నేను వెళ్లిన ప్రతిసారి బ్యాంకర్లవద్దకు కన్సెంట్ నిమిత్తం పంపుతారు. బ్యాంకర్లు కన్సెంట్ ఇవ్వరు. తిరిగి తిరిగి విసిగి వేసారిపోతున్నారు. మార్జిన్ మని కూడా అందని పరిస్థితి ఉన్నది. దీనిపై కూడా సరైన క్లారిఫికేషన్ ఇవ్వాలి. మావద్ద లంబాడి తండాలు ఉన్నాయి. తండాలు అక్కడ ఒకటి అక్కడ ఒకటిగా ఉంటాయి. ఇప్పటికి స్వాతంత్ర్యంవచ్చి 60 సంవత్సరాలు అయినది. 60 సంవత్సరాలు అయినప్పటికీ వాటికి కనీసం లింక్ రోడ్డు లేవు. విద్య, వైద్య సదుపాయాలు వారికి అందుబాటులో లేవు. లింక్ రోడ్డు సౌకర్యం ఏర్పాటుచేయటానికై నాబార్డ్‌కు ప్రపోజల్స్ పంపారు. అవి ఏమైనా మంజూరు అయ్యాయా?

హౌసింగ్‌కు సంబంధించి గృహనిర్మాణ శాఖామంత్రిగారు చాలా బ్రహ్మాండంగా 74% పెరుగుదల ఉన్నదని చెప్పారు. బేస్‌మెంట్, బిలో బేస్‌మెంట్ లెవెల్‌ను కలుపుకుని వారు ఆవిధంగా చెప్పారు. 26% మాత్రమే అయ్యాయని మొన్న నేను బడ్జెట్ ప్రసంగంలో కూడా చెప్పాను. ఎందుకు ఈవిధంగా జరుగుతుందనేది ప్రభుత్వం కూడా పరిశీలన చేయాలి. యూనిట్ కాస్ట్‌ను కనీసం 50% పెంచటానికి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను.
మ.2.10

అధ్యక్షా, అలాగే హైదరాబాదు, రంగారెడ్డి జిల్లలకు సంబంధించిన ప్రజలు రాజీవ్‌గృహకల్ప పథకం క్రింద వెయ్యి రూపాయల చొప్పున కట్టారు. ఆ ఇళ్లు ఎప్పుడు టేకప్ చేస్తారనివాళ్లు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అందువల్ల ఆ ఇళ్లు వెంటనే టేకప్ చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక బిసి వెల్ఫేర్‌కు సంబంధించి బడ్జెట్‌కేటాయింపులు పెంచామని మంత్రిగారు మొన్న మాట్లాడుతూ చెప్పారు.అయితే వాళ్ల జనాభా మేరకు తగిన బడ్జెట్ కేటాయింపులు లేవనేది వాస్తవం. వాళ్లకు సంబంధించి స్కాలర్‌షిప్పుల విషయంలో కాని, మార్జిన్ మనీ చెల్లింపులో కాని, ఇతర విషయాలలో కాని సరిపడినంతగా కేటాయింపులు లేవు. ముఖ్యంగా రజకులకు సంబంధించి దోభీఘాట్లు రాష్ట్ర వ్యాప్తంగా 45 మాత్రమే కేటాయించారు. అయితే దోభీఘాట్లకు సంబంధించి చాలామంది రజకులకు ఇవ్వాళ, రేపు చెరువులు నిండినప్పుడు తప్ప వేరే సందర్భాలలో నీళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దానికి సంబంధించి ఏదైనా ఆలోచన చేయాలని కోరుతున్నాను. అలాగే నాయీబ్రాహ్మణులకు సంబంధించి కూడా ఎక్కువ కేటాయింపులు లేవు. గతంలో వారికి మార్జిన్ మనీ, సబ్సిడీ ఇచ్చే పథకాలు ఉండేవి. ఇప్పుడు ఆ పథకాలు లేకుండా పోయాయి. అందువల్ల ఈ చేతి వృత్తులవారికి సంబంధించి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయింపులు

చేస్తారా అని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఇక స్త్రీ, శిశు సంక్షేమానికి సంబంధించి బాలికా సంరక్షణ పథకం అని ఒక పథకం పెట్టారు. అయితే అందులో యూనిట్స్ చాలా లిమిటెడ్‌గా అంటే ఒక మండలానికి 15, 20 మాత్రమే పెట్టటం వలన  అవి అర్హులైన వారికి అందరికీ రావటం లేదు. అందుకే ఈ గర్ల్ చైల్డ్ స్కీమ్‌కు సంబంధించి అర్హులైన ప్రతిఒకరికీ తప్పనిసరిగా అందించే పరిస్థితి ఉండాలని కోరుతున్నాను. అలాగే ఐసిడిఎస్‌లో శిశు సంక్షేమానికి సంబంధించి ఐసిడిఎస్ వర్కర్స్ అన్ని రకాలుగా పని చేస్తున్నారు.   కాని వారికి రు. 1000 సెంట్రల్  గవర్నమెంట్ ఇస్తున్నది. మీరు వాళ్లకు ఒకసారి రు. 200 పెంచారు. కాని అది ఇంతవరకు అమలు కాని పరిస్థితి ఉన్నది. గోవాలో అయితే వారికి ప్రభుత్వ ఉద్యోగులుగా  గుర్తింపు ఇచ్చి రెగ్యులర్ చేశారు. అందువలన వాళ్ల జీతం కనీసం నెలకు రు. రెండు వేలకు పెంచాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Panel Speaker sir, while replying to the debate on Demands for Grants, the Minister for Backward Classes has said that the state government would initiate measures to implement reservation for Muslims by the next academic year by exploring all the avenues to remove the legal hurdles. The Hon'ble Minister for Minorities Welfare has also repeated the same statement. Now, I would like the Hon'ble Chief Minister to clarify to this House whether this government is committed to provide five percent reservations to the Muslims by overcoming all the legal hurdles. This re-assurance is necessary in the wake of recent statement made by the Hon'ble Minister for Information and Public Relations, Mohd. Ali Shabbir, who has stated that the government is contemplating to bring down the proposed quantum of reservation to four percent so as to comply with the Supreme Court ceiling of 50% reservation for different sections of the society. Sir, you are aware that population belonging to scheduled castes and scheduled tribes is going up in every successive census by two percent and there is a need to revise the present 46% reservations keeping in view the increasing population and by 2011 census the existing reservations for SCs/STs/BCs is likely to cross 50% mark. Going by the argument of Mohd. Ali Shabbir, I would like to know whether the reservations announced for Muslims would be dispensed with totally?

More over, the Hon'ble Minister for Backward Classes has said that the government would include few more castes in the existing list of backward classes. As of now, there is request from 212 castes for their inclusion into BC-A category and there is a demand from 37 castes for change of group. The Backward Classes Commission has submitted its report with regard to "Patra Caste" and it is looking into the requests made from other quarters. Hence, further inclusion of castes will be possible only if additional quantum of reservation is provided over and above the existing 25% BC reservations along with five-percent reservations to Muslims. So inclusion of new castes would again mean that present reservation would cross the figure of 50% and it would be against the judgement of Supreme Court.

Sir let me make it very clear that we welcome the inclusion of new castes but at the same time we want the government to implement five percent reservations to Muslims. It is for the government to find out legal remedies and implement five percent reservations to Muslims because 50% ceiling has no Constitutional sanctity. I would also like to know from the Hon'ble Minister for Backward Classes about the present status on five percent reservations to Muslims and what is the progress made so far in this regard and what action the government proposes to take for implementation of five percent reservations to Muslims. I would also like to know from the Minister for Backward Classes whether the Minister for Information and Public Relations has made the statement in his individual capacity or has he made the statement on behalf of the government?

Coming to the Housing, two or three issues needs to be clarified by the Hon'ble Minister for Home and Housing. I do not know as to where the government is heading? The Budget Oucome says one figure, the Economic Survey says another figure and the Hon'ble Minister's statement given on 7th February,2007 to the Press says some other figure. The Hon'ble Minister while addressing the press conference has said that 3,65,558 houses are completed. The Economic Survey says that till November, 2006 the government has completed 2,63,147 houses, whereas the Budget Outcome says that 4,54,708 houses are completed. Now, my question is that which figure should we take into consideration? It is really shocking and surprising to hear that now the Hon'ble Minister during his reply has said that 4.45 lakh houses have been completed. Going by these figures, the number of houses is going down.

In respect of Indiramma Houses in rural areas the government accorded sanction to 17,67,492 houses, out of which 2,22,968 houses are completed and the percentage is 12% and in urban areas the government sanctioned 2,34,028 houses against which only 8153 houses are completed and the percentage comes to 3.5%. Again the government accorded sanction to 3.188 lakh houses in rural areas, out of which 49,520 are completed and the percentage comes to 16.81% and in respect of urban areas the government accorded sanction to 172690 houses against which only 19850 houses are completed and the percentage comes to 11.5%.

Sir, this House would be surprised to know that under "Flood Housing" the government has given sanction to 2,86,938 houses, out of which only 81 houses are so far completed. Now, we are in the month of March and after three months rainy seaon would start but the results are disheartening to note. Left and right sanctions were given under flood housing scheme and the percentage of completion is only 0.028%. Even under Rajiv Gruhakalpa Scheme the government has collected one thousand rupees from some people and eleven thousand rupees from some people but not a single house has been handed over to the beneficiaries. According to the Economic Survey the results acieved in Rangareddy and Hyderabad under Normal Housing Scheme is 0%, A.A.Y. is 0%, and Special Housing is 0%. And under PMGY Housing Scheme only 474 houses are completed in urban areas. In my constituency, which falls in Old City not a single house has been completed and allotted in the last three years. Further, the percentage of allocations to Muslims is less than five percent.

Sir, under I.A.Y., the Government of India earmarked funds to a tune of Rs.581.20 crores to minorities during the current financial year for construction of 2.30 lakh houses and it was said that the district wise allocations and targets would be decided by the respective state governments. Under this, the Government of Andhra Pradesh got an allocation of Rs.476.74 crores for taking up houses to minorities. I would like to know as to how much amount has been spent, how many houses have been constructed and how many houses have been handed over to the beneficiaries in the state of Andhra Pradesh. I am asking all these details because the percentage of houses allotted to Muslims is less than five percent and there are two GOs., which clearly says that in urban and rural areas 10% and 20% respectively should be given to minorities but the government is not implementing these government orders.

Sir the figures given in Economic Survey is different to that of figures given in Budget Outcome, whereas the Annual Plan says that Rs.1190.31 crores are earmarked in the annual plan. However, upto December, 2006 the expenditure incurred is only Rs.419.17, which means that only 35% of the earmarked amount is spent. I would like to know from the Hon'ble Minister as to how much amount was additionally released and taken by the department and how many new houses were constructed in the last three months. This question needs to be clarified by the Hon'ble Minister for Housing because we have four figures with us and where is the government heading? These figures show

the seriousness of the government. It is very sad state of affairs. I hope that the Hon'ble Minister will give clarifications to all the questions raised by me. Thank you very much for giving me this opportunity.
మ.2.20

శ్రీ జి. కిషన్‌రెడ్డి : సార్, సమయం తక్కువగా వుంది, సమస్యలేమో ఎక్కువగా వున్నాయి. అయినా నేనేమీ ఎక్కువ చెప్పను. ఇంతకు ముందు చెప్పినట్లుగా హౌసింగ్ స్కీముకు సంబంధించి రాజీవ్ గృహ కల్ప హైదరాబాదులో ఉన్నదా లేదా? ఉంటే ఏమైతే వెయ్యి రూపాయల చొప్పున 52 వేల దరఖాస్తులకు సంబంధించి తీసుకున్నారో వాళ్లకు మీరు ఇళ్లు ఇస్తున్నారా లేదా? ఈరోజు ఆ విషయం త్రిశంకు స్వర్గంలో ఉంది. ఆఫీసర్స్, పేపర్లలలో క్యాన్సిల్ అయినట్లు చెబుతున్నారు, డబ్బులు వెనక్కి తీసుకపోండని చెబుతున్నారు . ఇక్కడ హౌస్‌లోనేమో ఈ స్కీము సక్సెస్‌ఫుల్‌గా చేస్తున్నామని చెబుతున్నారు. హైదరాబాదులో దరఖాస్తులతో బాటు డబ్బులు తీసుకున్న వారి ఇళ్ల విషయంపై మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

ఈరోజు హౌసింగ్‌కు సంబంధించి ఇన్ని రకాల ప్రకటనలు వస్తున్నాయంటే సంబంధిత డిపార్టుమెంట్ల మధ్య సమన్వయం కొరవడినట్లు స్పష్టంగా కనబడుతోంది. Coordination between Revenue , Housing and other related departments లేకపోతే ఈ స్కీము నడవదు. అధికారుల మధ్య సమన్వయం ఉన్నట్లు కనబడడం లేదు. హైదరాబాదులో ఇళ్లు కట్టిన తర్వాత రోడ్లు, డ్రైయినేజీ తదితర వాటి శాంక్షన్ కోసం ఏళ్లు పడుతున్నాయి. సహచర సభ్యులు అక్బర్‌గారు చెప్పిన విషయం వాస్తవం . నా నియోజకవర్గమైన హిమాయత్‌నగర్ లో గత మూడేళ్ల నుంచి ఒక్క ఇళ్లయినా కట్టారేమో కనుక్కోండి . అడిగీ అడిగీ మీటింగులు పెట్టి మేము అలసిపోయాం సార్. Since three years, single house has not been grounded. There is no coordination between Corporation, Revenue Department and Housing Board. ఎవరికి వారే యమునా తీరన్నట్లుగా వుంది . పరిస్థితి ఆ రకంగా కొనసాగితే మీరంటున్న 29 లక్షలు కాదు కదా, 29వేల ఇళ్లు కూడా పూర్తి కావు. ఈ కోఆర్డినేషన్ విషయంలో మీరు ఏమి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలోనే అతి పెద్ద షెడ్యూల్డ్ కులాల హాస్టల్ నా నియోజకవర్గంలో వుంది. మంత్రిగారు నాకు తెలియకుండా, చెప్పకుండా ఎప్పుడైనా ఈ హాస్టల్‌ను సర్‌ప్రైజ్ విజిట్ చేయమని కోరుతున్నాను. వస్తే అక్కడి పరిస్థితి మీకు అర్థమవుతుంది. మీ అధికార ప్రతినిధి అయిన మల్లు రవిగారు కాచిగూడలో వున్న ఆ హాస్టల్‌లో వుండి చదువుకున్నారు. అంతటి ప్రాముఖ్యత గల హాస్టల్‌లో ఈరోజు వాసన, పాకుడుపట్టి పరిస్థితి కడు దయనీయంగా వుంది. మంత్రిగారూ, దయచేసి ఒక్కసారి ఆ హాస్టల్‌ను సర్‌ప్రైజ్ విజిట్ చేయాలని కోరుతున్నాను. అలాగే విద్యాశాఖా మంత్రిగారిని కోరుతున్నాను, నగరంలోని స్కూల్స్‌ను విజిట్ చేయండి, నేను విమర్శించడం లేదు, పాజిటివ్‌గా చెబుతున్నాను. ఒకసారి విజిట్ చేస్తే పరిస్థితులను మీరు అవగాహన చేసుకున్నట్లుంటుంది. ఈ బడ్జెటులో ఏమి జరుగుతుందో తెలియదు కాబట్టి వచ్చే సారైనా బడ్జెటులో విద్యపై దృష్టి సారించడానికి మీకు అవగాహన వస్తుంది.

వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ చాలా ఖచ్చితంగా అమలు చేస్తున్నామంటున్నారు. వికలాంగులకు ఈ రిజర్వేషన్‌ను సక్రమంగా అమలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని 14 సార్లు మందలించింది. మన రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు కమిషన్స్ వున్నాయి గాని వికలాంగులకు

లేదు. చాలా రాష్ట్రాలలో వున్నాయి, మన రాష్ట్రంలో కూడా వికలాంగులకు ఒక కమిషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. వికలాంగులకు ఏవైనా సమస్యలు వస్తే జవాబు చెప్పడానికి ఎవ్వరూ లేరు. కనీసం కమిషన్ ఉంటేనైనా వారి గ్రీవెన్సెస్‌ను చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది, కావున మానవతా దృక్పథంతో ఆలోచించి వికలాంగులకు ప్రత్యేకంగా ఒక కమిషన్ ఏర్పాటు చేసి, వారి సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) : అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు విద్యకు సంబంధించి 66 శాతం నిధులు కేటాయించడం జరిగిందని చెప్పారు . చదివే విద్యార్థులు పెరుగుతున్నారు కాబట్టి విద్యకు సంబంధించి ఆమేరకు అధిక శాతం నిధులు పెంచడం పెద్ద విశేషమేమీ కాదు. డే స్కాలర్స్‌గా ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులున్నారు. ప్రాథమిక స్థాయిలో వారికి సంబంధించి బట్టలు, నోట్‌బుక్స్‌లు కూడా ప్రభుత్వమే సరఫరా చేస్తే బాగుంటుంది . పాఠశాలకు విద్యార్థులు వెళ్లినపుడు ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారు లేదంటే హోంవర్క్ ఇస్తున్నారు. నోట్‌బుక్స్ లేకపోవడం వల్ల ఆ విద్యార్థులు మధ్యలో బడి మానేయడం జరుగుతోంది. బోర్డర్స్‌కు బట్టలు, నోట్‌బుక్స్ ఇస్తున్నారు. అదే విధంగా డే స్కాలర్స్‌గా వుండే ఎస్‌సి,ఎస్‌టి, బిసి విద్యార్థులకు కూడా బట్టలు, నోట్‌బుక్స్ ఇస్తే మంచిదని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంజినీరింగ్, మెడిసిన్, బిఇడి, బిఎస్‌సి– నర్సింగ్ వంటి ఉన్నత విద్యా కోర్సులను చాలా మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులు చేస్తున్నారు. రుణ సదుపాయం కోసం ఎస్‌సి కార్పోరేషన్‌కు పోయినా, బిసి కార్పోరేషన్‌కు పోయినా, ఐటిడిఏకు పోయినా వారికి రుణం దొరకడం లేదు. కావున వారికి ఆ రుణ సదుపాయాన్ని కల్పించడానికి ఎస్‌సి,ఎస్‌టి, బిసి కార్పోరేషన్లకు ఏమైనా మీరు నిధులు కేటాయిస్తారా? (కం)
మ..2.30

మంత్రిగారు 80శాతం, 90 శాతం రిజల్టు వస్తుందని అన్నారు. ఎందుకంటే మినిమమ్ 80 శాతం రిజల్టు రావాలని టార్గెట్ పెట్టడం వల్ల మాస్‌కాపీయింగ్ చేయిస్తున్నారు. పాడేరు డిగ్రీ కళాశాలలో స్పెషల్ రూమ్సు ఏర్పాటు చేసి, గైడ్సు ఇచ్చి పరీక్షలు వ్రాయిస్తున్నారు. అక్కడ ప్రిన్సిపల్స్, లెక్చరర్సు లేరు. వారికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేస్తే విద్యార్థుల భవిష్యత్తు మంచిగా ఉంటుంది. ఎస్‌సి, ఎస్‌టి ప్లాన్ ప్రకారం నిధులు కేటాయిస్తారా? నోడల్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తారా? మహిళా సాధికరతకు సంబంధించి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలను వుమెన్ డిగ్రీ కాలేజీలుగా చేస్తే, వారికి హయ్యర్ ఎడ్యుకేషన్ చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఐటిడిఎకు రు.10 కోట్లు కేటాయిస్తే , వారికి రుణ సదుపాయం కాని ఇతర సహాయం అందించడానికి అవకాశం ఉంటుంది.

హౌసింగ్‌కు సంబంధించి చాలమంది పునాదుల వరకు పూర్తి చేశారు. కొంతమంది స్వంత పెట్టుబడితో ఇల్లు కట్టుకోవడం పూర్తి అయింది. పేమెంట్సులో డిలే జరుగుతుంది. అలా జరగకుండా ఉండాలని కోరుతున్నాను. కల్తీ సిమెంట్ సప్లై చేస్తున్నారు. మంచి సిమెంట్ సప్లై చేయాలని కోరుతున్నాను. హౌసింగ్ యూనిట్ కాస్ట్ రు.25వేలు సరిపోవడం లేదు. అన్ని మెటీరియల్స్ కాస్ట్ పెరిగింది. కొన్ని ప్రాంతాలలో స్లాబ్ ఖచ్చితంగా వేసుకోవాలని అంటున్నారు. బంగళాలలో టాయిలెట్సు కూడా చాలా పెద్దగా ఉంటాయి. యూనిట్ కాస్ట్ రు.50 వేలు వరకు పెంచితే బాగుంటుంది.

డా.ఎస్. శైలజానాథ్: సోషల్‌వెల్ఫేర్ హాస్టల్సులో ఒక ప్రోగ్రామ్ తీసుకుంటే బాగుంటుంది. వెల్ఫేర్ హాస్టల్సులో స్టాఫ్ బాగా రెసిస్టెంట్‌గా మారిపోయారు. పిల్లల పట్ల, హాస్టల్ పరిస్థితుల పట్ల రెస్పాండ్ అయ్యే పరిస్థితి లేదు. మా జిల్లాలో వై.వి.అనురాధగారు కలెక్టరుగా ఉన్నప్పుడు అన్ని డిపార్ట్‌మెంట్సుతో సెన్సిటైజింగ్ ప్రోగ్రామ్ కండక్ట్ చేశారు. ఉద్యోగస్తులను మార్చండి. కదిరి నుండి ఢిల్లీకి వ్యభిచార గృహాలలోని 100 మహిళలను పట్టుకొని తరలిస్తుంటే, అదే వృత్తికి వెళతామని అక్కడే నిలబడినట్లు పేపర్‌లో వార్తలు వచ్చాయి. వాటీజ్ ది రీజన్ అని సర్వే చేయడం జరిగింది. ........

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గోవింద నాయక్‌గారు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాలలో పంచాయితీల గురించి అడిగారు. వాటిని ప్రత్యేకంగా గ్రామపంచాయితీలే చేయాలి. సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తీసుకొని చేయడానికి ఉండదు. మనందరం కలిసి ఎలా చేయాలో ఆలోచన చేసి చేస్తే బాగుంటుంది. మహారాష్ట్రలో ట్రైబల్ ప్లాన్‌లాగా అమలు చేయాలని అన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారి వద్ద చర్చ జరిగింది. అసెంబ్లీ సమావేశాల తరువాత ఐదుగురు ఐఎఎస్‌లను అక్కడకు పంపి ట్రైబల్ సబ్‌ప్లాన్, ఎస్‌సి సబ్‌ప్లాన్‌ల గురించి అధ్యయనం చేసి రిపోర్టు ఇచ్చిన తరువాత చర్య తీసుకుంటాము. బాలికలకు, బాలురతో సమానంగా హాస్టల్సు ఇవ్వాలని అన్నారు. ఈ సంవత్సరం బాలికలకు 41 మినీ గురుకులాలు, 40 కస్తూరిబా విద్యాలయాలు, 6 బాలికల జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నాము. 25 కస్తూరిబా బాలికల విద్యాలయాలు కూడా ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఆవిధంగా డెవలప్ చేయాలని చూస్తున్నాము. నోముల నర్సింహయ్యగారు చింతపండు గురించి అడిగారు. వారం రోజుల లోపల ఎమ్‌డిని పిలిపించి మీటింగ్ పెట్టి వీరికి ఏవిధంగా న్యాయం చేయాలో పరిశీలిస్తాను. ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా ఇచ్చే నిధుల గురించి ఏ విధంగా గ్రౌండ్ చేస్తున్నారని అన్నారు. 2006-7లో లక్షా తొంభై వేల మందికి రు.279కోట్లు ఫైనాన్షియల్ టార్గెట్ పెట్టుకున్నాము. ఎన్‌ఎస్‌డిపి నుండి చేస్తున్నాము. బ్యాంకులు సహకరించకపోవడం వల్ల 1.50లక్షల మంది మాత్రమే ఇచ్చాము. హాస్టల్సులో ఉండే వారికి, రెసిడెన్షియల్ స్కూల్సులో వారికి రెండు జతల బట్టలకు కావలసిన క్లాత్‌ను ఆప్కో నుండి 14లక్షల మీటర్సు సప్లై చేసి ఇచ్చాము. పిల్లల కొలతలు తీసుకుని అక్కడే కుట్టాలని ఆదేశాలు ఇచ్చాము. ఎక్కడైనా కుట్టే వారు లేకపోయి ఉండవచ్చు. 90 శాతం మందికి క్లాత్ సప్లై చేయడం జరిగింది. వెంకటరెడ్డిగారు హుస్నాబాద్ ఏరియాల్లో తండాలు ఎక్కువగా ఉన్నాయని, అక్కడ ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పితే మీప్రాంతంలో పెట్టడం జరుగుతుంది. తండాల్లో రోడ్సు గురించి అడిగారు. ఇప్పటికే చాలామంది ఎమ్‌ఎల్‌ఏలు ప్రపోజల్సు ఇచ్చారు. ప్లెయిన్ ఏరియాలలో ఉన్న గిరిజన తండాలలో రోడ్సు కొరకు ఒక ప్రపోజల్ తయారు చేశాము. అది నాబార్డుకు పంపించి మంజూరు చేయించాలనే కార్యక్రమం తీసుకున్నాము. ప్రతిపాదనలు తయారు అయ్యాయి. వచ్చే సంవత్సరం తీసుకుంటాము. ఇప్పటికే ఏజన్సీ ఏరియాలలో ఉన్న రోడ్సుకు సంబంధించి డెవలప్ చేయడానికి ప్రతిపాదనలు రు.80 కోట్లు నాబార్డుకు పంపించాము.

మ. 2.40

నెల, రెండు నెలల లోపు అది కూడా మంజూరు చెయ్యడం జరుగుతుందని వారికి తెలియజేస్తున్నాను. డే స్కాలర్ పిల్లలకు ఏ విధంగా హాస్టల్స్‌లో ఉండే పిల్లలకు ఇస్తున్నారో అట్లా బట్టలు, పుస్తకాలు ఇవ్వాలని రాజారావు గారు అన్నారు. ఇప్పటివరకూ ఈ పద్ధతి లేదు. దానికి పరిశీలన చేస్తున్నాము. హయ్యర్ ఎడ్యుకేషన్

చదివే పిల్లలకు రుణం గురించి మాట్లాడారు. వారికి స్కాలర్‌షిప్స్, ఫీజులు ఇస్తున్నాము. ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేస్తుంది. ఇంజనీరింగ్ చదివే వారికి, మెడిసిన్ చదివే వారికి ఒక పిల్లవాడికి సంవత్సరానికి లక్షా అరవై వేల రూపాయలు మెడికల్ కాలేజీలో చదివే పిల్లలకు ఇస్తున్నాము. సభ్యులు అర్థం చేసుకోవాలి. కిషన్‌రెడ్డి గారు సర్‌ప్రైజ్ విజిట్ చెయ్యాలని అడిగారు, చేస్తునే ఉన్నాము. కాలేజ్ హాస్టల్స్‌కిచ్చే విషయం గురించి చెబుతున్నాను. ప్రతి నెల పిల్లలకు స్కాలర్‌షిప్స్, ఇంటి కిరాయి, ఎలక్ట్రిక్ ఛార్జెస్, వాటర్ ఛార్జెస్ ఇస్తున్నాము. పిల్లలు అక్కడ వొండుకొని తినాలి. అంత వరకూ మా బాధ్యత. ఏమైనా లోపాలుంటే తప్పక సభ్యులను తీసుకెళ్లి సరిజేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు పెద్దలు, వారికి అన్ని విషయాలు తెలుసు. అయినా కూడా వారు కొన్ని సందేహాలను వెలిబుచ్చడం జరిగింది. అంగన్‌వాడీలలో పౌష్టికార నిమిత్తం పిల్లవాడికి ఇచ్చే డబ్బు సరిపోవడం లేదని వారు అన్నారు. సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ క్రింద అనుబంధంగా ఇచ్చే పౌష్టికాహారం. గతంలో తలసరి రూపాయి ముప్పై పైసలు ఇచ్చే వాళ్లు . దానిని ప్రస్తుతం రెండు రూపాయలకు పెంచడం జరిగింది. అదే విధంగా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు రెండు రూపాయల ముప్పై పైసలకు పెంచడం జరిగింది. అంగన్‌వాడి పిల్లల సంఖ్య 58 నుండి నూరు వరకు లేదా అంతకు మించి పిల్లలున్నా పౌష్టికాహారం అందించడం జరుగుతుంది. 2007 ఫిబ్రవరి నుండి అంగన్‌వాడిలో పౌష్టికాహారం సరిపడ అందించడం జరుగుతోందని మీ ద్వారా గౌరవసభ్యులకి తెలియజేస్తున్నాను. అలాగే చాడా వెంకట్‌రెడ్డి గారు అంగన్‌వాడీ వర్కర్స్‌కి జీతాలు పెంచే విషయం గురించి అడిగారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఈరోజు వెయ్యి రూపాయలు చెల్లిస్తుంటే, రాష్ట్రం నుండి నాలుగు వందల రూపాయలు, రెండు విడతలుగా రెండు వందల రూపాయల చొప్పున పెంచడం జరిగింది ఈ విధంగా 1400 రూపాయల వరకూ ఇటీవలే పెంచడం జరిగింది. ఇది అనరేరియం అధ్యక్షా. వారి ఆవేదనను అర్థం చేసుకున్న తరువాత నాలుగు వందల రూపాయలు పెంచడం జరిగింది. ఈ నిధుల విడుదలలో ఈ సంవత్సరం కొద్దిగా జాప్యం జరిగిన మాట వాస్తవమే. ఆరు నెలలకు మాత్రమే ఇవ్వడం జరిగింది. తరువాత కొద్ది జాప్యం జరిగింది. దానిని ఇప్పుడు ఇస్తున్నాము. 2007-08లో ఇటువంటి పరిస్థితి లేకుండా చేస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే అంగన్‌వాడి వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చెయ్యమని చాలా మంది సభ్యులు కోరారు. అది ఆనరేరియం కాబట్టి దీనిని రెగ్యులరైజ్ చెయ్యడానికి వీలు కాదు. దీనికి ప్రభుత్వ నిబంధనలు లేవని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

జి.సి.పి గురించి వెంకట్‌రెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు మెన్షన్ చెయ్యడం జరిగింది. 2005-06లో జి.సి.పిలో 40 వేల 423 మందిని కవర్ చేశాము. 2006-07 లో ఇప్పటివరకూ 23 వేలకు మందికి పైగా కవర్ చెయ్యడం జరిగింది. ఇది ప్రొసీడింగ్స్ ద్వారా కలెక్టర్లు ఇచ్చిన ఉత్తర్వులు. ఈ లబ్ధి కనబడాలంటే బాలిక 9వ తరగతిలో చేరిన తరువాత కనిపిస్తుంది. ఎందుకంటే 9,12 క్లాసులలో సంవత్సరానికి 1200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుంది, అలాగే 20 సంవత్సరాలు వయసు వస్తే ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఇద్దరు పిల్లలుంటే 20 సంవత్సరాలకి చెరి ముప్పై వేల రూపాయలు వారికి ఇవ్వడం జరుగుతుంది. కలెక్టర్ల ఉత్తర్వులు ఎల్.ఐ.సి పాలసి వచ్చేవరకూ చెల్లుతాయి. ఈ పథకానికి లక్ష్యాలనేవి లేవు. ఎంత మంది ఉంటే అంత మందిని కవర్ చెయ్యడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక కమీషన్‌ను నియమించమని కోరడం జరిగింది. వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలను, రిజర్వేషన్లను సమన్వయం చేసి అమలు చెయ్యడానికి నా అధ్యక్షతన ఒక క్వార్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసాము. ఈ కమిటీ ఇటీవల సమావేశమై వివిధ కార్యక్రమాల రిజర్వేషన్ల అమలును సమీక్షించి తక్షణమే చర్యలు చేపడుతుందని తెలియజేస్తున్నాను. ఇక వికలాంగుల రిజర్వేషన్స్ విషయానికొస్తే, వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్లను అమలుచేస్తున్నాము. ఇప్పటికే బ్యాక్‌లాగ్ పోస్టులు చాలావరకూ భర్తీ చెయ్యడం జరిగింది. రెండు వేల పోస్టులకు గాను 1978 పోస్టులు ఇప్పటికే భర్తీ చెయ్యడం జరిగింది. గ్రూప్.1 సర్వీసెస్‌లో వికలాంగులకు రిజర్వేషన్లు అమలుచేస్తున్నాము. దానికి సంబంధించిన జి.ఒ. 297 ఉంది అధ్యక్షా. ఇప్పటికే 9 పోస్టులను భర్తీ చెయ్యడం జరిగింది, ఈ విషయంలో గౌరవసభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. వికలాంగులకు సక్రమంగా రిజర్వేషన్లు అమలుచెయ్యడానికి వికలాంగుల శాఖ, వికలాంగుల కార్పొరేషన్ ద్వారా తగు చర్యలు తప్పకుండా తీసుకుంటామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. డాక్టర్ శైలజానాధ్ గారు అడిగారు. రెస్క్యూ ఆపరేషన్స్ తరువాత బాధిత మహిళలు అంటే వ్యభిచారులను ఇక్కడ నుండి అక్కడకి తీసుకెళ్తునప్పుడు వచ్చే ఇబ్బందులను గురించి మెన్షన్ చేశారు. రెస్క్యూ ఆపరేషన్స్ చేసిన తరువాత బాధిత మహిళలు వేరే స్థితిలో కనపడడం జరుగుతుంది. వారు అప్పటివరకూ అనుభవించినటువంటి శారీరక, మానసిక స్థితి నుండి బయట పడడానికి కొంత సమయం అవసరం పడుతుంది. అది మనందరం అర్థం చేసుకోవాలి. వారిని గురించి మన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుక్వోలసిన అవసరం ఉంది. ఆ విధంగా వారిని రెస్క్యూ హోమ్స్‌లో పెట్టడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుదరని తెలియజేస్తున్నాను. ఈరోజు సంక్షేమ శాఖ 29 స్వధార్ హోమ్స్ మరికొన్ని తాత్కాలిక హోమ్స్, రెస్క్యూ హోమ్స్‌లో వీరిని పెట్టి కొన్ని నెలలు ఉంచి వారికి కౌన్సిలింగ్ జరిపించి, రిలీఫ్ ఫండ్‌గా పది వేల రూపాయలు ఇచ్చి, భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా వారికి శిక్షణా కార్యక్రమాలు ఇప్పించే ఏర్పాటు కూడా చెయ్యడం జరుగుతోందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఛైర్మన్: ముస్లిం మైనారిటీ స్కూల్స్ విషయంలో కూడా please coordinate with the Minister.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: ఆల్‌రెడీ నేను ఒంటరిగా వెళ్లానండీ. వారితో రమ్మని వారు కోరుతున్నారు. తప్పకుండా వెళ్తానండి.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు, చాడా వెంకటరెడ్డి గారు నాయిబ్రాహ్మిణ్ ఫెడరేషన్ గురించి, లోనింగ్ యాక్టివిటీస్ గురించి మాట్లాడారు. ఇన్సెప్షన్ నుండి సుమారు నాలుగు కోట్ల రూపాయలకు పైగా 643 ప్రైమరీ నాయిబ్రాహ్మిణ్ సొసైటీలకు 33 వేల 501 సభ్యులను కవర్ చేసే విధంగా రుణాలు ఇవ్వడం జరుగుతుంది. వాస్తవంగా ఈ నాయిబ్రాహ్మిణ్ ఫెడరేషన్ కాని వాషర్‌మెన్ ఫెడరేషన్‌లలో గాని అక్కడ జరుగుతున్న యాక్టివిటీస్‌ని బట్టి చూసినట్లయితే సంతృప్తికరంగా జరుగుతుంది, బ్రహ్మాండంగా జరుగుతుందని నేను చెప్పే పరిస్థితిలో లేను. బ్యాక్ వార్డ్ క్లాస్ కమ్యూనిటీ యొక్క యాక్టివిటీస్ చాలా డివైడెడ్‌గా ఉన్నాయి. నాయిబ్రాహ్మణులు కేవలం వారి ఫెడరేషన్ నుండి మాత్రమే లోన్ తీసుకోవాలనే రూల్ లేదు. వారికి వేరే అవకాశాలున్నాయి. ఎవరెవరు ఎక్కడ నుండి చేసినా కాని ఫైనల్‌గా బ్యాక్‌వార్డ్ క్లాస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో స్ట్రెంగ్తెన్ చెయ్యవలసిన మాటను వాస్తవంగా నేను ఒప్పుకుంటున్నాను. ఆ దిశలో ప్రభుత్వం తప్పకుండా

ఆలోచన చేస్తుందని నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా నోముల నర్సింహయ్య గారు నల్గొండ జిల్లా స్కాలర్‌షిప్స్ విషయం గురించి మాట్లాడారు. నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 7 కోట్ల 54 లక్షల 84 వేల రూపాయలను రిలీజ్ చెయ్యడం జరిగింది. 41 వేల 580 అప్లికేషన్స్ వస్తే, 35 వేల 187 అప్లికేషన్స్‌కి శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది.

మ.2-50

వచ్చే సంవత్సరంనుంచి సాచ్యురేషన్ చేస్తున్నాం కనుక అర్హులైనవారందరికీ ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా అక్బరుద్దీన్ ఒవైసీగారు ఒక క్లిష్టమైన సమస్యను లేవనెత్తారు. It is a very sensitive issue. It is an issue wherein Congress Party before elections having been realized the living standards of Muslim Community in general... ఆ వర్గాలలో ఉన్న కిందిస్థాయివారి పేదరికాన్ని చూసిన తరువాత దురదృష్టవశాత్తు వారి మతం ప్రకారంగా వెనుకబడిన వర్గాలకిందకు రాలేకపోతున్నారు కావున ముస్లింలను వెనుకబడిన వర్గాలవారిలో ఇన్‌క్లూడ్ చేయలేకపోతున్నారు అనే ఉద్దేశంతో Congress Party has taken a decision to provide 5% reservation under backward Classes to the Muslim Community. My appeal to one and all is, with regard to Government's commitment to provide 5% reservation to Muslims, there is no hustle about it, there is no second opinion about it and there is no question of going back on that.

SRI AKBARUDDIN OWAISI : Sir, then what about the reduction in the Budget ?

SRI D. SRINIVAS : My Colleague Mr.Fareeduddin is here. వారు మైనారిటీ డిపార్టుమెంటుకు ఎంతెంత కేటాయించాలో చూసుకొంటున్నారు, వారు ఏ విధంగా చేస్తారనేది గౌరవసభ్యులకు వారు అందజేస్తారు.

Sir, there is a talk on reservation being exceeded the 50% limit. I think it is for the State Government to manage. The State Government gives necessary explanation depending upon the percentage of population. Sir, I am on record to say that there are also requests from other communities, requesting to include them also in the BC list. We will certainly include them by increasing the percentage. So, there is no question of reducing the BC Reservation at any cost. As on date it is 25% and tomorrow it will be increased but I will tell you that the question of decrease will not arise.

దానికి తగు చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్నది. ప్రభుత్వం ఒక ఉత్తర్వు ద్వారా రిజర్వేషన్లు అమలుచేయాలని నిర్ణయించడం జరిగింది. దానిని హైకోర్టులో సవాలు చేసినప్పుడు హైకోర్టు ఈ విధానంకాదు ఒక ప్రొసీజర్ ప్రకారం ఒక కమీషన్ ద్వారా చేయవలెను గానీ డైరక్టుగా ఆర్డర్ ద్వారా ఇవ్వడానికి వీలులేదని ఆదేశించినందున హైకోర్టు ఆదేశాలమేరకు ఒక కమీషన్‌ను ఏర్పాటుచేసి ఆ తరువాత అమలుచేయడం జరిగింది. That again was challenged in the Supreme Court. రిజర్వేషన్లు ఎంత శాతంవరకు పోయినా గానీ ఈ రాష్ట్రంలో జనాభా ఏ నిష్పత్తిలో ఉంటే ఆవిధంగా సబ్‌స్టాన్షియేట్ చేసే దమ్ము, ధైర్యం ప్రభుత్వానికి ఉండాలి. The counter has been filed and it is now pending in the Supreme Court. సబ్‌స్టాన్షియేట్ చేయగలుగుతామనే విశ్వాసం నాకుంది . It is a very sensitive issue. This has to be tackled in a very tactful way, but should not be discussed in any way and in

any forum. దీనిలో మేమందరం కూడా రెస్ట్రైన్ అయి ముందుకు వెళుతున్నాం . ఎందుకంటే దీనిని చాలా చాకచక్యంగా సాధించాల్సిన అవసరముంది. ఈ బాధ్యత మాపై ఉంది. ఎందుకంటే అది మా కమిట్‌మెంట్ కావున. Therefore, through this August House, I would like to reassure that as assured by the Hon'ble Chief Minister, this Government will strive hard and try every thing possible to see that we should achieve our goal of providing 5% reservation to the Muslim Community. Until then, the Government is already providing other benefits meant for backward classes to Muslim community students, such as scholarships, tuition fees reimbursement etc. So, nobody should entertain any doubt with regard to the reservation to be extended to Muslim Community.

Sir, I had answered the issues raised by the Hon'ble Members. Through you, I am appealing to the House to kindly pass the Demand No. 23.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, చాలా మంది గౌరవసభ్యులు గోవిందనాయక్‌గారు, నోముల నరసింహయ్యగారూ, వెంకటరెడ్డిగారు, కిషన్‌రెడ్డిగారు యూనిట్ కాస్ట్ ఇప్పుడిస్తున్న మొత్తం సరిపోదని, పెంచాలనే మాట చెప్పారు. ఇతర పాయింట్లలో ఒకటి, రెండు విషయాలు వారు అడిగిన వానిలో ముఖ్యంగా హైదరాబాదులో రాజీవ్ గృహకల్ప కార్యక్రమంకింద మంజూరు చేసిన వివరాల గురించి అడిగారు. హైదరాబాదులో 52000, రంగారెడ్డి జిల్లాలు 29 వేలు పైన ఇండ్ల నిర్మాణం జరుగుతున్నది. హైదరాబాదులో 52079 మంది వెయ్యి రూపాయల చొప్పున చెల్లించి దరఖాస్తుచేశారు. వీరిని బ్యాంకర్స్ ముందు హాజరుకమ్మని నోటీసులు ఇవ్వడం జరిగింది. కానీ అందులో 30409 మాత్రమే బ్యాంకర్స్ ముందు హాజరయ్యారు. అంటే మిగతా 22 వేల మంది హాజరుకాలేదు.

(శ్రీ జి.కిషన్‌రెడ్డి నుంచి అంతరాయం)

అలా వచ్చిన ముప్పై వేల మందిలో బ్యాంకర్స్‌తో సమీక్ష చేసిన తరువాత వారిలో 14629 మంది మాత్రమే ఎంపికైనారు. అంటే మిగతావారికి అప్పు ఇవ్వడానికి అర్హతలేదని, అప్పు ఇవ్వడం కుదరదని బ్యాంకర్స్ నిర్ణయించారు. అందులో పన్నెండువేల మందిని డాక్యుమెంటేషన్ చేసుకోవలసిందిగా వారికి మరలా నోటీసులు ఇచ్చారు. అందులో 6841 మంది పది శాతం డిపాజిట్ కట్టిన తరువాత డాక్యుమెంటేషన్ పూర్తయింది. డాక్యుమెంటేషన్ పూర్తయిన వారికి ఇండ్ల నిర్మాణం పూర్తిచేస్తాం .

(శ్రీ నాయని నరసింహారెడ్డి, శ్రీ జి.కిషన్‌రెడ్డి, శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీల నుంచి అంతరాయం)

అధ్యక్షా, గౌరవసభ్యులకు ఏమైనా సందేహాలుంటే మా ఆఫీసుకు వస్తే అన్ని వివరాలు అందచేస్తాను.

(శ్రీ నాయని నరసింహారెడ్డి, శ్రీ జి.కిషన్‌రెడ్డి, శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీల నుంచి అంతరాయం)

మిస్టర్ చైర్మన్ః నరసింహారెడ్డిగారూ, మంత్రిగారు చెబుతారు కూర్చోండి.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, పన్నెండువేల మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది. కొందరు గౌరవసభ్యులు ఉద్యోగులు ఎందరున్నారు? మీకు రిక్వైర్‌మెంట్ ఉన్నదా? లేదా అని గౌరవసభ్యులు ప్రశ్నించారు. శ్రీ నోముల నర్సింహయ్యగారు కూడా అడిగారు. మాకు ఒక్కొక్క మండలానికి రెండు ఏఈ పోస్టులు, ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల అవసరముందని గుర్తించాం .

మ 3.00

ఆ ప్రకారంగా ఇంచుమించు అన్ని మండలాల్లో కూడా రెండు మండలాలకు ఒక ఎ.ఇ ని, ప్రతి మండలానికి 3 ఇన్‌స్పెక్టర్స్ ఉంటారు. ఔట్ సోర్స్ ద్వారా 1699 మందిని, అప్రంటీస్ ట్రైనీస్ 351 మందిని అంటే 2050 మందిని మేము కొత్తగా అపాయింట్ చేశాము. 3765 మంది వర్క్ ఇన్స్పెక్టర్స్ కావాలి. అందులో అంతకు ముందు రెగ్యులర్‌గా 1441 మంది ఉన్నారు. ఇప్పుడు చేసినవారితోబాటు సుమారు 3491 మంది అయ్యారు. అంటే 274 మంది మేము నిర్ణయించిన ప్రకారం తక్కువ ఉన్నారు. అలాగే ఎ.ఇలు 320 మంది ఉన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్స్‌ను ఎవరికైతే ప్రమోషన్ వస్తుందో వారికి ఎ. ఇలుగా ఇన్‌ఛార్జ్ ఇచ్చాము. వారంతా కలిపితే 638 మంది ఉన్నారు. 766 మంది కావాలి. 33 మంది సస్పెండ్ అయ్యారు. ఇప్పుడు 95 మంది తక్కువ ఉన్నారు. కేవలం ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్, అనంతపూర్ ఇంకా ఒక జిల్లాలో మొత్తం 5 జిల్లాల్లో మాత్రమే తక్కువ ఉన్నారు. మిగతా అన్ని జిల్లాల్లో సరిపడా ఉన్నారు.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:- 610 జి.ఓ ఇంప్లిమెంట్ చేయడం లేదు. అక్కడున్న డైరెక్ట్ ఆఫీసర్స్ పక్షపాతం వహిస్తున్నారు.

శ్రీ కె. జానారెడ్డి:- అక్బరుద్దీన్ గారు ఐఏవై ఇళ్ల రిజర్వేషన్ విషయం అడిగారు. ఐఏవై ఇళ్లు ఈ సంవత్సరం 1 లక్షా, 38 వేలు ఈ రాష్ట్రానికి మంజూరు అయ్యాయి. కానీ గతంలో ఎస్.సి., ఎస్.టి లకు 60 శాతం, ఇతరులకు 40 శాతం. అంటే అందులోనే ముస్లిమ్స్‌కు అందరికీ ఇవ్వవచ్చు. కానీ రీసెంట్‌గా మాత్రమే రిజర్వేషన్ జి.ఓ 8.2.2007 న మాత్రమే ఇస్యూ చేశారు. ఈ జి.ఓ ఇంకా మైనారిటీలకు కూడా ఐ.ఏ.వై లో రిజర్వేషన్ నిర్వహించమని చెప్పి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెప్పింది. ఇంకా గైడ్‌లైన్స్ రాలేదు. వచ్చిన తరువాత మైనారిటీలకు రిజర్వేషన్ నిర్ణయిస్తామని చెప్పి తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- రాజీవ్ గృహకల్ప గురించి చెప్పలేదు.

శ్రీ కె. జానారెడ్డి:- మీరు ఇళ్లు ఎన్ని ఎక్కువ, తక్కువ కట్టారు అనేదా?

SRI AKBARUDDIN OWAISI : Sir, the Central Government had sanctioned an amount of Rs.476.74 crores and the State Government had already received that amount. Sir, through you, I would like to know, so far how many houses have been constructed and out of that how many have been allotted to minorities.

శ్రీ కె. జానారెడ్డి:- ఇప్పుడే ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను. ఐ.ఏ.వై లో అంతకు ముందు రిజర్వేషన్ లేదు. కానీ 60 శాతం ఎస్.సి, ఎస్.టి లకు ఇతరులకు 40 శాతం అందులోనే మైనారిటీలకు కూడా ఇవ్వదలచుకుంటే ఇవ్వవచ్చును బిలో పావర్టి లైన్‌లో ఉన్న వారికి. ఒక లక్షా 38 వేలల్లో ఈ సంవత్సరం నుంచీ మైనారిటీలకు కూడా రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పి ఆర్డర్ ఇచ్చారు. అది ఇంకా అమలులోకి రాలేదు. ఈ సంవత్సరం నుంచీ అమలు చేస్తాము.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:– ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టమనండి.

చైర్మన్:– చేపిద్దాము.

శ్రీ కె. జానా రెడ్డి:– గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జి.ఓ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా గైడ్‌లైన్స్ రాలేదు. వచ్చిన తరువాత ఆ ప్రకారం అమలు చేస్తాము. రెండవది ఏదైతే 1 లక్షా, 54 వేల ఇళ్లు ఎక్కువా, తక్కువా అనేది. నేను చెప్పినటువంటి ఫిగర్స్ 4,54,708 అన్నది మీకు ఇచ్చిన పత్రంలో ఉన్నది. నేను చెప్పిన 4 లక్షల 45 వేలు ఫిబ్రవరి 1 వ తేదీ నాటికి ఇళ్ల నిర్మాణం అయినది మీకు చెప్పాను. కానీ ఈ పత్రంలో ఇచ్చింది ఈరోజుకు వచ్చింది కాబట్టి 15 వ తారీఖు వరకు ఇచ్చినాము. ఒక వెయ్యి కాదు. 9 వేల ఇళ్లు ఎక్కువ నిర్మాణం అయ్యాయి. రోజురోజుకు పెంచుకోవడం జరుగుతుంది అని చెబుతున్నాను. యూనిట్ కాస్ట్ వాస్తవంగా ఎక్కువ ఖర్చు అవుతుంది అని తెలిసినప్పటికీ బెనిఫిషియర్స్ వారి శ్రమ, వారి కృషి, వారి భాగస్వామ్యం కూడా ఉండాలనేటువంటిది చాలా సత్యం. ఆ తరువాత ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని వివిధ రకాలుగా వారికి రాయితీలు కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇప్పుడు కూడా పెంచే విషయం ప్రస్తుతం ప్రభుత్వ ఆలోచనలో లేదు. ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. ఇంకా గౌరవ సభ్యులు చెప్పినటువంటి రాజీవ్ గృహకల్ప కానీ ఇతర హౌసింగ్ విషయాలు కానీ వారికి ఉన్నటువంటి సందేహాలు, ఆపోహలు తొలగించుకోవడానికి కానీ లేకపోతే ప్రభుత్వం నుంచీ వివరణ కానీ రెండు, మూడు నిముషాలలో పూర్తిగా సందేహ నివృత్తి కాలేదు. అందుకని ఆల్ పార్టీ లీడర్స్‌ను నేను ఆహ్వానించి ఆ విషయాన్ని చర్చిస్తానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. With regard to information given by Akbaruddin Owaisi garu, అది నవంబరు వరకు ప్రింట్ అయినటువంటిది. ఇప్పుడు ప్రతి రోజు మారిపోతుంది.

మ. 310

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, రాజీవ్ గృహకల్ప పథకం గురించి నేను సూటిగా అడుగుతున్నాను. రాజీవ్ గృహకల్ప పథకం ద్వారా అర్హులైన వారికి మండలాల వారీగా స్టేట్‌మెంట్‌లో యిచ్చిన ప్రకారంగా 52 వేల మందిని రి రిజిస్టర్ చేసుకొని అర్హులైన వారికి మరలా యిస్తారా, లేదా? ఆరు వేలు, పది వేలు అంటూ ఆఫీసర్స్ వ్రాసి యిచ్చింది చదవడం కాదు. రాజీవ్ గాంధీ పేరుతో పెట్టిన పథకం కాబట్టి రాష్ట్ర రాజధాని ప్రజలను మోసం, అన్యాయం చేయవద్దు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, హైదరాబాదులో అప్లై చేసిన వారందరికి బ్యాంకర్స్‌తో టై అప్ చేయవలసిన అవసరం వుంది. బ్యాంకర్స్ అర్హులైన వారి రిపేమెంట్ కెపాసిటీని దృష్టిలో పెట్టుకొని వారు ఒప్పుకున్న వాటిని యివ్వడం జరుగుతోంది. బ్యాంకర్స్‌తో మరలా ఒకసారి సమావేశమై సమీక్షించిన తరువాత ఎంతమందికి వీలైతే అంతమందికి ఎక్కువ చేయడానికి, కవర్ కాని వారిని కలపడానికి ఏర్పాటు చేస్తాము. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ కూడా ఏర్పాటు చేస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి: బ్యాంకర్స్ సమస్య కాదు. ల్యాండ్ కాస్ట్ పెరిగినందున ప్రభుత్వం వెనక్కిపోతోంది.

శ్రీ కె. జానారెడ్డి: అక్బరుద్దీన్ ఓవైసి గారు ఎకనమిక్ సర్వే రిపోర్టుకు, బడ్జెట్ పత్రంలో సమర్పించిన ఫిగర్స్‌కు వున్న తేడాను గురించి ప్రశ్నించారు. వాటి వివరాలతో వారికి నేను లేఖ వ్రాస్తాను. లేదా స్వయంగా చర్చిస్తాను.

## 2007-2008 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

1. అభ్యర్థన నెం. **XXIV (24)-** అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
2. అభ్యర్థన నెం. **XVIII (18)-** గృహ నిర్మాణం
3. అభ్యర్థన నెం. **XXV (25) -** మహిళ, శిశు, వికలాంగుల సంకేషమం
4. అభ్యర్థన నెం. **XXI (21) -** సాంఘిక సంక్షేమం
5. అభ్యర్థన నెం. **XXII (22) -** గిరిజన సంక్షేమం
6. అభ్యర్థన నెం. **XXIII (23)-** వెనుకబడిన తరగతుల సంక్షేమం

(ఆమోదించబడినవి)

CHAIRMAN : The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 123,66,76,000/- under Demand No. XXIV (24) – Minority Welfare."
"That the Government be granted a sum not exceeding Rs. 5444,89,71,000/- under Demand No. XVIII (18) – Housing."
"That the Government be granted a sum not exceeding Rs. 1043,00,22,000/- under Demand No. XXV(25) – Women, Child and Disabled Welfare."
"That the Government be granted a sum not exceeding Rs. 1719,10,09,000/- under Demand No.XXI (21) – Social Welfare."
"That the Government be granted a sum not exceeding Rs. 719,24,14,000/- under Demand No. XXII (22) – Tribal Welfare."
"That the Government be granted a sum not exceeding Rs. 533,95,41,000/- under Demand No. XXIII (23) – Backward Classes Welfare."

(PAUSE)

The Motion was adopted and the Demands were granted.

CHAIRMAN : The House is adjourned to meet again at 8.30 a.m. on Monday.

(Then the House adjourned at 3.13 p.m. to meet again at 8.30 a.m. on Monday, i.e. 12-3-2007.)